ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ | fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-10-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 250 పేజీలు: 10+4 వెల: 6.50



గాజా మసీదుపై భారీగా ఇజ్రాయెల్ దాడులు 24 మంది మృతి

భోపాల్‌లో రూ.1800 కోట్ల డ్రగ్స్ పట్టివేత 5


## ఉపగ్రహాలు, కమ్యూనికేషన్ల వ్యవస్థకు తీవ్ర అంతరాయం

భారత్‌పై ప్రభావం తక్కువే!

# భూమి వైపు ముంచుకొస్తున్న సౌర తుఫాను



**న్యూయార్క్, అక్టోబరు 6:** భారీ సౌరతుఫాను త్వరలోనే భూమిని తాకుతున్నదని నాసా హెచ్చరించింది. ఈ తుపాను కమ్యూనికేషన్ వ్యవస్థపై తీవ్రప్రభావంచూపుతుందని నాసా తెలిపింది. సూర్యుడి ఉపరితలంపై పేలుళ్లు సంభవిస్తుంటాయి. దాని కారణంగా ఏర్పడే కణాలు అయస్కాంత క్షేత్రాలు ఇతర పదార్థాలతోకలిసి అవిభూమి వాతావరణాన్ని తాకుతాయి. దీన్నే సౌరతుఫాను అని చెపుతారు. ఉపగ్రహాలతోపాటు టెలికమ్యూనికేషన్స్‌కు అంతరాయం కలిగించే ఛానన్స ఉంటుందని నాసా వెల్లడించింది. ఈ సౌర తుఫానును ఇస్రో శాస్త్రవేత్తలు పరిశీలిస్తున్నారు. ఈ తుపానుపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని భారత ఉపగ్రహ ఆపరేటర్స్‌ని జాతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో అప్రమత్తంచేసింది. సౌరతుపాను నేపథ్యంలో రాబోయే కొద్దిరోజులు కీలకమని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ సౌరతు పాను భారత్‌పై ఎక్కువ ప్రమాదం ఉండదని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ డైరెక్టర్ డాక్టర్ అన్నపూర్ణి సుబ్రమణియన్ అన్నారు. అంతకుముందు వచ్చిన సౌర తుపాన్‌తో సమానంగా ఉంటుందనిచెప్పారు. తాజాగా వచ్చే తుపాను భూమిని తాకేందుకు మరికొద్దిరోజుల సమయం ఉందన్నారు. భారత్‌పై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చన్న ఆయన కొంతసమయం వేచి చూడాల్సి ఉంటుందన్నారు. ఈ ఏడాది మే నెలలో కూడా బలమైన సౌరతుఫాను భూమిని తాకినసంగతి తెలిసిందే.




ఆదివారం హైదరాబాద్‌లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌లపై నిర్వహించిన సమావేశంలో ప్రసంగిస్తున్న డి.సిఎం భట్టి. చిత్రంలో మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు రూ.5వేల కోట్లు

## 11న యంగ్ ఇండియా స్కూళ్లకు భూమి పూజ

## 24 నియోజకవర్గాలలో నిర్మాణస్థలం ఎంపిక పూర్తి

## స్కూల్ మోడల్‌ను విడుదలచేసిన డి. సిఎం భట్టి

**హైదరాబాద్,అక్టోబరు 6,ప్రభాతవార్త:** అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళను నిర్మించి నాణ్యతకలిగిన మానవ వనరులను తయారించి దేశానికే ఆదర్శంగా వాటిని నిలుపుతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌ల అంశంపై ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్,సిఎస్ శాంతికుమారి,స్పెషల్ సిఎస్ ఆర్అండ్ బి వికాస్‌రాజ్, బుర్రా వెంకటేశ్వర్లు ,ఎన్ శ్రీధర్, చీఫ్ విప్ బీర్ల ఐలయ్య పలువురు ఆర్ అండ్ బి ఇంజనీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి యంగ్ ఇండియా స్కూల్ మోడల్‌ను డిప్యూటీసిఎం విడుదల చేశారు. 20నుంచి >>2

# మూసీ ప్రక్షాళన ఆగదు

## వందేళ్ల అనుభవం ఒకవైపు.. పదేళ్ల దుర్మార్గం మరోవైపు

### ఇల్లు కూలితే ఎంత బాధ ఉంటుందో నాకు తెలియదా?

### ఆడపిల్లలకు మూసీ నది పేరును ఎందుకు పెట్టడం లేదు?

## 9న ఉపాధ్యాయ నియామక పత్రాలు ఇస్తాం

### ఉద్యోగ నియామకపత్రాల అందజేత కార్యక్రమంలో సిఎం రేవంత్



ఆదివారం హైదరాబాద్‌లో అర్హులకు ఉద్యోగనియామక పత్రాలు అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు కోమటిరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, నామా నాగేశ్వరరావు, పొంగులేటి తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు6:** సంచలనంగా మారిన హైడ్రా,మూసీ ప్రక్షాళనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.... హాట్ కామెంట్స్ చేశారు. మూసీ మురికిని ప్రక్షాళన చేయాలని మేం నిర్ణయం తీసుకున్నామని, ఎవరు అడ్డంకులు సృష్టించినా మూసీ ప్రక్షాళన ఆగదంటూ స్పష్టం చేశారు. ప్రతీదానికి అడ్డుపడం కాదు.. మూసీ బాధితులను ఎలా ఆదుకుందామో సలహాలు ఇవ్వండీ అని విపక్షాలు సూచించారు. ఆదివారం శిల్పకళా వేదికలో ఇటీవల ప్రభుత్వం ఉద్యోగం పొందిన 1635 మందికి ఉద్యోగ నియామకపత్రాలు సిఎం రేవంత్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు మూసీ కంపులోనే బ్రతకాలా? అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రజలకు ఇండ్లు కట్టించి వారికి మంచి భవిష్యత్తును అందిద్దామన్నారు. నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకుంటామని, మూసీ ప్రాంత పేదల జీవితాలు బాగుపడొద్దా అని ఆయన ప్రశ్నించారు. మూసీ ప్రాంతంలో 10వేల కుటుంబాలు ఉన్నాయని, మూసీ ప్రక్షాళన కోసం మరో రూ.10వేల కోట్లు ఖర్చు చేసి మూసీ బాధితులను ఆదుకోలేమా అంటూ సిఎం రేవంత్ చొప్పుకొచ్చారు. ఇల్లు కూలితే ఎంత బాధ ఉంటుందో నాకు తెలియదా? మూసీ బాధితులందరినీ ఎలా ఆదుకోవాలో చెప్పండీ? గతం ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పు చేసింది,పేదల కోసం మరో రూ.10వేల కోట్లు అప్పు చేద్దామన్నారు. కెసిఆర్‌కు 1000 ఎకరాల పామ్‌హౌజ్ ఉంది, బిఆర్ఎస్ ఖాతాలో రూ.1500 కోట్లు ఉన్నాయని, అదంతా పేదల డబ్బేనన్నారు. మూసీ నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అంగి మారింది కానీ, వాసన మారలేదని, హరీష్,కెటిఆర్ మాట్లాడిందే ఈటల మాట్లాడుతున్నారన్నారు. ఈటల ఇప్పటికైనా పేదల వైపు నిలబడాలని సూచించారు. >>2

# గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా?

## కేసుల నేపథ్యంలో వాయిదా పడే అవకాశం

### 21 నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షల షెడ్యూల్

### 14న సింగిల్ జడ్జి తీర్పు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** ఈ నెల 21 నుంచి జరగాల్సిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా పడే అవకాశం ఉన్నట్టు పరిస్థితులు కనపడుతున్నాయి. కోర్టులో కేసులు కొనసాగుతున్న నేపథ్యంలో వాదనలు విన్న హైకోర్టు జడ్జి తీర్పును ఈ నెల 14కి రిజర్వు చేశారు. దీంతో ఈ నెల 14న వచ్చే తీర్పుపై ఈ నెల 21 నుంచి 27 వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతాయా? లాదా? అనేది ఆధారపడి ఉంది. అయితే ఈ నెల 14న సింగిల్ జడ్డి తీర్పు తమకు అనుకూలంగా రాకపోతే.. అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో అప్పీలుచేయాలనే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.ఇదే గనుకజరిగితే 21 నుంచి జరగాల్సిన మెయిన్స్ పరీక్షలు వాయిదా పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయం అభ్యర్థుల నుంచి వ్యక్తం అవుతోంది. అయితే ఇప్పటికే >>7



# రోల్ మోడల్‌గా కొత్త రెవెన్యూ చట్టం

## పదేళ్ల ప్రజల కష్టాలకు ముగింపు

### యాచారం, తిరుమలగిరి మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు

### గ్రామాల్లో రెవెన్యూ యంత్రాంగం పునరుద్ధరణ: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, అక్టోబరు 06, ప్రభాతవార్త:** తెలంగాణలో గత పది సంవత్సరాలుగా ధరణి పోర్టల్, ఆర్వోఆర్ చట్టం 2020 ద్వారా ప్రజలు పడుతున్న కష్టాలకు ముగింపు పలికేలా త్వరలో కొత్త రెవెన్యూ చట్టం 2024ను తీసుకు రానున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. దేశానికి రోల్ మోడల్‌గా ఉండేలా ఈ చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఆదివారం రాష్ట్రంలోని 272 స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లతో ఇక్కడి ఎంసిహెచ్ఆర్‌డిలో మంత్రి పొంగులేటి ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేసిన ధరణితో సామాన్య ప్రజలు రైతులు అభద్రతా భావానికి లోనయ్యారనీ, వారు ఎదుర్కొన్న సమస్యల నుంచి విముక్తి కల్పిస్తామనీ, ఇందుకోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని యాచారం, తిరుమలగిరి మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కొత్త చట్టానికి ముందే గ్రామాల్లో రెవెన్యూ యంత్రాంగం పునరుద్ధరిస్తామనీ, ఈ ప్రభుత్వానికి కళ్లు చెవులు రెవెన్యూ అధికారులేనని స్పష్టం చేశారు. ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామనీ, కొత్త రెవెన్యూ చట్టం రాకముందే దీనిపై తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గత ప్రభుత్వం తొందర పాటు నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించి సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందని విమర్శించారు. ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా తమ ప్రభుత్వం ఉద్యోగులు, మేధావులు, సాధారణ ప్రజలను సంప్రదించి వారి సూచనలు, సలహాలను స్వీకరించిందని తెలిపారు. ఉద్యోగుల సమస్యలకు సంబంధించి ఆర్థికేతర అంశాలను తక్షణమే పరిష్కరిస్తామన్న మంత్రి పొంగులేటి 33 జిల్లాలకు సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను క్రియేట్ చేస్తామనీ, అలాగే, 17 మంది రెవెన్యూ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసిల్దార్లను పూర్వ స్థానాలకు బదిలీ చేయడానికి దసరాలోపే నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రభుత్వానికి కళ్లు చెవులు రెవెన్యూ అధికారులేననీ ఉద్యోగులు చెప్పినట్లుగా యూనిఫార్మ్‌గా అందరికీ ఒకే విధమైన వాహనాలు ఉండాలన్న ఆలోచన మంచిదేననీ, అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 200 మండలాలకు సొంత భవనాలు లేవనీ, గత ప్రభుత్వం మాదిరిగా ఆర్భాటాలకు పోవద్దనీ, అప్పులు చేసి ఉన్న బిల్డింగ్‌ను కూలగొట్టి సెక్రటేరియట్‌ను నిర్మించడం అవసరమా అని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. రెవెన్యూ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ గత 9 నెలల్లో రెవెన్యూ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ప్రజలకు అనువైన విధంగా సంస్కరణలు చేపట్టడం జరిగిందన్నారు. దాదాపు 3.50 లక్షల ధరణి దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి, తెలంగాణ >>2


అప్పుల బాధతో ఇద్దరు రైతుల బలవన్మరణం 3




## ఎయిర్ షోలో విషాదం

# తొక్కిసలాటలో నలుగురు మృతి

### సొమ్మసిల్లి పడిపోయిన 265 మంది

## చెన్నై మెగా ఎయిర్ షోకు పోటెత్తిన సందర్శకులు

**చెన్నై, అక్టోబరు 6:** తమిళనాడు రాజధాని చెన్నైలోని మెరీనాబీచ్‌లో ఆదివారం నిర్వహించిన ఎయిర్‌షోలో తొక్కిసలాట జరిగింది. దీనితో ఎయిర్‌షోకు వచ్చిన సందర్శకులు వీక్షకుల్లో నలుగురు మరణించారు. పలువురు తీవ్ర గాయాలయ్యాయి. ఎయిర్‌షో చూసేందుకు లక్షలమంది తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఎయిర్‌షో ముగిసిన తర్వాత తిరిగి వెళుతున్నపుడు మద్రాస్ బీచ్ రైల్వేస్టేషన్ వద్ద జరిగిన తొక్కిసలాట లో నలుగురు అక్కడే చనిపోగా మరో 265 మంది సొమ్మసిల్లిపడిపోయి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వేడి వాతావరణం కారణంగా కొంతమంది అస్వస్థతకు గురయ్యారు. మృతులు శ్రీణివాసన్(48), కార్తికేయన్(34), జాన్‌బాబు (56), దినేష్‌లుగా గుర్తించారు. వైమానిక దళం తన 92వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మెగా ఎయిర్‌షోకు 13 లక్షలమందికిపైగా ప్రజలు రైలలు, మెట్రో, కార్లు, బస్సులద్వారా వేదిక వద్దకు చేరుకుని ప్రదర్శనను వీక్షించారు. ఎయిర్‌షోకోసం అతిపెద్ద వేడుక నిర్వహించడంతో లిమ్కాబుక్‌ఆఫ్ రికార్డ్స్‌లో ఈ >>2



## అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్లు

# 18 మంది అరెస్టు

## దేశ వ్యాప్తంగా 319, తెలంగాణలో 45 కేసుల్లో నిందితులుగా నిర్ధారణ

### నిందితుల బ్యాంకు ఖాతాలలోని రూ.1.61 కోట్ల నగదు జప్తు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్తాన్‌లలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్న 18 మంది అంతరాష్ట్ర సై బర్ నేరగాళ్లను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు భారీ ఆపరేషన్ ద్వారా అరెస్టు చేశారు. ఈ నేరగాళ్లు దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో 319 నేరాలకు పాల్పడగా ఇందులో 45 తెలంగాణలో వున్నట్లు తేలింది. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఐదు లక్షల రూపాయల నగదుతో పాటు 26 సెల్‌ఫోన్లు, 16 ఎటిఎం కార్డులు సహా ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిటీ కొత్వాల్ ఆనంద్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌లో వరుసగా జరుగుతు న్న సైబర్ నేరాలపై రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇతర రాష్ట్రాలలో తలదాచుకున్న నేరగాళ్లను వరుసగా అరెస్టు చేస్తున్న చేస్తుండడం తెలిసిందే. ఇప్పుడు హైదరా బాద్ సైబర్ క్రైం పోలీసులు కూడా ఇతర రాష్ట్రాలలో తలదా చుకున్న సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు రంగంలో దిగారు. ఆరు ప్రత్యేక బృందాలు కర్నాటక, మహారాష్ట్ర, రాజస్తాన్‌లలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్న నేరగాళ్లను అరెస్టు చేసేం దుకు కొన్ని రోజుల పాటు అక్కడే మకాం వేశాయి. పోలీసుల ఆపరేషన్ ఫలించి 18 మంది కరుడు గట్టిన సైబర్ నేరగాళ్లు పట్టుబడ్డారు. ఇందులో పెట్టుబడుల నేరాలకు సంబంధించిన కేసులు ఆరు వుండగా డిజిటల్ నేరం తాలూకు కేసుఒకటి,సెక్స్‌ట్రాక్షన్ కేసు ఒకటి. ఓటిపినేరం కేసు ఒకటి, ఇన్సూరెన్స్ నేరంఒకటి వుంది. అరెస్టయిన నేరగాళ్లలో ముంబాయికి చెందిన నికేష్ భాటి, సంజయ్ బిమన్ దాస్, అమీర్ >>2



# మురుగునీటిపై కాసుల వేట

## అధికారుల తనిఖీలు నిల్

### పాతుకుపోయిన అధికారులు.. అడుగడుగునా అవినీతి

### 2000 ఎంఎల్‌డిల మురుగు నీటిలో శుద్ధి చేస్తున్నది 600 ఎంఎల్‌డిలే

### బహుళ అంతస్థుల భవనాలు, వాణిజ్య భవనాలు, గేటెడ్ కమ్యూనిటీలలో ఇష్టారాజ్యం

### శుద్ధి కాకుండా నాలాలు, చెరువుల్లో మురుగునీరు వదిలేస్తున్నారు

### మూసీలోకి 1100 ఎంఎల్‌డిల శుద్ధి చేయని మురుగునీరు

**హైదరాబాద్, అక్టోబరు 6 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాలలో మురుగునీటి నిర్వహణ అస్తవ్యస్థంగా మారింది. సంవత్సరాల తరబడి అధికారులు పాతుకోవడం, అధికారుల అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. ఈ విషయంలో ఉన్నత స్థాయిలో ఉన్న అధికారులు దృష్టిసారించకపోవడం, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో >>2



## రూ. 6,66,66,666 నోట్లతో అలంకరణ



మహబూబ్‌నగర్‌లో ఆదివారం వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో రూ. 6,66,66,666తో మహాలక్ష్మీ అలంకరణతో దర్శనమిచ్చిన అమ్మవారు

# మురుగునీటిపై కాసుల వేట

>> అవినీతికి అడ్డూఅదుపు లేకుండా పోయింది. సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ల నిర్వహణ ప్రైవేటు చేతుల్లో ఉండటం ఒకవైపు అయితే, మరోవైపు బహుళ అంతస్తుల భవనాలు, వాణిజ్య సముదాయాల్లో ఉన్న ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు పనిచేయడం లేదు. ఇలా మురుగునీరు మొత్తం శుద్ధి చేయకుండానే సమీపంలో ఉన్న నాలాల ద్వారా మూసీలోకి మురుగునీరు చేరుతుండగా, మరికొన్ని ప్రాంతాలలో సమీపంలో ఉన్న చెరువుల్లోకి మురుగునీరు వెళ్లి కాలుష్యకాసారంగా మారుతుంది. నగరం వ్యాప్తంగా సుమారు 2000 ఎంఎల్‌డి మురుగునీరు వస్తుండగా, అందులో శుద్ధి అవుతున్నది కేవలం 600 ఎంఎల్‌డిలు మాత్రమే. దీనికి ప్రధాన కారణం సరిపడ శుద్ధిచేసే ప్లాంటు లేకపోవడం. ఇక ఉన్న శుద్ధిచేసే ప్లాంట్ల వద్ద నిర్వహణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. వీటిపై ఫిర్యాదికి నివేదికలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. నగరంలో సుమారు 1100 ఎంఎల్‌డిల మురుగునీరు శుద్ధి చేయకుండానే మూసీలో కలుస్తున్నది. దీంతో మూసీపరివాహక ప్రాంతాలలో నివాసం ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూసీ వెంట వెళ్లాలంటే ముక్కుమూసుకుని వెళ్లాల్సిన దుస్థితి ఉందని అంటున్నారు. వందశాతం మురుగునీటిని శుద్ధిచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈక్రమంలోనే 2021లో రూ.3866.21కోట్లతో 31 ఎస్‌టిపిలకు సంబంధించిన పనులకు మంజూరు అయ్యాయి. ఈ ఎస్‌టిపిలు పూర్తయితే 1260 ఎంఎల్‌డిల నీటిని శుద్ధి కానుంది. ఇప్పటికే కొన్ని మాత్రమే అందుబాటులో రాగా, మరికొన్ని పనులు కొనసాగుతూ ఉన్నాయి. నగరంలో పాటు శివారు ప్రాంతాలలో బహుళ అంతస్తుల భవనాలు, వాణిజ్య భవనాలలో సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలన్న నిబంధనలు ఉన్నాయి. కానీ చాలా భవనాలలో సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయలేదు. ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయని వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసుకున్న వాటిలో మురుగునీరు శుద్ధి కావడం లేదు. నీరు శుద్ధి కాకుండానే నాలాల్లోకి వదిలేస్తున్నారు. పలు ప్రాంతాలలో సమీపంలో ఉన్న చెరువులలోకి నేరుగా వదిలేస్తున్నారు. ఇక గేటెడ్ కమ్యునిటీల పేరుతో శివారు ప్రాంతాలలో భారీగా నిర్మాణాలు జరిగాయి. ఈ నిర్మాణాల్లో కనీస డ్రైనేజీ వ్యవస్థ లేదు. చాలా ప్రాంతాలలో సమీపంలో ఉన్న చెరువుల్లోకే నేరుగా మురుగునీరు వెళ్తుంది. మురుగునీటి శుద్ధి చేయకుండా నాలాల్లో, చెరువుల్లో చేరుతున్న అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. బహుళ అంతస్తుల భవనాలతో పాటు వాణిజ్య భవనాలలో ఏర్పాటు చేసిన సివరేజ్ ప్లాంట్‌లను అధికారులు తనిఖీలు చేయాల్సిన ఉంది. కానీ అధికారుల అవినీతి కారణంగా తనిఖీలు జరగడం లేదు. మురుగునీరు శుద్ధికాకుండానే నాలాల్లోకి, చెరువుల్లోకి వెళ్తున్నాయి. ఈ విషయంలో కింది స్థాయి అధికారుల నుంచి అందరిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నా, ఉన్నత స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అంతేకాకుండా చాలా ప్రాంతాలలో అధికారులు పాతుకుపోయారు. వారిని కదిలించడం కష్టతరంగా మారిందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతస్థాయి అధికారులు సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లపై దృష్టిసారించడంతో పాటు బహుళ అంతస్తుల భవనాలలో ఏర్పాటు చేసిన వాటిని కూడా తనిఖీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**2051 నాటికి 3715 ఎంఎల్‌డిల మురుగునీరు...**

శివారుప్రాంతాలలో మురుగునీటి సమస్య రోజురోజుకు పెరుగుతుందని గతంలో షా కన్సల్టెంట్ నివేదిక ఇచ్చింది. 2036 నాటికి 2814 ఎంఎల్‌డి మురుగునీరు, 2051 నాటికి 3715 ఎంఎల్‌డి మురుగునీరు వస్తుందని అంచనా వేశారు. ఈనివేదిక ప్రకారం 62సివరేజ్ ట్రీట్‌మెంట్‌ప్లాంట్‌లు అవసరం కానున్నాయి. జిహెచ్‌ఎంసి పరిధిలో 31, ఔటర్ రింగ్ రోడ్డు లోపుల 31 ఎస్‌టిపిలు అవసరం కానున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 07-10-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
చవితి ఉ.9.48,
అనూరాధ, రా.2.24,
వర్జ్యం తె.4.33-6.18
దు.మ.12.28-1.16, 2) మ.2.51-3.39,
శుభసమయం : ఉ.9.00-9.40,
సా.5.15-5.50
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్యంపట్ల మెలకువ చాలా అవసరం. నూతనవస్తు, వస్త్రాలు కొనుగోలు.

**వృషభం :** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు.

**మిథునం:** బంధువుల నుండి ఆహ్వానాలు అందుతాయి. షేర్ల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఎవరినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుంటారు.

**కన్య :** భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** పాత బాకీలు వసూలవుతాయి. ఉద్యోగులు ఉన్నతహోదాలు పొందుతారు.

**వృశ్చికం:** పారిశ్రామిక, రాజకీయ రంగాల వారికి యోగదాయకంగా వుండును. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకు పరుస్తాయి. మిత్రుల సాయంతో పనులు చక్కదిద్దుతారు.

**కుంభం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. నూతన ఒప్పందాల విషయాలలో తొందరపాటు వద్దు.

**మీనం :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మూసీ ప్రక్షాళన ఆగదు

>> ఇలా వచ్చి అలా వెళ్లడం కాదు... ధైర్యం ఉంటే కెసిఆర్,హరీశ్,ఈటెల మూసీ పరివాహక నివాసాల్లో వారం రోజులు ఉండండి,వాళ్ల కష్టాలు,బాధలు తెలుస్తాయని పేర్కొన్నారు. మూసీ నది గురించి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. నర్మదా,గోదావరి,యమునా వంటి నదుల పేర్లు మాత్రమే ఆడపిల్లలకు పెడతారు గానీ, మూసీ నది పేరు ఏ తండ్రి కూడా తన బిడ్డకు ఎందుకు పెట్టుకోవడం లేదంటూ ప్రశ్నించారు. మూసీ అంటేనే మురికి కూపంగా ముద్ర పడిపోయిందని, మూసీని మురికి కుపంగా మారుస్తున్నారు తప్పా... ఆ నది ఒకప్పుడు హైదరాబాద్ నగర ప్రజల దాహం తీర్చిందని ఎవరికి తెలియదన్నారు. త్వరలోనే మూసీని పూర్తిగా ప్రక్షాళనచేస్తామని, మూసీ నదికి ఉన్న మురికి నది అనే పేరును తొలగించే బాధ్యతను విజయవంతంగా నెరవేరుస్తామని స్పష్టం చేశారు.

గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ పెద్దలు నిరుద్యోగులను పట్టించుకోలేదని ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం నిరీక్షించి, గత ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయారని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లో 30వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామని తెలిపారు. ఉద్యోగుల కళ్లలో సంతోషం చూడాలనే దసరా కంటే ముందే నియామక పత్రాలు ఇస్తున్నామన్నారు. వందలాది మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ ఏర్పడిందని, అలాంటి తెలంగాణ పునర్నిర్మాణంలో మీరు భాగస్వాములు కాబోతున్నారన్నారు. ఇది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, ఇది భావోద్వేగం అన్నారు. ఉద్యోగ నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, లక్షలాది మంది హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చిన మెట్టుగూడెం విశ్వేశ్వరయ్య లాంటి ఇంజనీర్లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో వందల ఏళ్ల క్రితం నిర్మించిన అద్భుత కట్టడాలు ఉన్నాయని, వందేళ్ల అనుభవం ఒకవైపు... పదేళ్ల దుర్మార్గం మరోవైపు ఉందన్నారు. కొత్తగా నియమితులు అవుతున్న ఇంజనీర్లు తెలంగాణ అభివృద్ధిలో భాగం కావాలని పిలుపునిచ్చారు. మీ చేతుల మీదుగా రీజినల్ రింగ్ రోడ్,ఫార్మాసిటీ, ఫ్యూచర్ సిటీ నిర్మితం కాబోతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో వందేళ్లు నిలిచిపోయే ప్రాజెక్టుల నిర్మాణంతో గొప్ప పేరు సంపాదించుకోవాలని సూచించారు. మూసీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును కొత్తగా నియమితులవుతున్న ఇంజనీర్ల సహకారంతో అతి త్వరలో పూర్తి చేస్తామని సిఎం తెలిపారు. కాళేశ్వరంను కట్టినవారిని ఆదర్శంగా తీసుకుంటారో నాగార్జునసాగర్,శ్రీశైలం ప్రాజెక్టులను కట్టిన వారిని ఆదర్శంగా తీసుకుంటారో ఆలోచించుకోండి అని తెలిపారు. ఉద్యోగంలో చేరిన నాటి నుంచి పదవీ విరమణ వరకు ఒకే విధంగా వ్యవహరించాలని సూచించారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. తన కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇప్పుకున్న కెసిఆర్... 2015లో నోటిఫికేషన్లు ఇచ్చిన వాళ్లకు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమం గొప్పతనాన్ని విద్యార్థి నిరుద్యోగుల త్యాగాలను కెసిఆర్ కవచంగా మార్చుకున్నారని దుయ్యబట్టారు. ఇవాళ ముసుగు తొలిగిపోవడంతో ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్టోబర్ 9న 11,063 ఉపాధ్యాయ నియామక పత్రాలు అందించబోతున్నాం,ఇది మా బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు విద్యార్థుల,నిరుద్యోగుల బలిదానాల వలన ఏర్పడింది కానీ, బిఆర్‌ఎస్ వల్ల కాని,కెసిఆర్ కుటుంబం వల్ల గాని కాదన్నారు. ఆ పార్టీ గాడిద వంటిదని పోలుస్తూ దానికి సంబంధించిన ఒక చిన్న కథను చెప్పారు. 'పూర్వకాలంలో శ్రీరాముని పరిపాలన కాలంలో ఓ చాకలి అతని దగ్గర ఓ గాడిద ఉండేది. ఆ చాకలి దాని వీపు మీద వేసే మూట మీద శ్రీరాముని బొమ్మ వేయించాడు. ఆ గాడిద వీపు మీద శ్రీరాముని బొమ్మను చూసిన ఆ ఊళ్లో ప్రజలు చేతులెత్తి మొక్కుతుంటే.. ఆ గాడిద నాకే వీళ్లంతా మొక్కుతున్నారని భ్రమపడింది. అలా అది ఎక్కడికి వెళ్లినా ఎవరు ఏమీ అనకపోగా... దానికి గర్వం పెరిగిపోయింది. ఒకరోజు చేనులో పడి మేస్తుండగా, శ్రీరాముని బొమ్మ చూసి ముందు ఏమీ అనని ఆ చేను రైతు... ఆ కాసేపటికి ముళ్ల చెట్టు తగిలి గాడిద మీద బొంత పక్కకి తొలగడంతో వచ్చి దుడ్డుకర్రతో వీపు పగల గొట్టాడు. అలాగే తెలంగాణ సెంటిమెంట్ అడ్డం పెట్టుకున్నన్ని రోజులు ప్రజలు కెసిఆర్‌కు దండం పెట్టారు. ఎప్పుడైతే తెలంగాణ భావన వదిలి,అన్నీ తానే చేశానని చెప్పుకుంటూ,అహంకారంతో విర్రవీగడం మొదలు పెట్టాక ప్రజలు చావు దెబ్బతీశారు' అని రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. దీంతో సభలో ఉన్నవారంతా రేవంత్‌రెడ్డి భలే చెప్పారు అని చప్పట్లు,విజిల్స్ వేశారు.

# తొక్కిసలాటలో నలుగురు మృతి

>> ఈవెంట్‌కూడా నమోదయింది. ఈ ఘటన జరిగిన వెంటనే పోలీసు పౌర ఉన్నతాధికారులు అప్రమత్తం అయ్యారు. మృతదేహాలను పోస్టుమార్టంకోసం స్థానిక ప్రభుత్వ దవాఖానకు క్షతగాత్రులను చికిత్స కోసం స్థానిక ఆసుపత్రులకు తరలించారు. మధ్యాహ్నం ఒంటిగంటకే ఎయిర్‌షోముగిసినప్పటికీ సాయంత్రంవరకూ ట్రాఫిక్ కొనసాగింది. క్షతగాత్రులను అంబులెన్స్‌లద్వారా ఆసుపత్రులకు తరలించేందుకు కూడా ఇబ్బందులు ఎదురయ్యాయి. మెరీనా బీచ్ సమీపంలోని లైట్‌హౌస్ మెట్రోస్టేషన్, వెళచ్చేరివద్ద ఉన్న ఎంఆర్టీఎస్ రైల్వేస్టేషన్లు క్రిక్కిరిసి పోయాయి. షో ముగిసిన తర్వాత తిరుగు ప్రయాణంకోసం వేలాది మంది ఒక్కసారిగా స్టేషన్‌లకుచేరుకోవడంతో ప్లాట్‌ఫామ్‌లపై నిలబడేందుకు కూడా వీలులేని పరిస్థితి ఏర్పడింది. అన్నా స్క్వేర్‌లోని బస్‌స్టాప్‌కు సందర్శకులు పోటెత్తారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరిస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా భారత వైమానికశాఖ చెన్నై మెరీనాబీచ్‌లో భారీ ఎయిర్‌షోను ప్రారంభించింది. ఈనెల 8న ఇక్కడ జరిగే 92వ వైమానిక దళ దినోత్సవ ఏర్పాట్లలోభాగంగా ఈ షోను నిర్వహిస్తున్నట్లుగా అధికారులు వెల్లడించారు. ఈప్రదర్శనలో రఫేల్ యుద్ధవిమానాలు, సుఖోయ్30, మిగ్29,జాగ్వార్, తేజాస్ మొదలయిన 72 రకాల విమానాలనుప్రదర్శిస్తున్నట్లు వైమానిక అధికారులు తెలిపారు. హెలికాప్టర్ల విన్యాసాలు, భారత వైమానికదళం గరుడ కమాండోల విన్యాసాలు కూడా నిర్వహించారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్, డిప్యూటి సిఎం ఉదయనిధి స్టాలిన్, చీఫ్ ఆఫ్ ఎయిర్‌స్టాఫ్, ఎయిర్‌చీఫ్ మార్షల్ ఎపిసింగ్, తమిళనాడు మంత్రులు అధికారులు పాల్గొన్నారు.



ఢిల్లీలోని ఎర్రకోటలో ఆదివారం లవ్‌కుశ్ కమిటీ నిర్వహించిన 'రామ్‌లీలా' ప్రదర్శనలో రాముడి పాత్ర పోషించిన నటుడు హిమాన్షు సోనీ

# నేడు ఢిల్లీకి ఎపి సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర హోంశాఖ దిల్లీలో సోమవారం నిర్వహించే సమావేశంలో పాల్గొనేందుకు సీఎంచంద్రబాబు దిల్లీకి వెళ్లనున్నారు. తెలంగాణ,బిహార్, ఛత్తీస్‌ఘఢ్, ఝార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులూ ఈ సమావేశంలో పాల్గొంటారు.

# అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్లు 18 మంది అరెస్టు

>> కాశీనాథ్ దాస్, మహమ్మద్ ఆరిఫ్ బర్కత్ అలి షేక్, అజయ్ గోపినాథ్ మిశ్రా, నాగ్‌పూర్‌కు చెందిన సాకేత్ సతీష్ తెంబుర్నే, రాజస్తాన్ లోని అజ్మీర్‌కు చెందిన యోగేష్ కుమార్, సమీన్ ఖాన్, షకుల్ ఖాన్ మీర్వాటి, బెంగళూరుకు చెందిన రిధ్ బేడి, శ్రీధర్, ఉదయ్ కుమార్, వరుణ్ కుమార్, కౌషిక్‌లు వున్నారు. వీరిపై తెలంగాణలో 45 కేసులుండగా దేశ వ్యాప్తంగా 319 కేసులున్నాయి.

వీరంతా విదేశాల్లో వుండే బడా సైబర్ నేరగాళ్లకు సబ్ ఏజెంట్లుగా వుంటూ వా రికి బ్యాంకు ఖాతాలు సమకూర్చడం, బ్యాంకుల నుంచి డబ్బులు డ్రా చేయడం, సొంతంగా ఖాతాలు కలిగి వుండడం వంటి నేరాలకు పాల్పడ్డారు. ఈ నేరగాళ్ల ఆరు కోట్ల 94 లక్షల తొమ్మిది వేల 661 కోట్ల రూపాయల సైబర్ నేరాలలో నిందితులుగా తేలింది. వీరి వద్ద నుంచి ఐదు లక్షల రూపాయల నగదుతో పాటు 26 సెల ఫో న్లు, 16 ఎటిఎం కార్డులు, ఏడు బ్యాంకుల పాస్ బుక్కులు, 11 చెక్ బుక్కులు, 10 సిం కార్డులు, రెండు లాప్‌టాప్‌లు, సైబర్ నేరాల వివరాలున్న రెండు డెస్క్ టాప్ లు, మరో డెస్క్ టాప్, ఒక రబ్బర్ స్టాంప్ స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు ఈ నేరగాళ్లు దోచుకున్న నగదుకు సంబంధించి వీరి బ్యాంకు ఖాతాల్లో వున్న కోటి 61 లక్షల 25 వేల 876 రూపాయలను జప్తు చేశారు.

సైబర్ క్రైం డిసిపి కవిత నేతృత్వంలో ప్రత్యేక బృందాలు నిర్వహించిన దాడుల్లో ఈ నేరగాళ్లు పట్టుబడ్డారు. కా గా సైబ ర్ నేరాలకు సంబంధించి బాధితులు 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కొత్వాల్ ఆనంద్ కోరారు.

# రోల్ మోడల్‌గా కొత్త రెవెన్యూ చట్టం

>> స్టేట్ సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ట్రెసా అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రికి డిప్యూటీ కలెక్టర్స్ కృతజ్ఞతలు**

కాగా, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ ఉద్యోగుల ప్రమోషన్లు, ఎన్నికల సమయంలో బదిలీ చేసిన తహసీల్దార్లను తిరిగి పూర్వ స్థానాలకు బదిలీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించడం పట్ల డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కె.చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డిప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయడానికి రెవెన్యూ ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని వెల్లడించారు.

# ఇంటెగ్రేటెడ్ స్కూళ్లకు రూ.5వేల కోట్లు

>> 25 ఎకరాలలలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం చేపడుతామని భట్టివిక్రమార్క వివరించారు. ఒక్కో స్కూల్‌కు 25నుంచి 26 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తామని తెలిపారు. దసరాకు ముందే అక్టోబరు 11న యంగ్ ఇండియా స్కూల్‌కు భూమి పూజ చేస్తామని భట్టి ప్రకటించారు.ఇప్పటికే 24 నియోజకవర్గాలలో స్థలాలను ఎంపిక చేశామని వీలైనంత త్వరలో ఒకరెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభిస్తామని దీనికి గాను ఏడాదికి ఐదువేల కోట్లు బడ్జెట్‌లో పెడుతామని తెలిపారు. ఏడునెలలలో రెసిడెన్షియల్ స్కూళ్ళనుపూర్తిచేయాలని ఆయనకోరారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఒక స్కూల్ నిర్మిస్తామని ప్రకటించారు. రెసిడెన్షియల్ స్కూళ్ళను మౌళికవసతులతో నిర్మించడానికి రూ.5వేల కోట్లు ఖర్చుచేస్తామని డిప్యూటీ సిఎం చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా 1023 రెసిడెన్షియల్ స్కూళ్ళు ఉండగా వాటిలో ప్రస్తుతం 662 పాఠశాలలకు సొంత భవనాలు లేవని అందుకే గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళకు భారీగా నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. పేద బలహీన వర్గాల పిల్లలకు ఉచితంగా విద్యను అందిస్తామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే దగ్గర బోధన చేయానే ఆలోచనతో గత మూడునెలలుగా యంగ్ ఇండియా స్కూళ్ళ పై ఉన్నతాధికారులు విద్యావేత్తలతో సమాలోచనలు చేసి తుది నిర్ణయం తీసుకొచ్చామని భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను సిద్ధం చేయబోతున్నామని విక్రమార్క ప్రకటించారు.

కులం మతం లింగ బేదం లేకుండా రెసిడెన్షియల్ పాఠశాలలో అడ్మిషన్లు ఉంటాయని ఆయన చెప్పారు. పేదపిల్లలు ఏదీ మిస్స వుతున్నామని అనుకోకూడదు అవసరమైతే ప్రతీరెసిడెన్షియల్ పాఠశాలలో చిన్న థియేటర్ కూడా కడుతామని చెప్పారు.శాటిలైట్ ద్వారా పిక్చర్స్ పైతం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో ప్రదర్శిస్తామని తెలిపారు. రెసిడెన్షియల్ స్కూళలలో నియమాకాలు సొసైటీ ద్వారా చేస్తామని తెలిపారు. ఆయా నియోజకవర్గాలలో ఉండే వాతావర్ణం, గాలివాటం, ఇతర వాతవర్ణంకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ ఉపయోగించుకునే మౌళిక వసతులతో భవనాలు ఉంటాయని ఆయన తెలిపారు. కేవలం చదువుల పేరిట ఒత్తిడి ఉండదని క్రీడలు వినోదం వంటివి విద్యార్థులకు అందిస్తామని తెలిపారు.

**ఆరు లక్షల భవిష్యత్ కోసం ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం నడుం కట్టింది: వెంకటరెడ్డి**

రాష్ట్రంలో ఆరు లక్షల విద్యార్థులకు నాణ్యత కలిగిన విద్యాబోధన చేయడానికి ఇందిరమ్మ ప్రభుత్వం నడుంకట్టిందని ఆర్ అండ్ బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. యంగ్ ఇండియా సమావేశం తరువాత డిప్యూటి సిఎంతో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు సౌకర్యాల లేమితో ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. ఆరువందల మంది విద్యార్థులు 20 రూములలో నివాసం ఉంటున్నారని అన్నారు.

నలుబై యాబై మందికి ఒక టాయిలెట్ ఉందని ఆయన చెప్పారు. గత పదినెలలలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేసాం ఇప్పుడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేయబోతున్నామని ఆయన తెలిపారు. అన్ని వర్గాల పిల్లలు ఒకే చోటు చదువుకునేలా మౌళిక వసతులు కల్పన చేస్తాం అని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం ద్వారా రాష్ట్రంలో విద్యా విప్లవం వస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజ్ రియంబర్స్‌మెంట్ తీసుకొచ్చిందని అన్నారు. నిరుపేదలు కూడా ఉన్నత విద్య చదవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం మార్గం వేసిందని చెప్పారు. ప్రతిపక్షాలు అన్ని విషయాలు రాజకీయంగా విమర్శిస్తాయని కనీసం ఈ కార్యక్రమమైనా అభినందించాలని ఆయనకోరారరు.

**రూ11వందల కోట్లతో అమ్మ ఆదర్శపాఠశాలు : పొన్నం ప్రభాకర్**

రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో రూ. 11వందల కోట్లతో అమ్మ ఆదర్శపాఠశాలల పథకం ప్రారంభించామని తెలిపారు. ఏవిధమైన ఇబ్బందులు లేకుండా రాష్ట్రంలోని ఉపాధ్యాయులను బదిలీచేశామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఒక చరిత్రగానిలుస్తాయని తెలిపారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 06/10/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 601496
2nd Prize Rs.7000/- 83663
3rd Prize Rs.3500/-
05081 39997 53262 55649 65775
67680 68895 74464 86939 90371
4th Prize Rs.200/-
2832 3836 4209 4688 5593
7090 7790 8174 9185 9577
5th Prize Rs.100/-
2494 2595 3061 4647 4859
5088 6177 6848 6902 7977
6th Prize Rs.50/-
0105 1881 3230 5295 6694 8596
0149 1962 3555 5491 7050 8623
0290 2042 3639 5627 7266 8691
0322 2044 3643 5898 7299 8791
0329 2074 4044 5913 7481 8804
0348 2234 4213 5953 7667 9025
0667 2350 4556 5984 7674 9026
0690 2420 4662 6002 7733 9075
0766 2468 4676 6029 7766 9114
1075 2591 4934 6095 7985 9300
1095 2617 4950 6189 8207 9348
1217 2815 5098 6199 8219 9452
1257 2828 5101 6255 8293 9458
1259 2892 5125 6269 8358 9552
1490 2898 5183 6363 8362 9773
1774 3102 5256 6571 8542
1788 3123 5280 6617 8569

**SINGAM SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 237129
2nd Prize Rs.7000/- 51981
3rd Prize Rs.3500/-
08889 21220 27384 39431 46987
57630 61230 74795 78735 99315
4th Prize Rs.200/-
0248 1242 3615 4237 4818
5022 5299 8404 9505 9545
5th Prize Rs.100/-
0073 1121 2934 3684 6479
8356 8972 9047 9301 9470
6th Prize Rs.50/-
0095 2302 3587 5448 7230 8327
0166 2410 3640 5813 7358 8503
0518 2689 3934 5934 7396 8511
0554 2729 3957 5995 7467 8612
0776 2815 4045 6020 7616 8622
0827 2826 4124 6180 7636 8645
0849 2897 4247 6224 7708 8864
0959 2945 4325 6253 7790 9026
1093 2994 4356 6261 7804 9225
1250 3162 4437 6301 7844 9348
1262 3169 4725 6407 7861 9408
1271 3249 4758 6593 7902 9532
1280 3299 4801 6696 7971 9547
1348 3327 4850 6790 8061 9756
1901 3425 4995 6946 8063 9963
2005 3488 5065 7093 8284
2270 3530 5066 7142 8302

**KUIL SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 141492
2nd Prize Rs.7000/- 27927
3rd Prize Rs.3500/-
03147 03319 03364 11044 28128
32020 39600 80059 81145 92626
4th Prize Rs.200/-
0241 0952 1791 2279 2573
3009 4296 5146 5297 9635
5th Prize Rs.100/-
0989 1080 1824 3999 4075
4317 4806 5407 6245 7859
6th Prize Rs.50/-
0044 1268 2997 5586 6876 8615
0070 1711 3334 5841 6880 8652
0144 1716 3347 5860 6999 8677
0252 1757 3565 5864 7055 8845
0314 1760 3705 5922 7071 8859
0352 1815 3715 5930 7240 8866
0539 1843 3856 6073 7250 9028
0651 1858 4065 6115 7260 9049
0661 1997 4091 6221 7316 9356
0839 2089 4188 6250 7513 9534
0856 2173 4438 6268 7886 9636
0965 2505 4733 6321 7893 9819
1038 2518 5229 6410 7905 9841
1165 2810 5243 6433 8140 9874
1167 2858 5325 6741 8153 9955
1178 2892 5327 6782 8320
1202 2905 5448 6840 8329

**ROSA SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 643152
2nd Prize Rs.7000/- 56308
3rd Prize Rs.3500/-
24100 29851 35087 45333 52516
60869 62899 73573 81676 91651
4th Prize Rs.200/-
0435 0700 1211 4253 6769
7149 7431 7800 8439 8574
5th Prize Rs.100/-
0498 2029 4602 5274 6193
8699 8850 9038 9129 9936
6th Prize Rs.50/-
0140 1739 3460 5331 6792 8635
0267 1740 3741 5429 7153 8704
0360 2010 3753 5517 7279 8831
0440 2078 3763 5565 7310 8853
0501 2082 3918 5614 7423 8921
0521 2337 4031 5652 7649 8928
0647 2526 4126 5979 7669 9036
0677 2639 4140 6001 7817 9044
0744 2644 4153 6126 7909 9069
0987 2714 4242 6134 8237 9137
1017 2731 4290 6150 8261 9149
1029 2903 4425 6174 8302 9525
1194 2909 4572 6180 8389 9574
1234 2977 4637 6301 8495 9894
1287 3020 4831 6309 8543 9991
1563 3165 4948 6408 8573
1585 3292 5238 6550 8603

**DEAR SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 562848
2nd Prize Rs.7000/- 90862
3rd Prize Rs.3500/-
02567 16650 45846 58002 59891
65016 69728 82498 91692 98160
4th Prize Rs.200/-
0162 0898 1449 2695 2939
3152 3607 4279 4456 9218
5th Prize Rs.100/-
0733 0758 0962 1824 4377
4846 5763 6838 8127 8520
6th Prize Rs.50/-
0137 2194 3781 5312 6744 8372
0149 2288 3788 5364 6763 8606
0272 2305 3789 5578 6876 8675
0412 2345 3912 5696 6980 8814
0636 2412 4235 5824 7016 8877
0660 2459 4237 5902 7051 9015
0811 2515 4308 5949 7307 9046
0941 2553 4517 6219 7351 9096
1029 2583 4560 6301 7429 9241
1054 2736 4773 6467 7506 9388
1130 2796 4859 6533 7726 9416
1201 2906 4872 6551 7805 9426
1627 2926 4946 6595 7904 9596
1715 3104 5041 6613 7983 9957
1848 3223 5196 6646 8035 9990
1877 3641 5219 6692 8254
2119 3772 5243 6697 8292

**THANGAM SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 238509
2nd Prize Rs.7000/- 87357
3rd Prize Rs.3500/-
01328 04018 19214 28917 34925
41935 52233 53507 62612 79370
4th Prize Rs.200/-
1828 1858 2121 3703 5927
7163 8153 9437 9536 9821
5th Prize Rs.100/-
0461 0909 1214 1251 1359
4385 6486 6947 7358 7681
6th Prize Rs.50/-
0093 1797 3653 5113 6543 8491
0480 1860 3853 5281 6727 8515
0617 1947 3915 5298 6738 8625
0705 1957 3942 5383 6827 8654
0721 2643 4113 5403 6832 8883
0758 2724 4188 5831 6865 9037
1008 2948 4224 5913 7177 9076
1044 2994 4278 5918 7235 9208
1342 3047 4475 5960 7452 9248
1451 3109 4503 5999 7809 9298
1467 3186 4572 6114 7892 9328
1575 3272 4670 6117 8003 9490
1632 3291 4684 6149 8034 9524
1695 3344 4859 6238 8042 9798
1742 3380 4969 6282 8117 9820
1747 3450 4998 6464 8315
1785 3476 5014 6514 8419

## THE GOVERNMENT OF BODOLAND
Results of 06/10/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 426239
2nd Prize Rs.7000/- 48979
3rd Prize Rs.3500/-
06533 35137 45869 46587 50427
64409 78815 85413 88394 92005
4th Prize Rs.200/-
1272 2224 3536 3603 7485
7560 8992 9304 9595 9929
5th Prize Rs.100/-
1996 2878 3623 3678 3962
5656 6096 7505 8872 9035
6th Prize Rs.50/-
0015 1872 3110 4923 6581 8138
0147 1904 3327 4926 6601 8266
0321 1967 3422 5099 6673 8334
0344 2124 3445 5143 6856 8491
0538 2150 3462 5149 6874 8748
0564 2306 3467 5158 6957 8857
0873 2310 3720 5294 7181 8888
0876 2427 3861 5502 7194 9110
1192 2485 3894 5583 7416 9144
1217 2556 4044 5715 7576 9401
1309 2639 4315 5806 7635 9416
1333 2643 4440 5844 7708 9435
1467 2765 4453 5879 7810 9598
1667 2775 4504 5962 7912 9784
1699 3017 4796 5970 8001 9905
1779 3086 4831 6255 8120
1858 3108 4851 6276 8124

**NALLANERAM SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 144499
2nd Prize Rs.7000/- 37697
3rd Prize Rs.3500/-
16042 31143 34228 41471 59108
76981 90113 93669 95503 99673
4th Prize Rs.200/-
1243 2431 3569 4289 5227
5408 8363 8466 8623 8850
5th Prize Rs.100/-
0929 1578 2245 5159 6069
7984 8176 9375 9473 9731
6th Prize Rs.50/-
0107 1432 3058 4820 6479 7860
0279 1836 3091 4966 6544 8004
0341 1848 3162 5162 6597 8197
0407 2048 3291 5385 6613 8217
0410 2179 3316 5576 6688 8306
0452 2292 3357 5604 6743 8547
0547 2364 3461 5641 6895 8642
0557 2480 3523 5927 7123 8661
0608 2490 3760 6032 7137 8942
0613 2543 3834 6053 7203 9001
0801 2795 4270 6161 7228 9006
0892 2801 4300 6175 7238 9238
0985 2816 4302 6202 7287 9463
1271 2827 4342 6226 7550 9603
1330 2846 4353 6380 7591 9624
1347 3002 4392 6444 7601
1412 3033 4582 6451 7754

**KUMARAN SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 138806
2nd Prize Rs.7000/- 35310
3rd Prize Rs.3500/-
00579 06174 10664 13438 29182
44758 47859 61004 66963 87209
4th Prize Rs.200/-
2424 3168 4337 5406 5722
7773 7868 7904 9100 9782
5th Prize Rs.100/-
0088 0481 1737 2325 2868
4725 5568 7093 9362 9700
6th Prize Rs.50/-
0200 1726 3470 5296 7058 8787
0228 1873 3492 5420 7096 8869
0232 1913 3574 5465 7155 8930
0267 1958 3673 5627 7159 9117
0268 2075 3869 5777 7239 9234
0334 2093 3987 5855 7385 9236
0535 2100 4030 6082 7442 9307
0794 2250 4121 6206 7593 9438
0822 2273 4208 6414 7894 9446
0824 2342 4230 6510 8107 9602
0864 2419 4355 6578 8132 9621
0870 2600 4470 6656 8248 9798
0920 3102 4793 6765 8305 9965
1249 3277 4892 6770 8413 9969
1444 3344 4917 6862 8507 9976
1474 3404 5004 6887 8594
1661 3456 5069 6993 8643

**VISHNU SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 543875
2nd Prize Rs.7000/- 34554
3rd Prize Rs.3500/-
01614 18336 19341 25749 49082
54120 73375 79243 83522 98599
4th Prize Rs.200/-
0238 0597 0665 0716 0738
1079 3710 6174 6533 6671
5th Prize Rs.100/-
2071 3309 4812 6039 6539
6622 7570 8451 8493 8504
6th Prize Rs.50/-
0009 1664 2958 5452 6607 8339
0219 1726 3016 5480 6768 8361
0279 1778 3379 5507 6790 8475
0396 1868 3469 5627 6796 8673
0454 1930 3482 5639 7136 8758
0735 1962 3569 5658 7175 8794
0759 1992 3571 5700 7195 8835
0919 2055 3636 5721 7408 8968
0987 2060 4261 5886 7450 8971
1277 2403 4375 5905 7468 9163
1318 2485 4511 5911 7628 9295
1319 2574 5038 5951 7677 9308
1450 2729 5216 6117 7686 9388
1469 2756 5247 6242 7710 9615
1530 2811 5283 6426 7908 9789
1619 2862 5326 6457 8026
1622 2934 5361 6565 8164

**SWARNALAXMI SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 948516
2nd Prize Rs.7000/- 37734
3rd Prize Rs.3500/-
15825 26762 48195 48878 59629
61538 72204 83363 83616 94670
4th Prize Rs.200/-
1131 1863 3781 4225 7346
7496 8111 8333 8574 9667
5th Prize Rs.100/-
0094 0155 0269 0289 2764
4975 7344 8090 9357 9421
6th Prize Rs.50/-
0052 2298 5297 6412 7610 8860
0390 2634 5371 6464 7618 8968
0496 2923 5517 6665 7649 9196
0696 2996 5591 6828 7678 9628
1010 3035 5651 6969 7704 9636
1062 3079 5715 7015 7709 9637
1138 3156 5719 7071 8037 9639
1324 3210 5761 7081 8084 9714
1446 3881 5768 7221 8149 9767
1492 4277 5840 7244 8181 9774
1528 4414 5848 7296 8307 9844
1658 4531 5952 7377 8376 9896
1698 4648 5954 7437 8566 9905
1926 4759 5990 7460 8699 9953
2023 4820 6086 7536 8731 9982
2035 4840 6172 7592 8772
2111 5124 6217 7600 8777

**LION SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 193319
2nd Prize Rs.7000/- 69228
3rd Prize Rs.3500/-
14664 25390 25824 36747 47280
47913 58424 69987 71831 82619
4th Prize Rs.200/-
0583 1080 1269 2159 3138
4164 4385 5899 7599 8073
5th Prize Rs.100/-
0502 0924 1252 2961 3254
3396 5920 5999 8260 8908
6th Prize Rs.50/-
0070 2134 3500 4719 6248 7835
0163 2168 3524 4810 6357 7983
0202 2211 3575 4820 6362 8016
0264 2249 3587 4895 6400 8063
0688 2377 3767 4927 6403 8229
0876 2404 3813 4966 6602 8295
0951 2543 3881 5109 6687 8419
1127 2594 4018 5220 6757 8523
1179 2613 4102 5273 6932 9002
1542 2862 4108 5299 6948 9213
1606 2885 4206 5515 6967 9255
1845 2910 4276 5967 7169 9312
1896 2998 4320 5992 7381 9506
1926 3085 4447 6075 7392 9567
1957 3183 4509 6127 7404 9714
1958 3208 4531 6137 7651
1960 3331 4544 6213 7818




## భారతీయ స్టేట్ బ్యాంకులో 10వేల మంది ఉద్యోగుల నియామకాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్ బ్యాంకు భారీ సంఖ్యలో నియామకాలుచేస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే సుమారు 10వేల మందిని కొత్తగా నియమించుకుంటున్నట్లు తెలిపింది. సాధారణ బ్యాంకింగ్ అవసరాలను తీర్చడంతోపాటు సాంకేతికంగా మరింత బలోపేతం అయ్యేందుకు వీటినిచేపట్టనున్నట్లు సంస్థ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి తెలిపారు. ఈ ఏడాదిలోనే కొత్తగా 600 శాఖలను తెరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సాధారణ బ్యాంకింగ్‌తోపాటు సాంకేతికపరంగా మా సిబ్బందిని మరింత బలోపేతంచేసేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రవేశస్థాయినుంచి ఉన్నతస్థాయి వరకూ వివిధ విభాగాల్లో 1500 మంది సాంకేతిక నిపుణులనియామకాలను ఇటీవలే చేపట్టామని చెప్పారు.వీరిలో డేటా సైంటిస్టులు, డేటా ఆర్కిటెక్టులు, నెట్‌వర్క్ ఆపరేటర్లు, కొన్ని ప్రత్యేక విభాగాలున్నాయని, సాంకేతికంగా వివిధ రకాల ఉదోనయగాలకోసం వారిని వినియోగించుకుంటున్నట్లు సిఆర్ శెట్టి తెలిపారు. ప్రస్తుతం 8నుంచి పదివేల ఉద్యోగులవరకూ మాకు అవసరం ఉందని శెట్టి అన్నారు. మార్చి 2024 నాటికి సంస్థలోపనిచేసే సిబ్బంది సంఖ్య 2,32,296మందికాగా ఎప్పటికప్పుడు మారుతున్న కష్టమర్ల అవసరాలకు అనుగుణంగా ఉద్యోగుల సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరుచుకునే ప్రక్రియ కొనసాగుతోందని ఎస్‌బిఐ చీఫ్ వెల్లడించారు. మరోవైపు మార్చి 2024 నాటికి దేశవ్యాప్తంగా 22,542 శాఖలు ఉన్నాయని కొత్తగా 600 శాఖలను ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

## దేవాదాయ శాఖలో జూ. అసిస్టెంట్లకు గ్రేడ్-3 ఇఒలుగా పదోన్నతి

### మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ప్రమోషన్ పత్రాలు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** దేవాదాయ శాఖలో పదోన్నతి కోసం దాదాపు మూడు దశాబ్దాలుగా కళ్లు కాయలు కాసేలా ఎదురు చూసిన జూనియర్ అసిస్టెంట్ల నిరీక్షణ ఫలించింది. జూనియర్ అసిస్టెంట్లకు గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నతి లభించింది. జీవో నం.134 ద్వారా మొత్తం 33 మంది జూనియర్ అసిస్టెంట్లు ఈవోలుగా పదోన్నతి పొందడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. సచివాలయం వేదికగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా పదోన్నతుల పత్రాలను అందుకున్నారు. దీంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ 33 మంది జూనియర్ గ్రేడ్ అసిస్టెంటర్లకు గ్రేడ్ 3 ఈవోలుగా తన చేతుల మీదుగా ప్రమోషన్ పత్రాలు అందివ్వడం ఆనందంగా ఉందన్నారు. కేవలం ఒక సంతకంతో వారికి ప్రమోషన్లు కల్పించే విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు. ఉద్యోగులకు ప్రమోషన్లు సాధారణ ప్రక్రియలో భాగమనీ, వాటిని చేపట్టకుండా గత ప్రభుత్వం వారిని మానసికంగా హింసించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రేడ్ 1, గ్రేడ్ 2 ఈవోలుగా పలువురికి ప్రభుత్వం ప్రమోషన్లు కల్పించిన విషయాన్ని గుర్తు చేసిన మంత్రి కొండా కొత్తగా ఈవోలుగా బాధ్యతలుచేపట్టిన ఉద్యోగులు దేవాలయాల అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించాలని సూచించారు.కాగా, పదోన్నతి పొందిన ఓ ఇఒ కూతురు మంత్రి కొండా సురేఖను ఉద్వేగంతో హత్తుకున్నారు.దశాబ్దాలుగా ప్రమోషన్ కోసం వేచి చూస్తున్న తన తండ్రికి మీ హయాంలో రావడంపట్ల కృతజ్ఞతలు తెలిపారు.

**పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది : మంత్రి కొండా**

పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల కాలుష్యంపై తెలంగాణ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. సీనియర్ పాత్రికేయుడు చంద్రశేఖరశర్మ రచించిన ఒక విధ్వంసం 1056/90 పుస్తకాన్ని మంత్రి సురేఖకు అందజేశారు. సుప్రీం కోర్టులో దాఖలైన రిట్ పిటిషన్ల వారీగా హైకోర్టు, ఎన్‌జిటిలలో విచారణకు రావడం, వాటికి సంబంధించిన తీర్పుల వివరాలను రచయిత పూసగుచ్చినట్లు వివరించాలని అభినందించారు.


## అప్పులబాధతో ఇరువురు రైతుల బలవన్మరణం

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వ్యవసాయం కలిసి రాక, పెట్టిన పెట్టుబడి నష్టపోయి, తెచ్చిన అప్పులు తీరే మార్గం లేక పలువురు రైతన్నలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇందులో భాగంగా తాజాగా రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాలకు చెందిన ఇరువురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. రాష్ట్రంలోని జనగా జిల్లా చిల్పూరు మండలంలో పిట్టల రాజు (38) అనే రైతు తనకున్న 1.3 ఎకరాల్లో వరి సాగు చేశారు. మరో ఎకరంన్నర భూమిని కౌలుకు తీసుకుని అందులో పత్తిని వేశారు. ఈ క్రమంలో తన వ్యవసాయ భూమిలో రెండు బోర్లు వేయించేందుకు, వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం దాదాపు 8 లక్షల రూపాయల వరకూ అప్పులు తీసుకొచ్చాడు. అయితే పంటలు సక్రమంగా పండక, దిగుబడి రాక నష్టాలపాలయ్యారు. దీంతో చేసిన అప్పులు తీరే ఖర్గం కనిపించక తీవ్ర మనోవేదనకు గురయ్యారు. దీంతో తన పొలంలోనే పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నారు. అదేవిధంగా హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో కాట్రేవుల సాంబమూర్తి (28) అనే రైతు ఎనిమిది ఎకరాలను కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు. ఇందుకు అవసరమైన పెట్టుబడి కోసం అయినచోటల్లా అప్పులు చేశారు. మరోపక్క సరైన దిగుబడి రాకపోవడంతో పెట్టుబడులు నష్టపోయి ఏటా అప్పులు పెరిగిపోయి దాదాపు 6 లక్షల రూపాయలకు చేరుకోవడంతో వీటిని తీర్చే మార్గం లేక తన పత్తి చేను వద్ద పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు.

# మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలతో నేడు అమిత్‌షా సమావేశం

### నక్సలైట్ల సమస్యపై సమీక్ష

### హాజరుకానున్న తెలుగు రాష్ట్రాల సిఎంలు, ఉన్నతాధికారులు



**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సోమవారం ఢిల్లీలో సమావేశం కానున్నారు. ఈ భేటీకి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడుతోపాటు ఏపి హోంమంత్రి అనిత, ఇరు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలు శాంతికుమారి, నీరబ్‌కుమార్, డిజిపిలు ద్వారకా తిరుమలరావు, జితేందర్‌లతోపాటు నిఘా విభాగాల ఉన్నతాధికారులు కూడా హాజరుకానున్నారు. దీంతోపాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిషా, బెంగాల్, మధ్యప్రదేశ్, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన మంత్రులు, ఉన్నతాధికారులు కూడా పాల్గొననున్నారని సమాచారం. 2026 నాటికి దేశంలో మావోయిస్టుల సమస్య లేకుండా చూసేందుకు కేంద్రం చేపడుతున్న చర్యల గురించి ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలకు వివరించనున్నారు. ఛత్తీస్ గఢ్‌లో మూడురోజుల క్రితం జరిగిన భారీ ఎన్ కౌంటర్‌తోపాటు ఆ రాష్ట్రంలో నక్సలైట్ల ఏరివేత కోసం చేపడుతున్న పోలీసు ఆపరేషన్ గురించి కూడా అమిత్‌షా వివరించనున్నారు. ఈ విషయంలో రాష్ట్రాల భాగస్వామ్యంపైనా చర్చించే అవకాశం ఉంది. దీంతో పాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి, అక్కడి ప్రజలకు ఉపాధి అవకాశాల కల్పన, అభివృద్ధి పనులు, కమ్యూనికేషన్స్ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన విషయాల గురించి ఈ సమావేశంలో చర్చించే వీలుంది. కాగా ఇదే సమయంలో తెలుగు రాష్ట్రాల్లో నక్సలైట్ల సమస్య గురించి ఇరు రాష్ట్రాల తరపున ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబునాయుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారని సమాచారం. తెలంగాణకు సరిహద్దుగా వున్న ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్ల సమస్య ఎక్కువగా వుండడం, ఈ కారణంగా అక్కడి నక్సలైట్లు తరచూ రాష్ట్రంలో వచ్చేందుకు ప్రయత్నిస్తుండడం, వీటి నివారణకు చేపడుతున్న కూంబింగ్ గురించి తెలంగాణ తరపున పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చే వీలుంది. ఇక ఒడిషాలో ఉన్న నక్సలైట్ల సమస్య వల్ల ఏపి ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి, చేపడుతున్న ఆపరేషన్ల గురించి ఆ రాష్ట్రం తరపున పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారని తెలిసింది.

తెలుగు రాష్ట్రాల్లో నక్సలైట్లను ఎదుర్కొనేందుకు మరిన్ని నిధులు కోరేందుకు రెండు రాష్ట్రాలు నిర్ణయించుకున్నాయని తెలిసింది. ఈ సమావేశం తరువాత తెలుగు రాష్ట్రాల సిఎంలతోపాటు చీఫ్ సెక్రటరీలు, డిజిపిలు కేంద్ర హోం శాఖ ఉన్నతాధికారులతో భేటీ అయ్యే వీలుంది.

# బ్యూటిఫికేషన్ పేరుతో మాల్స్ కట్టి పెద్దలకు కట్టబెట్టే యత్నం చేస్తారా?

### మూసీ ప్రక్షాళనపై కార్యాచరణ ప్రణాళిక ఏమిటి?

### లక్షన్నర కోట్ల బడ్జెట్‌లో మతలబు ఏమిటి?

### సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఈటల రాజేందర్ బహిరంగ లేఖ

### మూసీ ప్రక్షాళనపై ప్రశ్నలు సంధించిన ఎంపి

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** మూసీ సుందరీకరణ పేరుతో మాల్స్ కట్టి పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారా? మూసి ప్రక్షాళనకు సంబం ధించిన ప్లాన్ ఏమిటి? దీనికి సంబంధించిన డిపిఆర్ ఉందా అంటూ ఎంపి ఈటల రాజేందర్ ప్రశ్నించారు. మూసి సుందరీకరణ పేరుతో ప్రభుత్వం చేస్తున్నది ఏమిటి చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. తాను అధికారంలో ఉన్నా పేదల అభ్యున్నతే లక్ష్యంగా కొట్లాడే వ్యక్తినని, హైడ్రా సంస్థకు, హైదరాబాద్ ముంపుకు గురికాకుండా చూసేందుకు మూసి ప్రక్షాళనకు, మూసిని కొబ్బరి నీళ్ల చేసేందుకు, ఎకలాజికల్ బాలన్స్, విదేశీ పక్షులు రావడానికి, చేపలు పెంచడానికి, పిల్లలు ఈత కొట్టడానికి చెరువులు తయారు చేయడానికి తాను వ్యతిరేకం కాదన్నారు. చెరువులు కన్నతల్లి లాంటిదన్నారు. కానీ హైదరాబాద్‌లో ఏ చెరువు కూడా పక్షులు, చేపలకు నిలయంగా లేవన్నారు. కన్నతల్లి లాంటి ప్రేమను పంచి పొలాలకు నీళ్లను ఇచ్చి జీవం పోసిన చెరువులు ఇప్పుడు భూగర్భంలో విషాన్ని నింపుతున్నాయన్నారు. దుర్వాసన ఇస్తుందన్నారు. చుట్టపక్కల ప్రజల రోగాలకు నిలయమైందన్నారు. ముందు ఈ చెరువుల్లో దుర్గంధాన్ని తొలగించాలన్నారు. అది చేయకుండా 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూముల్లో ప్రభుత్వం అనుమతిచ్చిన లే అవుట్‌లలో ఇళ్లు కట్టుకున్న నిరుపేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ మీరు చేస్తున్న అడ్డగోలు కూల్చివేతలను వ్యతిరేకిస్తున్నామన్నారు. గొల్లున ఏడుస్తున్నా కాళ్లమీద పడ్డా వదిలిపెట్టడం లేదన్నారు. వారు కడుపుకాలి మాట్లాడుతున్నారే తప్ప డబ్బులు ఇస్తే కాదన్నారు. పేదల చిరకాల స్వప్నం ఇళ్లు, దొంగల్లాగా దాడి చేసి మీరు చేస్తున్న కూల్చివేతలు, ఇస్తున్న నోటీసులు ప్రజల కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయన్నారు. చట్టప్రకారం, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలన్నారు. మీకేమీ అపరిమిత అధికారాలు లేవు అన్నారు. పేదలను ఇబ్బంది పెట్టడానికి మీరు అధికారం ఇచ్చింది అంటూ ప్రశ్నించారు. పేదల పక్షాన కొట్లాడటం తన కర్తవ్యం అన్నారు. పదేళ్లున్న కెసిఆర్ మూసి ప్రక్షాళన చేస్తామని చేయలేదు. మీరు మూసి ప్రక్షాళన చేస్తామంటే అడ్డుకోము అన్నారు. పట్టాభూములను కొనుక్కొని ఇళ్లు కట్టుకుని ఉంటున్న వారిని బఫర్ జోన్ పేరుతో అక్రమంగా కట్టుకుని ఉంటున్నారని చిత్రీకరించడం దుర్మార్గం అన్నారు. పిడికెడు అక్రమ ఇళ్లను భూచిగా చూపి కోట్ల విలువైన ఇళ్లను కూలగొడుతునా్నన్నారు. ఆర్‌బి ఎక్స్ అని రాస్తున్నారు. పనిగిరి కాలనీ, మారుతీనగర్, చైతన్యపురి, ప్రజయ్ ఇంజనీరింగ్, సిండికేట్ లాంటి అపార్ట్‌మెంట్ అన్ని తిరిగి వచ్చాం. మేము ప్రజల మధ్య ఉన్నాం. మీరు తిరిగి చూసే సమయం లేదు. తిరిగి చూసి వారి ఆక్రందనలను ఆవిష్కరించే మమ్మల్ని కాలకేయులగా పోల్చుతున్నారు. ఇదేనా మీ భాష, మీ సంస్కారం అంటూ ప్రశ్నించారు. చెరువులు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లు నిర్ధారించకుండా కూల్చివేతలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. పట్టా భూముల్లో కట్టుకున్న వారికి ప్రత్యామ్యాయం ఏం చూపిస్తారు అన్నారు. మీరు లక్షన్నకోట్లు పెట్టే ఖర్చు పేదల కోసమేనా? అంత బడ్జెట్ మతలబు ఏమిటో తేల్చాలన్నారు. ఈ విషయంలో స్పష్టత ఇచ్చే వరకునా ప్రతిఘటన ఉంటుందన్నారు. పదవి ఉన్నా, లేకున్నా తాను ప్రజల పక్షాన ఉండేవాడినని తెలంగాణ సమాజానికి తెలుసునని ఎంపి ఈటల రాజేందర్ సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# సికిందరాబాద్ రైల్వేస్టేషన్ ఆధునీకరణకు 700 కోట్లు

### రెండేళ్లలో పూర్తికానున్న నిర్మాణాలు

### ఢిల్లీ తర్వాత సికిందరాబాద్ నుంచే వందేభారత్ రైళ్లు ఎక్కువ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి




సికిందరాబాద్ రైల్వేస్టేషన్‌లో వాస్కో-డా-గామ వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవాల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రైల్వే జిఎం అరుణ్‌కుమార్‌జైన్, ఎంపి అనిల్‌కుమార్, కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), అక్టోబరు 6, ప్రభాత వార్త:** దక్షిణ మధ్య రైల్వేలోని రైల్వే స్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పనకు తెలంగాణ రాష్ట్రం సాక్షంగా నిలుస్తుందని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ఆది వారం దక్షిణ మధ్య ఆధ్వర్యంలో సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సికింద్రాబాద్ నుంచి వాస్కోడా గామాకు వారానికి రెండు రోజుల పాటు వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైల్‌ను జెండా ఊపి ప్రారంభించారు.

ఈ రైల్ తెలంగాణలోని హైదరాబాద్, షాద్ నగర్, జెడ్చెర్ల, మహబూబ్ నగర్, గద్వాల్ మీదుగా ఏపీలోని కర్నూల్‌డోన్, గుంతకల్, గోవా, బల్లారి, హుబ్లీ మీదుగా వెళ్తుంది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 700 కోట్ల వ్యయంతో 2025 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలను అత్యధిక సంఖ్యలో నడుపుతున్న న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ తరువాత సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ 2వ స్థానంలో నిలిచిందన్నారు. గత 10 సంవత్సరాల్లో తెలం గాణలో 346 కిలో మీటర్ల కొత్త లైన్లు ఏర్పాటు చేసి తెలంగాణలో రికార్డు సాధించామన్నారు. అదే విధంగా 1,828 ట్రాక్ కిలో మీటర్ల విద్యుత్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సికింద్రాబాద్ నుంచి ప్రతి బుధ, శుక్రవారాల్లో వాస్కోడా గామ ఎక్స్‌ప్రెస్ రాకపోకలు సాగుతాయన్నారు. అదే విధంగా ప్రతి గురు, శనివారాల్లో వాసస్కోడామ నుంచి సికిందరాబాద్‌కు బయలుదేరుతాయన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు అనిల్‌కమార్ యాదవ్, దక్షిణ మధ్య జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, సికిందరాబాద్ డి.ఆర్.ఎం. భరతేష్‌కుమార్ జైన్, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు అమెరికా గుర్తింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 6:** బతుకమ్మ పండుగను తెలంగాణలోనే కాకుండా విదేశాల్లోనూ తెలుగు ప్రజలు ఘనంగా నిర్వహించుకునే విషయం తెలిసిందే. తెలుగువాళ్లు అధికంగా నివసించే న్యూయార్క్, న్యూజెర్సీ, టెక్సాస్, చికాగో, నార్త్ కరోలినా, కాలిఫోర్నియా, వర్జీనియా, ఒహాయో,చార్లెట్టే రాలేహ్, జార్జియా, ఫ్లోరిడా తదితర అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో భక్తి శ్రద్దలతో ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలోనే తాజాగా అమెరికాలో మన బతుకమ్మ పండుగకు అరుదైన గుర్తింపు లభించింది. అమెరికాలోని కొన్ని ప్రాంతాలు బతుకమ్మ పండుగను అధికారికంగా గుర్తించి... వారోత్సవాలను ప్రకటించాయి. బతుకమ్మ ఉత్సవాల వారాన్ని అధికారికంగా బతుకమ్మ పండుగ వారం, తెలంగాణహెరిటేజ్ వీక్‌గా అమెరకాలోని నార్త్ కరోలినా,జార్జియా, చార్లెట్ నగరం,వర్జీనియా రాష్ట్రాలు ప్రకటించాయి. ఈ మేరకు ఆయా ప్రాంతాల మేయర్,గవర్నర్‌లు అధికార ప్రకటనలు విడుదల చేశారు. కాగా, బతుకమ్మ గుర్తింపు రావడంపై తెలుగు ఎన్నారైలు సంతోషం వ్యక్తం చేశారు.



## ఏపి సిఎం చంద్రబాబునాయుడుతో మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 6:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడితో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,బిజెపి నాయకుడు నల్లారి.కిరణ్‌కుమార్‌రెడ్డి భేటీ అయ్యారు, ఆదివారం హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు నివాసంలో అరగంట పాటు సమావేశం కొనసాగింది. ఇరువురు నేతలిద్దరూ తాజా రాజకీయ పరిణామాల గురించి చర్చించినట్లు సమాచారం. కాగా కొద్ది రోజుల క్రితమే కిరణ్‌కుమార్‌రెడ్డి,కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను కూడా కలిశారు. మరోవైప సిఎం చంద్రబాబు సోమవారం ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. అయితే ప్రస్తుత సిఎంతో మాజీ సిఎం భేటీపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. ఎందుకంటే సిఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో భేటీ కానున్నారు.

## నెలకు సగటున రూ.3,700 కోట్ల రెవెన్యూ

## విద్యుత్ సంస్థల ఖర్చు రూ. 5 వేల కోట్లు

# డిస్కంలకు రూ.3 వేల కోట్ల రుణం

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** ఆర్థిక కష్టాల్లో ఉన్న తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు (డిస్కంలు) 3 వేల కోట్ల రూపాయల మేర రుణం తీసుకుంటున్నాయి. రాష్ట్ర సర్కార్ గ్యారంటీతో దీనికి సంబంధించి ఇప్పటికే డిస్కంలు దశల వారీగా వివిధ ఆర్థిక సంస్థల వద్ద రుణాలు తీసుకోవడం ప్రారంభించాయి. గతంలోనే 3 వేల కోట్ల రూపాయల మేర రుణం తీసుకునేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రతిపానదలను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదానికి గత ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినా అంతగా ఆసక్తి చూపకపోవడంతో అది పెండింగ్‌లో పడింది. అయితే కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3 వేల కోట్ల రూపాయల రుణం తీసుకునేందుకు డిస్కంలు మరోసారి ప్రయత్నం చేశాయి. దీనికి సంబంధించిన ప్రతిపాదనల గూర్చి విద్యుత్ శాఖ అధికారులు రేవంత్‌రెడ్డి సర్కార్ దృష్టికి తీసుకెళ్లడంతో అందుకు సుముఖత వ్యక్తం చేసింది. వెనువెంటనే డిస్కంలు తీసుకునే 3 వేల కోట్ల రూపాయల రుణానికి గ్యారంటీ ఇస్తున్నట్లు ఉత్తర్వులను కూడా గతంలోనే విడుదల చేసింది. కాగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు విద్యుత్ సరఫరా చేసినందుకు గాను బినియోగదారుల నుండి బిల్లుల రూపంలో నెలకు సగటున 2,726 కోట్ల రూపాయల మేర రెవెన్యూ వస్తోంది. వ్యవసాయనికి పూర్తిగాను, ఎస్టీ, ఎస్సీ వర్గాలకు 101 యూనిట్ల వరకూ ఉచితంగా కరెంటు సరఫరా, గృహ లక్ష్మి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో పాటు, ఎత్తిపోతల పథకాలకు వినియోగించే కరెంటు బిల్లులకు కలిపి మొత్తంగా రాయితీ కింద ప్రతీ నెలా తెలంగాణ ప్రభుత్వం సుమారు 1,000 కోట్ల రూపాయలను మంజూరు చేస్తోంది. దీంతో కలిపి విద్యుత్ పంపిణీ సంస్థలకు నికరంగా నెలకు సమకూరే రెవెన్యూ ఇంచుమించు 3,726 కోట్ల రూపాయలు వరకూ సమకూరుతోంది. మరోపక్క విద్యుత్ సరఫరా నిమిత్తం విద్యుత్ పంపిణీ సంస్థలు అవసరమైన కరెంటును బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో నెలకు 3,805 కోట్ల రూపాయలను విద్యుత్ పంపిణీ సంస్థలు సంబంధిత సంస్థలకు చెల్లించాల్సి వస్తోంది. అంతేకాకుండా పాత బకాయిలకు నెల వారీగా కిస్తీల కింద 558 కోట్ల రూపాయలు, వడ్డీలకు మరో 246 కోట్ల రూపాయలు, ఉద్యోగుల వేతనాలకు ఇంకో 461 కోట్ల రూపాయలు చొప్పున మొత్తం దాదాపు 5,075 కోట్ల రూపాయల వరకూ అవసరం ఉంటోంది. ఈ నేపథ్యంలో వస్తున్న ఆదాయానికి, చేస్తున్న వ్యయానికి మధ్య పొంతన లేకపోవడంతో ప్రతీ నెలా దాదాపు 1,390 కోట్ల రూపాయల మేర లోటు ఏర్పడుతోంది. దీంతో రుణాలు తీసుకురావడం వాటిని పాత బకాయిలు తదితర వాటికి చెల్లించడం, వాటిని తీర్చడానికి మళ్లీ అప్పులు తీసుకురావడం డిస్కం లకు సర్వసాధారణమైంది.

## ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్‌ఖుద్స్‌ఫోర్స్ చీఫ్ హతం



**టెహ్రాన్, అక్టోబరు 6:** ఇరాన్ తరపున విదేశాల్లో ఆపరేషన్లను నిర్వ హించేఐఆర్‌జిసి ఖుద్స్ ఫోర్స్‌కు భారీ షాక్ తగిలిందని ప్రచారం. ఆదళం చీఫ్ ఇస్మాయిలీ ఖానీ ఇటీవల బీరుట్‌పై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు చేసిన దాడిలో మృతిచెందినట్లు ఇరాన్ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. అదే నిజమైతేఇరాన్‌కు పెద్ద షాక్ అని చెప్పాలి. ఐడిఎఫ్ దాడుల సందర్భంగా హెజ్‌బొల్లాకు సాయం చేసేందుకు గతవారం ఖుద్స్ ఫోర్స్ కమాండర్ బీరూట్‌కు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ ఫైటర్ జెట్లు చేసిన దాడిలో ఆతడు చనిపోయాడని ఐఆర్‌జిసి వర్గాలు వెల్లడించినట్లు అమెరికా వార్తాపత్రిక కథనం వెల్లడించింది. ఇరాన్‌కు చెందిన తమ కమాండర్‌తోసంబంధాలు కట్‌కావడంతో ఐఆర్‌జిసి దళంలో తీవ్ర ఆందోలన నెలకొన్నది. 2020లో అమెరికా దళాలు నాటి ఐఆర్‌జిసి ఖుద్స్‌ఫోర్స్ చీఫ్ ఖాసి సులేమానీపై డ్రోన్‌దాడిచేసి చంపడంతో ఆయన స్థానంలో ఇస్మాయిలీ బాధ్యతలుచేపట్టారు. నస్రల్లా మరణం తర్వాత టెహ్రాన్‌లోని హెజ్‌బొలత్లా కార్యాలయానికి కూడా వెళ్లారు. ఇటీవల హెజబొల్లా నూతన చీఫ్‌గా భావిస్తున్న హాషీమ్ సఫద్దీన్‌తో ఇస్మాయిలీ భేటీ అయ్యారు. అదే సమయంలో ఇజ్రాయెల్ దాడిచేసినట్లు చెపుతున్నారు. ఇరాన్‌సుప్రీంలీడర్ అయతుల్లా ఖమేనికి రైట్‌హ్యాండ్‌గా ఇస్మాయిలీ వ్యవహరించారు. గత వారం ఏప్రిల్‌లో ఇజ్రాయెల్‌పై జరిగిన క్షిపణి దాడుల్లో ఐఆర్‌జిసి చీఫ్‌ప్రమేయం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఖమేనీ తరపున హమాస్, హౌతీలు, హెజ్‌బొల్లా ఇరాక్‌లోని మిలిటెంట్ సంస్థలతో సంబంధాలునెరపేది కూడా ఆయనే. ఇస్మాయిలీపై దాడితో అక్టోబరు ఒకటినాటి క్షిపణి దాడులకు ఇజ్రాయెల్‌ప్రతీకారంతీర్చుకొన్నట్లవుతుంది.

# హిజ్‌బొల్లాను పేజర్ బాంబులతో ఇజ్రాయెల్ ఎలా దెబ్బ తీసిందంటే..?

### పేజర్లను తయారుచేసిన తైవాన్ కంపెనీ అధికారిని బుట్టలో వేసుకుని, వాటిలో బాంబులు అమర్చి..

### మొస్సాద్ డెడ్లీ ఆపరేషన్‌పై వాషింగ్టన్ మ్యాగజైన్ సంచలన కథనం

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** తమపై వరుసగా దాడులు చేస్తున్న హిజ్‌బుల్లా ఉగ్రవాద సంస్థపై పేజర్ బాంబుతో విరుచుకుపడ్డ ఇజ్రాయిల్ వ్యూహాలు ప్రప ంచ దేశాలను నివ్వెరపరచగా దీనిపై అమెరికాలో పేరెన్నిక గల వాషింగ్‌టన్ మ్యాగజైన్ సంచలన కథనాన్ని ప్రచురించింది. లెబనాన్‌లోని హిజ్‌బుల్లా స్థావరాలపై ఇజ్రాయిల్ ప్రస్తుతం వైమానిక దాడులు చేస్తూ బంకర్ బస్టర్ బాంబులతో విరుచుకు పడుతుండడం తెలిసిందే. అయితే అంతకు ముందే పేజర్ బాంబులతో ఇజ్రాయిల్ హి జ్‌బుల్లాపై దాడులకు శ్రీకారం చుట్టింది. ఇజ్రాయిల్ చేబట్టిన పేజర్ బాంబుల వల్ల 30 మంది వరకు చనిపోగా మూడు వేల మంది వరకు గాయపడ్డారు. ఇందులో అనేక మంది కంటి చూపు కోల్పోయారు. ఇజ్రాయిల్ గూఢాచార సంస్థ మొస్సాద్ చేబట్టిన ఈ డెడ్లీ ఆపరేషన్ ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల నిఘా విభాగాలను షా క్‌కు గురిచేశాయి. ఈ దాడి ఎలా జరిగిందనే దానిపై వాషింగ్‌టన్‌లో వెలువడ్డ కథనం ప్రకారం డబ్ల్యుఎపిఒ అనే కోడ్ మేరకు ఎఆర్924 అనే రకం పేజర్ తయార య్యింది. ఈ రకం పేజర్లను తైవాన్‌కు చెందిన గోల్డ్ అపోటో అనే కంపెనీ తయారు చేసి హిజ్‌బుల్లా ఉగ్రవాదులకు విక్రయించింది. సరిగ్గా ఈ సమయంలోనే ఇజ్రాయి ల్ నిఘా సంస్థ మొస్సాద్ రంగంలో దిగి అపోటో కంపెనీ మార్కెటింగ్ అధికారిని బుట్టలో వేసుకుంది. అతడి సహాయంతోనే హిజ్‌బుల్లాకు అందిన ఐదు వేల పేజర్ల లో చిన్నపాటి బాంబులు వుంచేలా చేసింది. హిజ్‌బుల్లా కోసమే ఇజ్రాయిల్ ముందుగానే వీటిని సదరు మార్కెటింగ్ అధికారి చేత డిజైన్ చేయించిందని వాషింగ్‌టన్ క థనంలో వుంది. వాటర్ ప్రూఫ్ డిజైన్, ఛార్జింగ్ లేకుండా నెలల తరబడి వెండేలా భారీ బ్యాటరీ ఈ పేజర్‌లలలో వుండడం ప్రత్యేకత. ఈ రకం పేజర్ వల్ల ఇజ్రా యిల్ ఇంటెలిజెన్స్ విభాగం నుంచి తప్పించుకోవచ్చని హిజ్‌బుల్లా భావించినా చివరకు భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. సెల్‌ఫోన్లు వాడితే ఇజ్రాయిల్ నిఘా విభా గానికి దొరికిపోతామనే భావనతో హిజ్‌బుల్లా నాయకులు ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ఏకంగా ఐదు వేల పేజర్లను అపోటో కంపెనీ నుంచి కొనుగోలు చేశారు. అయితే అంతకు ముందే ఈ పేజర్లు బాంబులుగా మారాయన్న విషయం వారికి తెలియదు. ఇజ్రాయిల్ గూఢాచార సంస్థ మొస్సాద్ ఈ విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకుం ది. ప్రపంచంలో నాణ్యమైన పేజర్లు తయారు చేసే సంస్థగా అపోటో కంపెనీకి పేరుంది. ఈ నేపథ్యంలోనే ఆ కంపెనీ నుంచి హిజ్‌బుల్లా సంస్థ తమ అవసరాలకు పే జర్లనే ఖరీదు చేసినా అందులో ముందుగానే బ్యాటరీ ప్యాక్‌లో మొస్సాద్ బాంబులు వుంచిన విషయాన్ని తెలుసుకోలేక పోయాయి. ఈ పేజర్లకు రెండు దశల ఎన్‌క్రిప్షన్ ప్రక్రియ వుంటుంది. దీంతో వీటిని వాడే వారు రెండు చేతులతో పట్టుకోవాల్సి వుంటుంది. ఈ దశలో అది పేలితే పేలుడు తీవ్రత ఎక్కువగా వుండి గాయాల తీవ్రత ఎక్కువగా వుంటుంది. ఏఆర్924 రకం పేజర్ అత్యుత్తమైనదని భావించి వాటిని హిజ్‌బుల్లా కొనుగోలు చేసింది. వీటిని మధ్యస్థాయి కమాండర్లు, ఇతర సహాయక సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ పేజర్ బాంబులను పేల్చేందుకు సంబంధించిన ఆపరేషన్‌కు గత సెప్టెంబర్ నెల 12వ తేదీన ఇజ్రాయిల్ ప్రధాని నేతాన్యాహు ఆమోదం తెలపగా 17వ తేదీన అమల య్యింది. ఇజ్రాయెల్ గూఢాచార సంస్థ మొస్సాద్ ఉదయం పది గంటల సమయంలో పేజర్లను యాక్టివేట్ చేసింది. దీంతో పేజర్లన్నీ ఒక్కసారిగా పేలడంతో 30 మంది చనిపోవడం, మూడు వేల మంది గాయపడడం అంతా క్షణాల్లో జరిగిపోయింది. హిజ్‌బుల్లా ఉగ్రవాదుల వద్ద వున్న పేజర్లలో విని యోగంలో వున్నవన్నీ టపాసుల్లా పేలాయి. దీని తరువాత సోలార్ ప్యానెళ్లు, ఎలక్ట్రిక్ డివైజెస్ కూడా వరుసగా పేలాయి. కాగా ఈ పేలుళ్లలో మృతుల సంఖ్య వంద కు పైగానే వుంటారని వాషింగ్‌టన్ కథనంలో వుంది. పేజర్లతో బాంబు దాడుల ఆలోచన 2022లోనే ఇజ్రాయిల్‌కు వచ్చిందని వాషింగ్‌టన్ కథనంలో వుంది. అయి తే తమపై హమాస్ భారీ దాడి తరువాత దీనిని పక్కాగా అమలు చేయాలని నిర్ణయించి, అంతే పగడ్బందీగా అమలు పరిచింది.

వార్త

ఎవరూ తప్పు పట్టనంత ఉత్తమంగా చేసే వరకూ ఆగుదామని, మనిషి భావించి ఉంటే లోకంలో ఏ పనీ అసలు జరిగి ఉండేది కాదు.

-కార్డినల్ న్యూమాన్

# భద్రతకు ముప్పు తెస్తున్న 'పశ్చిమాసియా'


ప్రపంచదేశాల్లో ముఖ్యంగా మధ్యప్రాచ్యదేశాల్లో భౌగోళిక ఉద్రిక్తతలు పెరిగిపోతున్నాయి. బాంబుల మోత, క్షిపణుల దాడులు ఒక్కటేమిటి అన్ని కోణాల నుంచి ఒక దేశంపై మరొకదేశం దాడులకు పాల్పడుతున్నాయి. మరుభూమిని తలపించే విధంగా ఈ దాడులు మరింతగా పెచ్చుమీరిపోయాయి. ఎందుకింత రాద్ధాంతం? ఒకరికి మద్దతుగా మరొకరు. వారికి మద్దతుగా మరికొన్ని దేశాలు ఇలా ఒకరిపై ఒకరు విరుచుకుపడుతున్నారు. ప్రత్యేకించి గత ఏడాది కాలంగా పశ్చిమాసియాలో ఈఉద్రిక్తతలు మరింతగాపెరిగిపోయాయి. ఇప్పుడు గల్ఫ్‌దేశాలకు సైతం ఎగబాకాయి. పాలస్తీనా, లెబనాన్‌లపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతూ హెజ్‌బొల్లాను కోలుకోలేని విధంగా దెబ్బతీసిన సంగతి తెలిసిందే. ఇదే హమాస్, హెజ్‌బొల్లాలకు ముందు నుంచి మద్దతుగా నిలిచిన ఇరాన్ ఇక ఇజ్రాయిల్‌పై కక్ష కట్టింది. ఏకకాలంలో 200కిపైగా క్షిపణులతో విరుచుకుపడి ఇజ్రాయిల్ మూలస్థావరాల్లోకి చొచ్చుకుపోయిన సంగతి తెలిసిందే. మూడోప్రపంచ యుద్ధం తప్పదేమో అన్నట్లుగా ఈ దాడులుసాగాయి. అగ్రరాజ్యాలు పదేపదే పిలుపునిస్తున్నా ఎక్కడా ఏదేశం కూడా తగ్గడంలేదు. ఇజ్రాయిల్ అయితే దాడులు ఆపే ప్రసక్తేలేదని ప్రకటించుకుంది. ఒకరి దేశాధినేతలు మరొకరికి టార్గెట్‌గా మారారంటే ఉద్రిక్తతలు, హింస ఏస్థాయిలోకి వెళ్లిపోయిందో తెలుస్తోంది. ఈ రాద్ధాంతం మొత్తం ఇరాన్ మిలిటరీ అధిపతి ఖాసిం సులైమానీని ఇజ్రాయెల్ మద్దతుతో అమెరికా మట్టుబెట్టినప్పటినుంచి రాజుకుంది. ఇక గాజాపై ఇజ్రాయెల్ దాడులుచేసి వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్రమించుకోవడం, గాజాస్ట్రిప్‌పై నిరంతర దాడులుచేయడం హెజ్‌బొల్లాకు సుతరామూ ఇష్టంలేకుండా పోయింది అందువల్లనే హఠాత్తుగా ఇజ్రాయిల్‌పై దాడిచేసి వందలమందిని హతమార్చింది. రక్షణ రంగంలో ఆరితేరిన ఇజ్రాయెల్ ఇక దాడులు ముమ్మరం చేసి అటు హమాస్, ఇటు హెజ్‌బొల్లా, యెమెన్‌లోని హౌతీలను మట్టుబెట్టేంతవరకూ నిద్రపోమని ప్రతిజ్ఞ చేసింది. అందుకు అనుగుణంగానే దాడులు ముమ్మరం చేస్తూ వచ్చింది. ఎప్పుడైతే హెజ్‌బొల్లా చీఫ్ ఇతర టాప్ కమాండర్లను హతమార్చిందో వారికి అండదండలిస్తూ వచ్చిన ఇరాన్ కన్నెర్రచేసింది. ఇక ఉపేక్షించే వీలులేదని హఠాత్తుగా దాడులు ప్రారంభించింది. అంతేకాకుండా ఐదేళ్లలో ఎక్కడా బయటకురాని ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా ఖమైనీ ఇక ఇజ్రాయెల్‌కు మనుగడ కష్టమేనని కాల్పులు విరమించి దారికి వస్తే సరేసరి లేదంటే దాడులు మరింతగా ముమ్మరం చేస్తామని, అమెరికా మద్దతుతో చెలరేగుతున్నా ఇజ్రాయెల్ అంతం చూస్తామంటూ ప్రకటించారు. అమెరికా మద్దతుతోనే తమ గడ్డపై దాడులకు పూనుకుంటున్నదని ఇది ఎంతమాత్రం ఉపేక్షించబోమని ప్రకటించి అదేస్థాయిలో దాడులు కొనసాగించింది. ప్రస్తుతం ఇరాన్ తాత్కాలిక విరామంలోనే ఉన్నప్పటికీ ఇజ్రాయిల్ మాత్రం తన దాడులు ఆపలేదు. లెబనాన్ దక్షిణభాగంలోకి చొరబడి మరీ దాడులుచేస్తోంది. ఇరువైపులా అపారమైన ప్రాణనష్టం జరుగుతున్నా ఎవ్వరూ దిగిరాని పరిస్థితులు అలుముకున్నాయి. అంతర్జాతీయ సంస్థ ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్‌ను సైతం ఇజ్రాయిల్ తమదేశంలో పర్యటించేందుకు వీలులేదంటూ నిషేధం ప్రకటించింది హెజ్‌బొల్లా దాడులు ఖండించలేదని, తర్వాత కూడా హెజ్‌బొల్లా, ఇరాన్ తీరును ఖండించలేదంటూ ఇజ్రాయెల్ సమితి చీఫ్‌పై వేటువేసిన వైనం ప్రపంచ దేశాలను సైతం విస్మయానికి గురిచేసింది. ఈ దాడులు ప్రతిదాడులమధ్యలో ఇప్పుడు సామాన్యపౌరులు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. శరణార్థులుగా వెళదామనుకుంటున్నా మధ్యలోనే దాడులు జరుగుతాయన్న భయంతో అలాగే కాలం వెళ్లదీస్తున్నారు. ప్రాణనష్టం వివరాలు ఇప్పుడు బయటకు రాకున్నా గాజాస్ట్రిప్‌లో అయితే సుమారు 40వేలమందికిపైగా మృతిచెందినట్లు మానవ హక్కుల నేతలు చెపుతున్నారు. ఇది చాలదన్నట్లుఅమెరికా హౌతీ స్థావరాలపై చేసిన దాడులు మరింత అగ్గిని రాజేసాయి. మొత్తం 15 హౌతీ స్థావరాలపై దాడులుచేసినట్లు ప్రకటించింది. యెమెన్ రాజధాని సనాతోపాటు ఇతరకీలక నగరాల్లో ఈ దాడులు చేసామని లక్ష్యాలు ఛేదించామని అమెరికా చెపుతోంది. ఈక్రమంలో హౌతీలవైపు నుంచి కూడా ఇజ్రాయెల్‌కు ముప్పు పొంచి ఉంది. ఎందుకంటే అమెరికా ముందునుంచీ ఇజ్రాయెల్‌కు మద్దతిస్తున్నందున హౌతీలు, హెజ్‌బొల్లాలు, హమాస్ ఈముగ్గురినీ ఎదుర్కోవడంతోపాటు ప్రధాన దాడులకు దిగిన ఇరాన్‌తో కూడా పోరాడాల్సిన పరిస్థితివచ్చింది. ఈ ఆధిపత్య పోరులో ఈదేశాల పౌరులు భీతిల్లిపోతున్నారు. ప్రాణభయంతోబతుకుతున్నారు. అంతర్జాతీయ సంస్థలు, అగ్రరాజ్యాలు తక్షణమే జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి. ఇరుదేశాధినేతలను సమావేశపరిచి చర్చలు జరపాలి. ఆసియా పరంగాచైనా, భారత్‌లతోపాటు అటు అమెరికా, ఇటు రష్యావంటిదేశాలు ముందుకురావాల్సిందే. రష్యా ముందు నుంచి ఇరాన్‌కు మద్దతిస్తున్న దేశంగానే కొనసాగుతోంది. అందువల్లనే ఇప్పుడు తక్షణజోక్యం అనివార్యం అవుతోంది. ఇరాన్‌లోని చమురు స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ ముందుకువెళితే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలుకూడా చుక్కలనంటుకునే ప్రమాదం ఉంది. అంతేకాకుండామరింతగా విధ్వంసాలకు చోటిచ్చినట్లవుతుంది. పరిస్థితులుచేతులు దాటకముందే అగ్రరాజ్యాలు అటు ఐక్యరాజ్యసమితి, సమితిలోని భద్రతామండలి తక్షణ జోక్యం చేసుకోవాలి. చర్చలపరంగా ముందుకుపోవాలి. అవసరమైతే దౌత్యపరమైన ఆంక్షలు పెంచాలి. ఆర్థిక ఆంక్షలు, అంతర్జాతీయంగా ఈ దాడులకు కారకులైన వారిని కఠిన విధానంలో సమాధాన పరచకపోతే అంతర్జాతీయంగా మూడో ప్రపంచ యుద్ధానికి ప్రపంచదేశాలు సన్నద్ధం కావాల్సిన దారుణ పరిస్థితులు నెలకొంటాయని చెప్పకతప్పదు.

ఆలోచన వికసించే పుష్పం వంటిదైతే ఆలాపన దాని అంకురం, ఆచరణ ఫలం.



ఎమర్సన్

అవమానించేవాడు ఇసుకపై రాతలాగా వెంటనే దాన్ని విస్మరిస్తాడు. అవమానానికి గురైనవాడు ఇత్తడిపై చెక్కిన రాతలాగా ఎన్నటికీ మరిచిపోలేడు.



ఆస్కార్‌వైల్డ్

# భూ పరిరక్షణకు 'ల్యాండ్ రికార్డు'లే ముఖ్యం

**భూముల విషయాలలో రకరకాల విధాన మార్పులతో ఏ భూమి ఎవరిదో, తమకు సర్వహక్కులు ఉన్నా ఎందుకు చెందకుండా పోతున్నదో అని గ్రామస్థులు తికమక పడుతున్నారు. ఈ అయోమయ పరిస్థితుల నుంచి ఎవరి హక్కులు వారికి కల్పించినప్పుడే, ఉన్న హక్కులను తొలగిం చకుండా ఉన్నప్పుడే, ఆక్రమణదారులను, అడ్డగోలుగా భూముల మీద కన్నువేసి పెద్ద వారి ప్రాపకంతో అనుభవిస్తున్న మోసకారులను నిజమైన పట్టాదారులకు, భూములను హక్కు రీత్యా సాగుచేస్తున్న వారికి సంతృప్తి కలుగుతుంది. గ్రామస్థాయిలో రికార్డులు సక్రమంగా ఉన్నప్పుడే జిల్లాస్థాయి లోని రికార్డులుగా కూడా ఉంటాయి. కొనుగోలు, అమ్మకాలు భూముల విషయంలో సక్రమ పద్ధతిలో జరుగుతాయి.**



రావులపాటి సీతారాంరావు

రెండు తెలుగు రాష్ట్రాలలో ఈ మధ్యకాలంలో భూములకు సంబంధించిన గొడవలు ప్రత్యేకంగా హక్కుదారుల గురించి, పట్టాదారుల గురించి, వారికి సంబంధించిన రికార్డుల గురించి అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో లాండ్ టైట్లింగ్ యాక్ట్ వివాదాస్పదంగా మారింది. కొత్త ప్రభుత్వం ఆ యాక్ట్‌ను తొలగించడానికి సన్నద్ధమై ఉంది. తెలంగాణలో కూడా కెసిఆర్ తన ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి ఇబ్బందుల్లో పడింది. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లోనూ అంతకుమునుపురెండు రాష్ట్రాలకు సంబంధించిన భూ వివరాలు పెద్దగా వివాదాస్పదం కాలేదు. అప్పుడు భూ వివరాలకు, లెక్కలకూ, రికార్డులకు సంబంధించిన గ్రామకరణం, పట్వారి వ్యవస్థలు, బ్రిటిష్‌వారి కాలంలో కూడా ఉండటం చేత ప్రజలు పెద్దగా బయటకు వచ్చి భూ వివాదాలను అందరి దృష్టికి తేవడం జరిగిన దాఖలాలు లేవు. బహుశా మీడియా గ్రామాలలో చొచ్చుకొనిపోయి ఇలాంటి విషయాలు రవాణా సౌకర్యాలు లాంటివి లేకపోవడం వల్లనో, మరే కారణం చేతనో బహిర్గతం చేయలేదు. అదేవిధంగా వ్యవస్థలను ప్రశ్నించే సాహసం కూడా అప్పటికాలం వారు చేసి ఉండకపోవచ్చు. గ్రామ పట్వారి, కరణం, పోలీసు పటేల్, మాల్‌పటేల్ వ్యవస్థలు ముఖ్యంగా తెలంగాణా ప్రాంతాలలో ఒక ప్రత్యేకతను సంతరించుకొని రెవెన్యూ, పోలీసు శాఖలకు గ్రామాలలో చెవులూ -కండ్లుగా పనిచేసేవి. కాలక్రమేణా ఆ వ్యవస్థల్లోని లోపాలు బయటకు రావడంతో కాలగర్భంలో అవి కలిసిపోయాయి. ఎన్.టి.ఆర్ ప్రభుత్వంలో వాటి మీద వేటు వేయడం జరిగిందని బహుళ ప్రచారం జరిగినా, గ్రామాల్లో చాలా మంది ఉద్యోగాల్లాంటివి కోల్పోయినా, కాలం చెల్లినా, చెల్లకపోయినా కొన్ని వ్యవస్థలు కనుమరుగుకావడం సహజం. కాలం అలాంటి మార్పులు తెస్తుంది. కొందరు తప్పుపట్టినా ప్రయోజనం లేదు. కానీ ఆ వ్యవస్థలకు బదులుగా మరో ప్రత్యామ్నాయ వ్యవస్థలు పటిష్టంగా ఏర్పాటు చేసుకోకపోవటం వల్లనే భూ విషయాలలో ఇలాంటి అవకతవకలూ, విమర్శలూ, కష్టాలూ, గ్రామసీమల్లోనే కాదు పట్టణ ప్రాంతాల్లో కూడా వెలుగుచూస్తున్నాయి. కొత్తగా రెండు రాష్ట్రాలలో ఏర్పడిన ప్రభుత్వాలు భూములకు సంబంధించిన విషయాలలో పటిష్టమైన నిర్ణయాలు తీసుకొని శాశ్వత రికార్డులు, పొరపొచ్చాలు లేకుండా ఏర్పాటు చేయా



లనే దృఢసంకల్పంతో సన్నాహాలు ఈ మధ్యనే చేస్తున్నాయి. తెలంగాణలో 'ధరణి'కి సంబంధించిన అవకతవకలను తొలగించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నట్లుగా చెపుతున్నది. అందుకోసమే ఒక కమిటీని కోదండ రెడ్డి నాయకత్వంలో సునిల్‌కుమార్ (పూర్వ చీఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్) రేమండ్ పీటర్ (ఐఎయస్ రిటైర్డ్) వారిని మరికొంత మంది సభ్యులతో ఏర్పాటు చేసింది. ధరణి అన్నది తీసేసి భూమాతపేరు పెట్టమని ఆ కమిటీ సలహా ఇచ్చింది. రికార్డు ఆఫ్ రైట్స్ (పట్టాదారు పాస్‌బుక్ 2020 యాక్ట్)ను తొలగించమని కూడా రికమెండ్ చేసింది. కొత్త చట్టం కోసం ఒక ఫ్రేమ్ వర్క్‌ను తయారు చేసి రైతుల హక్కులను కాపాడే విధంగా కొన్ని మార్పులు చేసింది. ధరణికి సంబంధించిన చట్టంలో ఎన్ని అనుకూలమైన అంశాలు ఉన్నా ఫిర్యాదులను స్వీకరించి అవసరమైతే మార్పులు చేయడానికి వీలు కల్పించలేదని ఫిర్యాదుల పరిష్కారానికి ఫీజు కూడా రైతులు చెల్లించాల్సిన స్థితి ఉండటం సరియైనది కాదన్న విమర్శల నేపథ్యంలో ఈ కమిటీ ల్యాండ్ గవర్నెన్స్, లీగల్ సపోర్ట్‌సెల్ ఉండాలని ప్రతిపాదించింది. ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు స్వీకరించే విధానాన్ని (ఫీజు లేకుండా) ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. గ్రామాల్లో ఉండే యువకుల సర్వీసులను ల్యాండ్ రికార్డు, లాండ్ సమస్యలను స్వయంగా వెరిఫై చేసుకోటానికి వినియోగించుకోవచ్చు అన్న రికమండేషన్ చేసింది. గ్రామస్థాయిలో రెవెన్యూ పాలన లేకపోవడంతో కోదండరెడ్డి కమిటీ గ్రామలలోని వ్యక్తులను భూములకు సంబంధించిన విషయాలలో తీసుకోవాల్సిన చర్యల విషయంలో వినియోగించుకోవచ్చన్న సూచన కూడా చేయడం గమనార్హం. ఎన్ని చెప్పినా క్షేత్రస్థాయిలో రైతులూ, భూములున్నవారు సంతృప్తిపడే పాలన సాగిస్తేనే, ఆహారధాన్యాల ఉత్పత్తి, ఇబ్బందులులేని విధంగా సంతృప్తికరంగా జరుగుతుంది. భూముల విషయాలలో రకరకాల విధాన మార్పులతో ఏ భూమి ఎవరిదో, తమకు సర్వహక్కులు ఉన్నా ఎందుకు చెందకుండా పోతున్నదో అని గ్రామస్థులు తికమక పడుతున్నారు. ఈ అయోమయ పరిస్థితుల నుంచి ఎవరి హక్కులు వారికి కల్పించినప్పుడే, ఉన్న హక్కులను తొలగించకుండా ఉన్నప్పుడే, ఆక్రమణదారులను, అడ్డగోలుగా భూముల మీద కన్నువేసి పెద్ద వారి ప్రాపకంతో అనుభవిస్తున్న మోసకారులను నిజమైన పట్టాదారులకు, భూములను హక్కు రీత్యా సాగుచేస్తున్న వారికి సంతృప్తి కలుగుతుంది. గ్రామస్థాయిలో రికార్డులు సక్రమంగా ఉన్నప్పుడే జిల్లాస్థాయిలోని రికార్డులుగా కూడా ఉంటాయి. కొనుగోలు, అమ్మకాలు భూముల విషయంలో సక్రమ పద్ధతిలో జరుగుతాయి. భూ రిజిస్ట్రేషన్లు తప్పులు లేకుండా ఉంటాయి. పూర్వకాలంలో గ్రామంలో పర్మినెంటు రికార్డుగా తెలంగాణలో ఖాస్రాపహాణీ ఉండేది. అది గ్రామస్థులకు నమ్మదగిన రికార్డుగా ఏళ్ల తరబడి ఉన్న విషయం అప్పటి గ్రామస్థులు చెప్పటంలో అతిశయోక్తి లేనేలేదు. మోసగించటం ఆనాటి కాలం వారికి లేకపోవటం వల్ల రికార్డులలో మోసం ఉండకపోయేది. ●

# గంజాయి మత్తులో చిత్తవుతున్న యువత!

మోటె చిరంజీవి

గంజాయి మత్తుకు పల్లె యువత చిత్తు అవుతోంది. పట్టణ, మండల సరిహద్దు గ్రామాలతోపాటు గ్రామాల్లోని శివారు ప్రాంతాలు, పడావుపడిన భూముల్లో, పాడుపడ్డ బావులసమీపాల్లో చెరువు గట్టులవద్ద అడ్డాలుగామార్చుకుని గంజాయి, బోనోఫిక్స్ ఇతర మత్తు పదార్థాలను సేవిస్తున్నారు మత్తు ప్రేమికులు. వాట్సాప్‌లో ప్రత్యేక గ్రూపులు క్రియేట్ చేసుకొని సమాచారాన్ని చేరవేసుకుంటున్నారు. చదువుకున్న, ఉద్యోగంచేస్తున్న యువకులే లక్ష్యంగా దందా చేస్తున్నారు. ముందు ఉచితంగా అలవాటు చేసి ఆ రొంపలోకి దింపుతున్నారు. గంజాయి ఆశచూపి విద్యార్థులు, యువతీ యువకులు లక్ష్యంగా వలవేస్తున్నారు. ముందుగా కళాశాలల్లో ఇద్దరు ముగ్గురు యువకులకు ఉచితంగా అలవాటుచేసి, బానిసలుగా మార్చి, మిగతా వారికి వీరితో సరఫరా చేయిస్తున్నట్లు సమాచారం. పట్టణాల్లో పోలీసుల నిఘా అధికంగా ఉండటం వల్ల పచ్చని పల్లె వైపు పరుగులు తీస్తున్నారు. తల్లిదండ్రులు బయటకు చెప్పుకోలేక కుమిలిపోతున్న సంఘటనలు కనపడుతున్నాయి. పాఠశాల, కళాశాలల్లో ఇది ఎక్కువైంది. మత్తులో యువకులు ఓవర్‌స్పీడ్‌తో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కూడా కోల్పోవడం జరుగుతుంది. చిన్నతనంలోనే కుటుంబానికి శోకాన్నిమిగులుస్తున్నారు. గంజాయి మాఫియా ఇంటర్, డిగ్రీ, బి.టెక్, పి.జి విద్యార్థులే లక్ష్యంగా కొన్ని గ్రామాలను, గ్రామ శివారులో ఉన్న గుట్టలను, అడ్డాగా చేసుకొని వ్యాపారానికి దిగారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువకులే మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులు పోలీసులకు నిత్యం ఏదో ఒకచోట పట్టుబడుతున్నారు. ఈ విధంగా పట్టుబడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. సిగరెట్‌లోని తంబాకును దులిపేసి దాని స్థానంలో గంజాయిని నింపుకొని దమ్ములాగిస్తూ హుక్కా తరహాలో యువకులకు అలవాటు చేసుకున్నారు. మత్తుకు అలవాటు పడిపోయిన యువకులు నేరాలకు అలవాటుపడిపోతున్నారు. గంజాయి మత్తుకు పల్లె యువత చిత్తుఅవుతోంది. యువత లక్ష్యాన్ని మరిచి మత్తులో సులువుగా సంపాదించేందుకు మత్తు పదార్థాల వ్యక్తులుగా మారుతున్నారు. సరదాగా ప్రారంభమైన అలవాటుగా మారి అనేక నేరాలకు తెగబడుతున్నారు. ఇటీవల జరుగుతున్న చాలా నేరాలకు ఈ మధ్య ప్రధాన కారణం. దీంతోనే యువత గొడవలు, కొట్లాటలకు ఎగపడుతున్నారు. పాన్‌షాపులు, హోటళ్లు, ఐస్‌క్రీమ్ షాప్‌లు, సోడబండ్లు, ఆటో అడ్డాల వద్ద గంజాయి విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నాయనేది నిర్వివాదాంశం. సిగరెట్, పాన్ మసాలా, చాక్లెట్ వంటి వివిధ రూపాల్లో లభిస్తుందని యువత మత్తులో బానిసలుగా మారడమే కాకుండా ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. పేదవాళ్లు, కార్మికుల సంగతి పక్కన పెడితే రిసార్టులు, ఫామ్‌హౌస్‌లు, క్లబ్బులలో కూడా గంజాయి వినియోగం సాగుతుందని వినికిడి. గంజాయి మెదడుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఎక్కువ మోతాదులో తీసుకుంటే మెదడు సరిగ్గా పని చేయడం మానేస్తుంది. అతిగా గంజాయి తీసుకున్న వారు దృష్టిని కోల్పోవడం ప్రారంభమవుతుంది. అలాగే రక్తపోటు కూడా పెరుగుతుంది. దీంతో గుండెపోటు వచ్చే ప్రమాదాలు కూడా ఉన్నాయంటున్నారు వైద్యనిపుణులు. కళ్లుఎర్రగా కనిపించడం ప్రారంభిస్తాయి. శ్వాసకోశ సమస్యలు పెరిగేప్రమాదం కూడా ఉంది. ఒకరితో ఒకరు స్నేహం చేస్తూ గంజాయి వ్యసనాన్ని అంటురోగంగా చేసుకుంటూ మత్తే ప్రపంచంగా యువత గంజాయికి బానిసౌవుతుంది. బానిసలుగా మారిన యువకుల శరీరాకృతి సైతం మారిపోయి మానసిక రోగులుగా విచిత్రంగా వ్యవహరిస్తున్నారు. తొలి దశలో గుర్తించలేని తల్లిదండ్రులు ఆలస్యంగా తెలుసుకొని తమ పిల్లలకు కౌన్సిలింగ్‌లు ఇప్పిస్తూ మామూలుస్థితికి తీసుకొచ్చేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. యువత పక్కదారిపడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులున్నాయి. పిల్లల తల్లిదండ్రులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి. కాలేజీలకు వెళ్తున్నారాలేదా, ఎవరితో తిరుగుతున్నారు. ఏం చేస్తున్నారు అనే అంశాలపై దృష్టిసారించాలి. లేదంటే పిల్లల భవిష్యత్తు పాడైపోతుందని వైద్యులు పేర్కొంటున్నారు. పిల్లలప్రవర్తనలో ఏమాత్రంతేడా కనిపించినా తల్లిదండ్రులు అప్రమత్తం కావాలి. మత్తుపదార్థాల వినియోగం దేశభవిష్యత్తుకే పెను సవాల్‌విసురుతున్న నేపథ్యంలో గంజాయి స్మగ్లర్లపై, విక్రయదారులపై, వినియోగదారులపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాలి. ●

# ప్రజావాక్కు



## దర్యాప్తునకు కాల పరిమితి ఉందా?

తిరుమల లడ్డులోకల్తీ నెయ్యికలిసిన ఆరోపణలపై సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి చేత దర్యాప్తు చేయించాలని వైవీ సుబ్బారెడ్డిగారు సుప్రీంకోర్టుకి వెళ్లారు. ఇప్పుడు ఆయన విజ్ఞప్తిని కాదని సుప్రీంకోర్టు వేరే సిట్ బృందాన్ని నియమించింది. అంటే సుబ్బారెడ్డి అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చినట్లే. అయితే ఈ దర్యాప్తుకి కాల పరిమితి లేదు? సి.బి.ఐ పర్యవేక్షణ అంటే ఎప్పటికి ముగుస్తుందో ఎవరికీ తెలియదు. రెండవది కోర్టులను రాజకీయవేదికలను చేయవద్దని న్యాయమూర్తి వ్యాఖ్యానం. అసలు ఈమధ్యకాలంలో కొంత మంది న్యాయమూర్తుల వ్యాఖ్యానాల్లోనే రాజకీయ రంగు, రుచి, వాసన చోటు చేసుకుంటున్నాయి. ఇది గొంగలో తింటూ వెంట్రుకలు ఏరుకుంటున్న చందమే.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## సుప్రీం నిర్ణయం హర్షణీయం

ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ఆరాధించే ప్రసిద్ధ హిందూ ధార్మిక క్షేత్రం తిరుమల శ్రీవారిదేవస్థానంలో ఇటీవల కాలంలో జరుగుతున్న వివిధ పరిణామాలను దేశ సర్వోన్నత న్యాయస్థానం నిశితంగా పరిశీలిస్తోంది. స్వామివారికి సమర్పణ చేసే నైవేద్యాలలో అలాగే భక్తులకు ప్రసాదంగా ఇచ్చే లడ్డు తయారీలో జంతు అవశేషాలతో కూడిన కల్తీ నెయ్యి వాడుతున్నారన్న ఆరోపణలు వ్యాప్తిలోకి రావడం ద్వారా కోట్లాది మంది భక్తులమనోభావాలను ప్రభావితం చేయడంతో పాటు రాజకీయంగా పరస్పరఆరోపణలతో కేసు సుప్రీం కోర్టు చేరింది. ఈ క్రమంలో కల్తీ వివాదంపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సిబిఐ డైరెక్టర్ ప్రవీణ్‌సూద్ పర్యవేక్షణలో ఐదుగురు కేంద్ర, రాష్ట్ర అధికారులతో కూడిన స్వతంత్ర దర్యాప్తు బృందం ద్వారా పూర్తిస్థాయి విచారణ చేసి నివేదికను అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## విస్తరిస్తున్న కల్తీ ఆహారం

కొన్ని హోటల్స్‌లోని వాళ్లు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాల కోసం నాసిరకం సరుకులను వినియోగిస్తున్నారు. పసుపు, కారంలో హానికర కృత్రిమ రంగులను కలుపుతున్నారు. రోజులతరబడి ఫ్రిజ్‌ల్లో నిల్వఉంచినమాంసాహారాన్ని వినియోగదారులు అడిగిన వెంటనే వేడి చేసి వడ్డిస్తున్నారు. దాంతోప్రజలుఅనారోగ్యంపాలవుతున్నారు.

-ఎం.రాగిణిరెడ్డి, కామారెడ్డి

## జైళ్లలో కుల సంకెళ్లు సిగ్గుచేటు

దేశంలోని జైళ్లలో కులవివక్ష కొనసాగడం దౌర్భాగ్యం. ఖైదీలకు కులాల వారీగా పనుల అప్పగింత, వసతి ఏర్పాటు నేటికీ అధికారికంగా కొనసాగుతుందని తెలిసినప్పుడు నవ్వాలో, ఏడవాలోతెలియనిస్థితి. పౌరులంతా సమానమేనంటూ రాజ్యాంగం రాసుకొని దశాబ్దాలైనా ఈ విషసంస్కృతి ప్రభుత్వ ఆధ్వర్యంలోనేనడిచిపోవడం, సభ్యసమాజం దృష్టిసోకకపోవడం అనారోగ్యకరమైనవింత. నేడు సుప్రీంకోర్టు అన్నిరాష్ట్రాలకూ, కేంద్రానికి ఈ విపరీత పోకడ కొనసాగరాదని, అందుకు అవసరమైన మార్పుల్ని జైలు మాన్యువల్స్‌లో ప్రవేశపెట్టాలని తాఖీదు నివ్వడం అభినందనీయం. జైలు గోడల మధ్య జరిగే కుల వివక్ష దృష్టికి వస్తే, దాన్ని విచారణకు అర్హమైన కేసుగా పరిగణించాలని కోర్టులకు, అధికారయంత్రాంగానికి సూచించడం మంచి పరిణామం. సమాజం కులరహితంగానో, అన్ని కులాల్ని సమానంగా చూసే స్థితికి చేరడంగానో అయ్యేందుకు చాలా దూరం, కాలం పడుతుంది. అంత బలమైన వ్యవస్థను మార్చడానికి ఎన్నో మార్పులు సంస్కరణలు కావాలి.

- డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం, విజయనగరం

## ఎంపిల చొరవ అభినందనీయం

రాష్ట్రంలో వివిధ రైల్వే ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయడానికి రాష్ట్ర పార్లమెంట్ సభ్యులు దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్‌తో జరిగిన సమావేశంలో గట్టిగా కోరడం, అందుకు ఆయన సానుకూలంగా స్పందించడం సంతోషదాయకం. అలాగే విజయవాడ నగరానికి బుడమేరు వరద తాకిడికి కూడా రైల్వే వారు చేపట్టిన అనేక నిర్మాణాలు కారణం అనిచెప్పాలి. ఇప్పుడు రాయనపాడు, గుణదల రైల్వేస్టేషన్లను అభివృద్ధిచేయటం తో సమస్య మరింత జటిలం కానుంది

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## పశువుల ఆకలితీర్చే పథకం

వీధిశునకాల ఆకలి, దప్పికలను తీర్చే దిశగా బృహత్ బెంగళూరు మహానగర పాలికే నగరంలో పాలికె ఆహార పథకానికి శ్రీకారం చుట్టారు. పాలికె పశుసంవర్ధక విభాగంలో భాగంగా పెరుగన్నం, రొట్టెముక్కలు, బిస్కెట్లు మంచినీరు అవసరమైన ప్రాంతాల్లో గ్రామసింహాలకు అందించే విధంగా పాలికె ప్రణాళికలు రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. ఆకలి బాధతో మనుషులపై దాడికి కుక్కలు ఏమాత్రం వెనుకాడడం లేదు. దీంతో ఇతరజీవాలు, పక్షులు కూడా లబ్ధిపొందుతాయి.

-ఆర్ వెంకటేష్ చరన్, బెంగళూరు

# సాంకేతికతే మహిళల పట్ల శాపమవుతోందా?



డాక్టర్ నీలం సంపత్

నిన్నటికి నిన్న సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన బెంగుళూర్ నగరంలో ఓ ఫ్యాషన్ ఫ్యాక్టరీలో తనతో పాటు ఉద్యోగం చేస్తూ, తనతో సహజీవనం చేస్తున్న తోటి ఉద్యోగినిని మరొకరితో సన్నిహితంగా ఉంటుందన్న అనుమానంతో 59 ముక్కలుగా నరికి రిఫ్రిజిరేటర్‌లో దాచిపెట్టిన వైనం సభ్య సమాజాన్ని భయంతో ఉలిక్కిపడేలా చేసింది. ఈ తరహా అత్యంత భయంకరమైన, అతి హేయమైన ఘటనలు గత కొన్నిసంవత్సరాలుగా మనదేశంలోని వివిధ నగరాలల్లో మళ్లీమళ్లీ జరుగుతున్న వైనం బహిరంగ రహస్యమే. ఢిల్లీ నగరంలో శ్రద్ధా వాకర్, ఆఫ్తాబ్‌ల నాలుగేళ్ల సహజీవనం వారికి నిండు నూరేళ్ల పాటు కలిసి జీవించే అవకాశాన్నివ్వకపోగా వారి బంధాన్నిశాశ్వతం చేసుకుందామని కోరినందుకే ఆమె 35 ముక్కలుగా నరకబడింది. అది మరిచిపోక ముందే ముంబాయి నగరంలో మరో ప్రియుడు తనతో సహజీవనం చేస్తున్న ప్రియురాలిని 20 ముక్కలుగా నరికి కుక్కర్‌లో ఉడికించి ముంబాయి నగరంలోని వివిధ ప్రాంతాలలో వెదజల్లాడు. తెలంగాణ రాష్ట్రంలో ఓ వివాహితయైన భక్తురాలు గుడి పూజారితో ప్రేమాయణం నడిపి పెళ్లి చేసుకుందామని ప్రతిపాదన చేసినందుకే అత్యంత కిరాతకంగా హత్య చేయబడి మ్యాన్‌హోల్‌లో సమాధి చేయబడింది. హైదరాబాద్ నగరంలోనే ముగ్గురి మధ్య జరిగిన ట్రయాంగిల్ లవ్‌స్టోరీలో తన స్నేహితుడు తన ప్రియురాలితో చనువుగా వుంటున్నాడనే అక్కసుతో తన స్నేహితుని హత్యచేసి ఆయన గుండెను వేరుచేసి దానినివాట్సాప్ ద్వారా తన ప్రియురాలికి పంపిన వైనం గుండెల్ని జలదరింప జేసింది. ఇలా ప్రేమలు, సహజీవనాలు మనుషులను మానవీయ విలువలు గల మనుషులుగా తీర్చిదిద్దకుండా వారిని మృగాలుగా మారుస్తూ మనుషులే సాటి మనుషులను జంతువుల కన్నా హీనంగా కత్తికో కండగా నరుకుతున్న వైనం తలపండిన సైకాలజిస్టులకే వెన్నులో చలి పుట్టిస్తోంది. వివిధ కారణాలతో పోలీసు స్టేషన్ల గడపదొక్కిన అత్యంత భయంకరమైన హత్యలతో పాటు పోలీసుశాఖ మిస్సింగ్ కేసులుగా నమోదు చేసిన హత్యలు మరెన్నో ఊహిస్తేనే ఒళ్లు జలదరిస్తోంది. ఈ నేపథ్యంలో దేశంలో మహిళలకు లివింగ్ రిలేషన్‌షిప్ భావనతో రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కుకు భంగం కలిగిస్తూ వారిని శవాలుగా మారుస్తూ ముక్కలు, ముక్కలుగా నరకబడేలా చేస్తున్న వైనాన్ని చట్టాలు, ప్రభుత్వాలు సంఘటనలు జరిగిన తర్వాత పోస్ట్ మార్టమ్ రిపోర్ట్‌తో పొద్దుగడుపుతున్నాయని మహిళా హక్కుల కార్యకర్తలు, బుద్ధిజీవులనుకుంటున్నారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై దేశంలో స్త్రీలను దేవతలుగా ఆరాధిస్తాం. మన దేశ వివాహ వ్యవస్థ సుదృఢమైనదే కాదు, మొత్తం ప్రపంచానికే ఆదర్శమైందంటూ తమను తాము దైవాంశ సంభూతులుగా అభివర్ణించుకుంటున్న పాలకులు దిక్కులు పిక్కటిల్లేలా ఘోషిస్తున్న వేళ వ్యక్తిగత స్వేచ్ఛ పేరుతో వేల లక్షల సంవత్సరాలుగా స్త్రీపురుషుల దాంపత్యానికి మూలంగా కొనసాగుతున్న భిన్నకులాలు, మతాలకు సంబంధించిన మనదేశ వైవాహిక సంబంధిత ఆచారాలూ, సంప్రదాయాలూ, సామాజిక కట్టుబాట్లపై చీకటి తెరలు కమ్ముకుంటున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచీకరణ ప్రభావంతో ప్రాచ్య, పాశ్చాత్య సంస్కృతుల మోజులో పడి వైవాహిక బంధంతో సంబంధం లేకుండానే వయోజనులైన స్త్రీ, పురుషులు సహజీవనం చేయొచ్చనే వెసులుబాటు వైపు యువతీయువకులు మొగ్గు చూపుతున్నారు. దీనికి కారణం ఉన్నత చదువులతో పాటు ఉద్యోగాల లభ్యత, తద్వారా సమకూరుతున్న ఆర్థిక స్వావలంబనల ఫలితంగా తల్లిదండ్రుల తోడ్పాటు లేకుండా



నే తమ కాళ్లపై తాము నిలబడి స్వతంత్రంగానే జీవనాన్ని గడపవచ్చనే ధీమా కూడా ఓ కారణం కావచ్చనే సామాజిక వేత్తల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది. సినిమా, క్రీడ, రాజకీయ రంగాలతో పాటు సంపన్న వర్గాలకు చెందిన సెలబ్రిటీలలో రోజు, రోజూ లివింగ్ రిలేషన్‌షిప్ కల్చర్ పెచ్చుమీరుతోంది. వైవాహికబంధంతో ఒకవైతే విడాకులు తీసుకోవడానికి కోట్లరూపాయల్లో భరణం చెల్లించాల్సి వస్తుందనే భయమో, లేదా తమ అభిరుచి మారినప్పుడు ఓ సాధారణ ఒప్పందంతో సహజీవన భాగస్వామిని సులభంగా వదిలించుకొని మరొకరితో కొత్త జీవనాన్ని కొనసాగించవచ్చనే కోరికనో కాని కారణమేదైనా వారిలో సహజీవనమే ఫ్యాషన్‌గా మారుతోంది. సెలబ్రిటీల జీవితాలకూ, మామూలు మధ్య తరగతుల వ్యక్తుల జీవితాలకూ మధ్యతేడా తెలియని అనేకమంది పెళ్లి కాని యువతీయువకులే కాకుండా సినిమాలూ, సీరియల్స్‌లో అత్యంతసాధారణంగా కనపడే సహజీవన సంఘటనల చేత ప్రేరేపించబడుతున్న వివాహితుల్లో సైతం కొంతమంది సహజీవన ఊబిలో పడి కిరాతకుల్లాంటి మానవ మృగాల చేతుల్లోబడి ముక్కలు, ముక్కలుగా నరకబడుతున్న వైనంతో ఒళ్లు గగుర్పొడుస్తోంది. ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే సమాజం కూడా ఇష్టంగానో, అయిష్టంగానో కాని దాన్ని ఆదరించి అక్కున చేర్చుకుంటోంది. నాగరికత పరిణామ క్రమంలో ఇదో గొప్పసానుకూల, ప్రగతిశీలసామాజిక మార్పుగా భావిస్తూ చట్టాల సవరణ జరుగుతోంది. వాటికి అనుగుణంగా అంతర్జాతీయ ఒత్తిళ్ల పొత్తిళ్ల నేపథ్యంలో న్యాయస్థానాలు సైతం సదరు సహజీవనాలకు చట్టబద్ధతను ఆపాదించడంతో పాటు వారిసంతానానికి సైతం వారసత్వపు హక్కులను కానుకగా అందిస్తున్నాయి. ఇంటర్నెట్ అనుసంధానంతో పని చేసే కంప్యూటర్లూ, ల్యాప్‌టాప్‌లూ, మొబైల్ ఫోన్ల లాంటి రకరకాల ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల ద్వారా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, షేర్‌చాట్, స్నాప్‌ఛాట్స్ లాంటి సోషల్ మీడియా వేదికలతో పాటు బుల్లితెర ద్వారా ప్రసారమౌతున్న రకరకాల రియాల్టీ షోలూ, లైవ్ షోలూ, డైరెక్ట్‌గా రిలే అవుతున్న అనేక చిత్రాలూ, వీడియోలు మనుషుల్లో స్వతంత్ర దృక్పథంతోపాటు విచ్చలవిడి లైంగిక ప్రవృత్తిని పెంపొందిస్తున్నాయనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. కుటుంబ పెద్దలు, తల్లిదండ్రుల క్రమశిక్షణకు అందనంత దూరంలో పైచదువులకోసమో, బంగారు భవిష్యత్ గురించి కలలుకంటూ నిర్వర్తిస్తున్న ఒంటరి జీవనానికి అలవాటు పడుతూ కుటుంబ గౌరవాన్ని సామాజిక కట్టుబాట్లను లెక్కజేయకుండా తమలో జనించే కోరికలను తృప్తిపరచుకోవడం కోసమే తాము జీవిస్తామనే స్వతంత్ర దృక్పథాన్ని అలవర్చుకుంటుండడం గమనార్హం. ఈ సుందర ప్రపంచ సృష్టికీ, దాని మనుగడకూ, భవిష్యత్‌కు మూలంగా కొనసాగుతున్న వైవాహిక బంధానికి ప్రత్యామ్నాయంగా ఆచరణలోకివస్తున్న సహజీవనంపై సమగ్రచర్చ జరగాల్సిందే. కుటుంబాలకు సంబంధించిన పెద్దల ప్రత్యక్ష పర్యవేక్షణ, నిరంతర నిఘాతో పాటు సామాజిక సర్వేయలెన్స్‌కు ఏ మాత్రం అవకాశమివ్వని లివింగ్ రిలేషన్‌షిప్ మహిళలను కత్తికో కండగా నరుకుతూ సామాజిక విధ్వంసానికి ఊపిరులూదుతున్న నేపథ్యంలో దానికి అనుమతులనువ్వడం ఆమోదయోగ్యం కాదనే సత్యాన్ని గ్రహించాలి. మితిమీరిన మద్యం, మత్తుపదార్థాల వాడకాన్ని కూకటి వేళ్లతో పెకిలించడానికి అవసరమైన చట్టాలను తయారుచేసి, అమలు పరుస్తూ నేరస్తులను న్యాయస్థానాల ముందుంచే బాధ్యతను త్రికరణశుద్ధిగా నిర్వర్తించే పోలీస్‌వ్యవస్థను సృష్టించాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటుతో సత్వరన్యాయ విచారణతో నేరస్తులను శిక్షించడం ద్వారా బాధిత కుటుంబాలకు స్వాంతన చేకూర్చాలి. ఆధునిక సాంకేతికతే వెన్నుదన్నుగా ఇంటర్నెట్ అనుసంధానంతో అశ్లీల వీడియోల వరదలను పారిస్తున్న అన్నిరకాల నెట్ వర్క్‌లను నియంత్రించడానికి ప్రభుత్వమే ఓ శాశ్వత రెగ్యులేటరీ వ్యవస్థను ఏర్పాటుచేయాలి. అశ్లీల వీడియోలను తయారుచేస్తూ సమాజంలో పంపిణీచేస్తున్న వ్యక్తులనూ, వ్యవస్థలనూ పాశ్చాత్య దేశాలలోలాగా కఠినా తికఠినంగా శిక్షించాలి. అన్నింటి కన్నాముందు ఉమ్మడికుటుంబ వ్యవస్థకుఊపిరులూదాలి. తల్లిదండ్రులు తమపిల్లలకు ఉగ్గుపాలతోనే మనుషులు, మనుషులను ప్రేమించే మానవీయవిలువలనురంగరించిపోయాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# గాజా మసీదుపై భారీగా ఇజ్రాయెల్ దాడులు

## 24 మంది మృతి



**జెరూసలేం, అక్టోబరు 6:** హెజ్బుల్లా అంతమే లక్ష్యంగా లెబనాన్‌లో ఇజ్రాయెల్ దళాలు భీకర దాడులు చేస్తున్నాయి. మరోవైపు ఆదివారం తెల్లవారుజామున సెంట్రల్ గాజాలో ఓ మసీదుపై ఇజ్రాయెల్ చేసిన దాడిలో 24 మంది మరణించినట్లుగా పాలస్తీనా వైద్య అధికారులు తెలిపారు. మృతులంతా పురుషులేనని వెల్లడించారు. కాగా డెయిర్ అల్-బలాహ్ పట్టణంలోని అల్-అక్సా అమరవీరుల ఆస్పత్రికి సమీపంలో ఉన్న ఈ మసీదులో నిరాశ్రయులైన ప్రజలు ఉంటున్నారు. ఆదివారం ఉదయం మసీదుపై ఇజ్రాయెల్ వైమానిక దాడి చేయడంతో 24 మందిపౌరులు ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ దాడిపై ఇజ్రాయెల్ ఎటువంటి ప్రకటనా చేయలేదు. ఉత్తర లెబనానాన్‌లోని శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో హమాస్ అధికారి, అతడి కుటుంబ సభ్యులు మరణించారని హమాస్ శనివారం వెల్లడించింది. పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపిన వివరాల ప్రకారం 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌లో సంగీత కార్యక్రమంపై హమాస్ దాడితో మొదలైన ఈ యుద్ధంలో ఇప్పటి వరకు గాజాలో దాదాపు 42,000 మంది మరణించారు.

యుద్ధం ప్రారంభం నుంచీ హమాస్‌కు ఇరాన్ మద్దతిస్తూ వస్తోంది. కానీ ఇటీవల హెజ్‌బొల్లా కీలక నేతలను హతమార్చడంతోపాటు తమ భూభాగంలో కొంతమంది నేతలను ఇజ్రాయెల్ చంపడంతో స్వయంగా క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఒక్కసారిగా రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దాదాపు 200 క్షిపణులతో తమపై దాడి చేసిన ఇరాన్‌పై భీకరస్థాయిలో విరుచుకుపడతామని శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) ప్రకటించింది. రానున్న ఏడు రోజుల్లో ఈ దాడి జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం వ్యూహరచన జరుగుతోందని ఐడిఎఫ్ వర్గాలు తెలిపాయి.

**ఆయుధ విక్రయాలు నిలిపివేస్తాం : ఫ్రాన్స్**

**టెల్‌అవీవ్, అక్టోబరు 6:** ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధంలో వేలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోగా.. అనేకమంది నిరాశ్రయులై వలస వెళ్లారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు ఆయుధ విక్రయాలను నిలిపివేయాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ పిలుపునిచ్చారు. అయితే ఈ నిర్ణయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఖండించారు. ఫ్రాన్స్ అధినేత తీరుపై తీవ్రంగా ధ్వజమెత్తారు. 'రాజకీయ పరిష్కారమే కీలకమని నేను భావిస్తున్నాను. ఇజ్రాయెల్‌కు ఆయుధ విక్రయాలను ఆపేస్తున్నాం. కాల్పుల విరమణ పిలుపును పట్టించుకోవడం లేదు. ఇది ఇజ్రాయెల్ పొరపాటు.. దాని భద్రతపై కూడా ప్రభావం చూపుతుందనుకుంటున్నా. యుద్ధం విద్వేషాలకు దారి తీసింది. లెబనాన్ మరో గాజాలా మారకూడదు' అని మెక్రాన్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా లెబనాన్‌లోని సరిహద్దుల్లో దళాలను పంపాలన్న నెతన్యాహు నిర్ణయాన్ని ఆయన తప్పుపట్టారు.



ఈ పరిణామాలపై నెతన్యాహు మండిపడ్డారు. 'ఇరాన్ నేతృత్వంలోని అరాచక శక్తులతో ఇజ్రాయెల్ పోరాడుతున్నందున ప్రపంచం ఇజ్రాయెల్ వైపు నిలవాలి. కానీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన సహా ఇతర పాశ్చాత్య నాయకులు ఇజ్రాయెల్‌కు ఆయుధ సరఫరాపై ఆంక్షలు విధించడం సిగ్గుచేటు. ఇరాన్ హెజ్‌బొల్లా, హమాస్, హూతీపై ఆయుధ నిషేధం విధిస్తుందా? అక్టోంబరు 7 నాటి దాడుల్లో వేలమంది ఇజ్రాయెలీలు మరణించారు. అక్టోబరు 7నాటి దాడి కంటే పెద్ద మారణకాండను ఉత్తర సరిహద్దుల్లో హెజ్‌బొల్లా ప్లాన్ చేసింది. ఈ పాశ్చాత్య దేశాలు మద్దతుగా నిలిచినా.. లేకున్నా ఇజ్రాయెల్ ఈ యుద్ధం గెలిచే వరకు పోరాడుతుంది' అని నెతన్యాహు ఓ విడియోలో పేర్కొన్నారు.

**ఏడు యుద్ధరంగాల్లో పోరాటం**


తమ దేశం ప్రస్తుతం ఏడు యుద్ధరంగాల్లో పోరాడుతోందని నెతన్యాహు తెలిపారు. 'ఇజ్రాయెల్ ప్రస్తుతం ఏడు చోట్ల శత్రువులకు వ్యతిరేకంగా పోరాడు తోంది. గాజాలో హమాస్‌తోపాటు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా, యెమన్‌లోని హూతీలు, వెస్ట్ బ్యాంకులోని ఉగ్రమూకలు, ఇరాక్, సిరియాలోని మిలీషియాలు, ఇరాన్ నుంచి తనను తాను రక్షించుకుంటోంది' అని చెప్పారు.

# ఐదురోజుల పర్యటనకు భారత్‌కు చేరుకున్న మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ఆదివారం న్యూఢిల్లీ చేరుకున్నారు. సతీమణి షాజిదా మొహ్మద్‌తో కలిసి ఢిల్లీ విమానాశ్రయంలో దిగారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానిమంత్రి నరేంద్రమోడీతోపాటు ఇతర సీనియర్ ఉన్నతాధికారులతో భేటీ కానున్నారు. మాల్దీవుల అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ద్వైపాక్షిక చర్చల కోసం ఆయన భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

# జార్ఖండ్ మాజీ సిఎం చంపయ్ సోరెన్‌కు అస్వస్థత



**రాంచీ, అక్టోబరు 6:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ అస్వస్థతకు గురయ్యారు. దాంతో కుటుంబ సభ్యులు ఆయనను ఆస్పత్రిలో చేర్చారు. సోరెన్‌కు రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడంతో జంషెడ్‌పూర్‌లోని టాటా మెయిన్ హాస్పిటల్‌లో చేర్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని ఆస్పత్రి జిఎం డాక్టర్ సుధీర్‌రాయ్ తెలిపారు. కాగా, ఆస్పత్రిలో చేరిన కారణంగా 'మాంఝి పరగణ మహాసమ్మేళన్'కు నేరుగా వెళ్లలేనని, విడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవుతానని తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో చంపాయ్ సోరెన్ పేర్కొన్నారు. జెఎంఎం చీఫ్, అప్పటి సిఎం హేమంత్ సోరెన్‌ను మనీలాండరింగ్ కేసులో ఇడి అరెస్టు చేయడంతో ఫిబ్రవరి 2న ఆయన జార్ఖండ్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఐదు నెలల తర్వాత హేమంత్ సోరెన్ బెయిలుపై విడుదల కావడంతో చంపాయ్‌తో సిఎం పదవికి రాజీనామా చేయించారు. ఈ పరిణామాలతో అసంతృప్తి చెందిన చంపాయ్ సోరెన్ గత ఆగస్టు 30న కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, అసోం సిఎం హిమంత బిశ్వశర్మ, జార్ఖండ్ బిజెపి అధ్యక్షుడు బాబూలాల్ మరాండీ సమక్షంలో బిజెపిలో చేరారు. 67 యేళ్ల గిరిజన నేత అయిన చంపాయ్ సోరెన్‌కు 'జార్ఖండ్ టైగర్'గా పేరుంది. 1990లో జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన పోరాటం చేశారు.

# భోపాల్‌లో రూ.1800 కోట్ల డ్రగ్స్ పట్టివేత

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** మధ్యప్రదేశ్‌లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. రాజధాని నగరం భోపాల్ సమీపంలోని ఒక ఫ్యాక్టరీలో రూ.1800 కోట్లకుపైగా విలువైన మాదకద్రవ్యాలను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్టుచేసారు. ఈ విషయాన్ని గుజరాత్ హోం శాఖ సహాయక మంత్రి హర్షసంఘవి వెల్లడించారు. భోపాల్ సమీపంలోని ఒక ఫ్యాక్టరీలో మాదకద్రవ్యాలు తయారుచేస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీనితో గుజరాత్ ఎటిఎస్ ఢిల్లీకిచెందిన ఎన్‌సిబి సంయుక్తంగా ప్రత్యేక ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఎండిఎం డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. వీటివిలువ సుమారు రూ.1800 కోట్లకుపైగా ఉంటుందని అంచనా. ఫ్యాక్టరీలో మరింత ముడి సరుకును స్వాధీనంచేసుకున్నారు. దీంతోపాటు ఇద్దరు నిందితులను అరెస్టుచేసినట్లు సహాయక మంత్రి హర్షసంఘవి ఎక్స్‌వేదికగా తెలిపారు.



ఎటిఎస్, ఎన్సీబి సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్ విజయవంతమైంది. ఆరోగ్యకర సమాజం కోసం అధికారులు ఎంతోశ్రమిస్తున్నారు. భారత్‌ను సురక్షితంగా ఉంచేందుకు నిర్విరామంగా శ్రమిస్తామని అన్నారు. ఈభారీ రాకెట్ బగ్రోడా ఇండస్ట్రియల్ ఏరియాలో నడుస్తోంది. మెఫెడ్రోన్ డ్రగ్స్‌ను భారీ మొత్తంలో గుర్తించడంతో అధికారులు విస్తుపోయారు. 2500 చదరపు అడుగుల ఫ్యాక్టరీ షెడ్‌లో నడుస్తోంది. నంబరు ప్లేట్లు లేకుండా గుజరాత్ ఎటిఎస్ అధికారులు ఆప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఎన్సీబీ కూడా వీరికి సహకరించింది. ఇద్దరు వ్యక్తులు కీలకఅనుమానితులను అరెస్టుచేసారు. సన్యాల్‌ప్రకాష్ బానే అంతకు ముందు 2017లో కూడా అరెస్టు అయ్యాడు. ముంబయిలోని అంబోలిలో అరెస్టు అయిన అతడు ఐదేళ్లపాటు జైలులో ఉన్నతర్వాత అమిత్‌చతుర్వేదిఆధ్వర్యంలో ఒక టీమ్‌ను ఏర్పాటుచేసి అక్రమ డ్రగ్ ఉత్పత్తి కేంద్రం నడిపిస్తున్నాడు. ఆరేడునెలల క్రితమే వీరిద్దరూ బగ్రోడాలో ఒకపారిశ్రామిక షెడ్డును లీజుకు తీసుకున్నారు. ముడిసరుకులు, యంత్రసామగ్రి అన్నింటినీ సమకూర్చుకున్న తర్వాత ఉత్పత్తిని ముమ్మరం చేసారు. రోజుకు 25కిలోల ఎండిని ఫ్యాక్టరీ ఉత్పత్తిచేస్తోంది. ఆతర్వాత రానురాను ఇల్లీగల్‌డ్రగ్స్‌కు ఈ ఫ్యాక్టరీని హబ్‌గా మార్చేసారు.

స్వాధీనం చేసుకున్నయంత్రాల్లో గ్రైండర్లు, మోటార్లు, గ్లాస్‌ఫాస్కులు, హీటర్లు ఇతర సామగ్రిని మొత్తం సీల్‌చేసారు. ఇతర ప్రాంతాలకు సరఫరాచేసే సామర్థ్యంతో ఈ ఫ్యాక్టరీని నడుపుతున్నారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని ఎంతకాలంనుంచి ఈ డ్రగ్ ఉత్పత్తిలో కొనసాగుతున్నారన్న అంశంపై ఇపుడు ఆరా తీస్తున్నారు.వారి ఆర్థిక లావాదేవీలపైనా నజర్ పెట్టారు.

# డబులింజన్ సర్కార్లలో అన్నీ వైఫల్యాలే



### జనతాకీ అదాలత్‌లో అరవింద్‌కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు దేశంలోని 22 ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు ఉచితవిద్యుత్ హామీని అమలుచేస్తే తాను బిజెపి తరపున ప్రచారంచేస్తానని, ప్రధాని నరేంద్రమోడీ అందుకు సిద్ధమేనా అని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ సవాల్ విసిరారు. ఆదివారం ఢిల్లీలోజ రిగిన జనతాకీ అదాలత్‌పేరిట ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. బిజెపి డబుల్ ఇంజిన్ సర్కార్లు అంతటా విఫలం అయ్యాయని, హర్యానా, జమ్ముకాశ్మీర్‌లలో ఆపార్టీకి ఓటమి ఖాయమని అన్నారు. ఎన్నికలు జరిగిన రెండు రాష్ట్రాల్లో ఎగ్జిట్‌పోల్స్ బిజెపి ఎన్డీయే ఓటమి ఖాయం అనితేల్చేసాయన్నారు. డబులింజిన్ ప్రభుత్వాలు అంటే ద్రవ్యోల్బణం, అవినీతి, నిరుద్యోగమేనంటూ మండిపడ్డారు.

బిజెపి ప్రజా వ్యతిరేకం అని తేల్చేసిన కేజ్రీవాల్ బస్ మార్షల్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్లను తొలగించడంతోపాటు ఢిల్లీలో హోంగార్డుల వేతనాలను నిలిపివేసిం దన్నారు. దేశరాజధానిలో ప్రజాస్వామ్యంలేదని అక్కడ ఎల్జీ రాజ్యం నడుస్తోందని ధ్వజమెత్తారు.



# కడుపులో రెండుకిలోల తలవెంట్రుకలు శస్త్రచికిత్సచేసి తొలగించిన వైద్యులు

**బరేలి, అక్టోబరు 6:** కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రికి వెళ్లిన 31 ఏళ్ల మహిళను పరీక్షించిన వైద్యులు విస్తుపోయారు. ఆమె పొట్టలో ఏకంగా రెండుకిలోల తలవెంట్రుకలు కనిపించాయి. ఆపై శస్త్రచికిత్స చేసి తొలగించారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలిలో ఈ సంఘటన జరిగింది. బాధిత మహిళ అరుదైన వ్యాధితో బాధపడుతూ గత 15 ఏళ్లుగా వెంట్రుకలు తింటున్నట్లు గుర్తించారు. చాలాకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్న ఆమెట్రైకోలోటోమేనియా అనే అరుదైన రుగ్మతతో బాధపడుతున్నట్లు వైద్యులునిర్ధారించారు. ఈసమస్యతో బాధపడేవారిలో జుత్తు తినాలనే కోరిక బలంగా ఉంటుంది. బరేలిలో ఇలాంటి ఘటన వెలుగుచూడటం గత 25 ఏళ్లలో ఇదే తొలిసారి అని వైద్యులు తెలిపారు. మహిళకు 16 ఏళ్లు ఉన్నప్పటినుంచే ఈ సమస్యతో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. అప్పటినుంచి వెంట్రులకు తింటుండటంతో అవన్నీ కడుపులో పేరుకుపోయి పెద్ద బంతిలా తయారయ్యాయి. ఇవిపేగులు ఇతర అవయవాల పనితీరును దెబ్బతీసింది. పలుమార్లు ఆసుపత్రుల్లో చూపించుకున్నప్పటికీ ఫలితంలేకుండా పోయింది. గత సెప్టెంబరు 22న మరోమారు తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ బరేలిలోని మహారాణాప్రతాప్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. అక్కడ ఆమెకు పలుపరీక్షలు నిర్వహించారు. చివరికి ఆమె కడుపులో తలవెంట్రుకలు ఉండటం గుర్తించి శస్త్రచికిత్స చేసి తొలగించారు. ప్రస్తుతం ఆమెను ఆసుపత్రినుంచి డిశ్చార్జిచేసామని ఆమెకు సైకలాజికల్ కౌన్సె లింగ్ నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.

# ట్రంప్ ప్రచారసభలో ఎలాన్ మస్క్ ప్రత్యక్షం

**పెన్సిల్వేనియా, అక్టోబరు 6:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు వచ్చేనెలలో జరగనున్నాయి. గత జులైలో పెన్సిల్వేనియా ప్రచారసభలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌పై కాల్పులు జరిగిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన అదే ప్రాంతంలో మరో ప్రచారసభ నిర్వహించారు. ఈ సభకు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ హాజరయ్యారు. కాల్పుల సమయంలో మృతి చెందిన వ్యక్తికి ట్రంప్ సంతాపం తెలిపారు. మా ఉద్యమాన్ని ఎవ్వరూ ఆపలేరు. ఆస్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. అని నిందితుడి ఉద్దేశిస్తూ ట్రంప్ తన ప్రసంగం కొనసాగించారు. ట్రంప్‌కు మద్దతుగా హాజరైనవారంతా టోపీలు ధరించారు.ఎలాన్‌మస్క్ అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్‌ట్రంప్‌కు మద్దతిస్తున్న విషయం తెలిసిందే. ట్రంప్‌ప్రచార కార్యక్రమాల్లో ఆయన పాల్గొనడం ఇదే తొలిసారి. అమెరికాలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ట్రంప్ తప్పక గెలవాలి. ఈ ఎన్నికలు అత్యంత ముఖ్యమైనవి. ఆయన విజయం సాధించకపోతే డెమొక్రాట్లు చట్టవిరుద్ధమైన చర్యలను అమలుచేస్తారు. ఫలితంగా స్వింగ్‌స్టేట్స్ కనుమరుగయిపోతాయని కాలిఫోర్నియాలోలాగనే అమెరికాలో కూడా ఒకే పార్టీరాజ్యమేలుతుందని మస్క్ విమర్శలు గుప్పించారు. ఈ ఏడాది జులైలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ప్రచార సభ నిర్వహించారు. ఆ సమయంలో థామస్ మాథ్యూక్రూక్స్ అనే యువకుడు ట్రంప్‌పై కాల్పులుజరిపాడు. ఆ కాల్పుల్లో ట్రంప్‌కుడిచెవిపైభాగంనుంచి తూటా దూసుకువెళ్లింది. వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు. తనపై కాల్పులుజరిగిన చోటే ప్రచారసభలో పాల్గొంటానని ట్రంప్ ఇటీవల ఎక్స్‌లో పోస్టుపెట్టారు. మీకు మద్దతుగా నేను కూడా పాల్గొంటానని ఎలాన్ మస్క్ అదే ఎక్స్‌పోస్టులో జవాబిచ్చారు.



# లడక్‌భవన్‌లో సోనమ్ వాంగ్‌ఛుక్ నిరసనదీక్ష



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** పర్యావరణ వేత్తసోనమ్ వాంగ్‌చుక్ తన అనుచరులతో నిరాహార దీక్షకు శ్రీకారంచుట్టారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలో బసచేసిన లడక్‌భవన్ వేదికగా నిరసన ప్రారంభించారు. తొలుత దేశరాజధానిలోని జంతర్ మంతర్ వద్దదీక్షకోసం అనుమతికోరగా పోలీసులు నిరాకరించారు. ఇందుకు సంబంధించిన లేఖను ఎక్స్‌వేదికగా ఆయన పోస్టు చేసారు. ప్రత్యామ్నాయంగా వేదిక లేకపోవడంతో లడక్ భవన్‌లోనే నిరసనకు దిగుతున్నట్లు ఆయనప్రకటించారు. లేహ్ అపెక్స్ బాడీ ఎల్ఏబీ, కార్గిల్ డెమొక్రటిక్ అలయెన్స్ కెడిఎల నేతృత్వంలో గతనెల ఒకటవ తేదీనుంచి లేహ్‌లోని సోనమ్ వాంగ్‌చుక్ ఢిల్లీ చలోపాద యాత్రను మొదలుపెట్టారు. లడక్‌ను రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలన్న డిమాండ్‌తో పాదయాత్ర చేపట్టిన వాంగ్‌చుక్ మరికొంతమందిని సోమవారం రాత్రి ఢిల్లీపోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. అనంతరం వారిని విడుదలచేసారు. ప్రస్తుతం వాంగ్‌చుక్‌సహా దాదాపు 18 మంది లడక్‌భవన్ గేటువద్ద నిరసన దీక్షను ప్రారంభించారు.

# కెనడాలో భారత్ విద్యార్థుల పార్ట్ టైం జాబ్ కష్టాలు

## చిన్న ఉద్యోగాలకు కూడా భారీగా క్యూలైన్‌లు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** కెనడాలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ చిన్నపాటి ఉద్యోగాలు చేస్తూ ఆ తరువాత చదువు అయిపోయాక అక్కడే కొంతకాలం వుండి, అక్కడి నుంచి అమెరికాకు వెళ్లి సెటిల్ అవుదామని భావించే భారత విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. కెనడాలో ఎంఎస్ చదివేం దుకు వెళుతున్న భారత విద్యార్థులకు వారంలో నాలుగు నుంచి ఐదు రోజుల పాటు కొన్ని గంటల వరకు పార్ట్ టైం జాబ్ చేసుకునేందుకు అవకాశం వుంది. ఈ పార్ట్ టైం ఉద్యోగాల కోసం ప్ర స్తుతం గతంలో ఎన్నడూ లేనంతగా డిమాండ్ ఏర్పడింది. ఈ ఉద్యోగాల కోసం స్థానికులతో పాటు భారత విద్యార్థులు పోటీ పడాల్సి వస్తోంది. కెనడాలోని బ్రాంప్టన్ సిటీలో కొత్తగా ప్రారంభించిన ఓ రెస్టారెంట్‌లో వెయిటర్లు, సర్వర్లు కావాలని స్థానిక మీడియాలో ప్రకటన రాగా దీనికి అనూహ్య స్పం దన వచ్చింది. కేవలం 20 ఉద్యోగాల కోసం మూడు వేల మంది రెస్టారెంట్ ముందు బారులు తీరా రు. ఇందులో రెండు వేల మంది స్థానికులు కాగా వెయ్యి మంది భారత విద్యార్థులు వున్నారని స్థానిక మీడియాలో ఓ కథనం వచ్చింది. ఇదే సమయంలో వీడియో కూడా వచ్చింది. కెనడాలో చదువుకుంటూ పార్ట్ టైం జాబ్ చేయాలని భావించే భారత విద్యార్థు లకు ఇది ఆశనిపాతంగా చెప్పాలి. కెనడాలో ఉన్నత విద్య అభ్యసించేందుకు వచ్చే విదేశీ విద్యార్థుల కోటాను ఇటీవల ఆ దేశ సర్కారు తగ్గించడం తెలిసిందే. ఇదే సమ యంలో ఫీజులను కూడా భారీగా పెంచింది. ఇవి కూడా కెనడాలో పై చదువులు చదువు కోవాలనుకునే వారికి ఇబ్బందికరంగా మారింది. ఇంతకు ముందు అమెరికా లో ఉన్నత చదువు చదివి ఆ తరువాత అక్కడే ఉద్యోగాలు చేస్తూ ఆ దేశంలోనే స్థిరపడ్డ భారతీయులు ఎందరో వున్నారు. ఆ తరువాత అమెరికాలో పరిస్థితులు మారాక కెనడాకు వెళ్లి కొంత కలం అక్కడ వుండి ఆ తరువాత పొరుగు దేశమైన అమెరికాకు ఏదో రకంగా వెళ్లి స్థిరపడిన వారు కూడా వున్నారు. అయితే ప్రస్తుతం అమెరికా సంగతి ఎలా వున్నా కెనడా పరిస్థితులు మాత్రం దారుణంగా మారుతున్నాయని అక్కడ ఉన్నత విద్యను అభ్యసిస్తున్న భారత విద్యార్థులు చెబుతున్నారు. రాబోయే కా లంలో కెనడాలో ఉన్నత విద్య చదవాలనుకునే వారు కేవలం చదువు కోసమే వెళ్లడం మంచిదని, ఆ దేశంలో స్థిరపడాలనే ఆలోచన మానుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

# వ్యాపారవేత్త ఆచూకీ గల్లంతు

## ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని అనుమానం



**మంగళూరు, అక్టోబరు 6:** కర్ణాటకలో ప్రముఖ వ్యాపారవేత్త ఆచూకీ గల్లంతు కావడం కలకలం సృష్టిస్తోంది. మంగుళూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మెయిదీన్‌బవ సోదరుడు వ్యాపారవేత్త బిఎం ముంతాజ్ ఆలీ ఆదివారం ఉదయం నుంచి కనిపించకుండా పోయారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆయన ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మంగుళూరు పోలీస్ కమిషనర్ అనుసమ్ అగర్వాల్ మాట్లాడుతూ ఆదివారం తెల్లవారు జామున కులూరు వంతెన సమీపంలో వ్యాపారవేత్తకు చెందిన కారు ఉన్నట్లు సమాచారం వచ్చింది. వెంటనే ఘటనా స్థలానికిచేరుకున్నా మని, ప్రమాదానికి గురైన బిఎండబ్ల్యు వాహనం బ్రిడ్జివద్ద కనిపించింది. ముంతాజ్ ఆలీ దానిని అక్కడే వదిలేసి పక్కనే ఉన్న నదిలోదూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు సందేహిస్తున్నామని చెప్పారు. ఇదేవిషయమై దర్యాప్తు జరుగుతోందని త్వరలోనే సమగ్ర వివరాలు ప్రకటిస్తామని అన్నారు. తెల్లవారుజామున 3 గంటలకు ముంతాజ్ ఆలీ తన కారులో ఇంటినుంచి బయలుదేరి ఉంటాడని అనుమానిస్తున్నారు. ఐదు గంటలకు కులూరు వంతెన వద్ద ఈప్రమాదం చోటు చేసుకుని ఉండవచ్చని తమ ప్రాథమిక విచారణలో వెల్లడించారు.

అయితే కారు ప్రమాదానికి గురైన విషయం స్పష్టంగా తెలుస్తోందని పోలీ సులు చెప్పడం గమనార్హం. మంగుళూరు సిటీ పోలీసులు ఎస్డీఆర్ఎఫ్, ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సిబ్బంది కోస్టుగార్డ్‌తోసహా ఇతర ఏజెన్సీల సాయంతో గాలింపు చర్యలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.

# బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని మాజీ ప్రియుడిపై యాసిడ్ దాడి

**ఆలిఘర్(యుపి), అక్టోబరు 6:** మాజీప్రియుడు తనను పదేపదే బ్లాక్‌మెయిల్ చేస్తు, బెదిరిస్తుండటంతో భరించలేని ఒక మహిళ ఆతడిపై ఏకంగా యాసిడ్‌పోసింది. ఒక రెస్టారెంట్‌లో ఈ దాడి చేసినట్లు తేలింది. ప్రస్తుతం ఆ మహిళ పోలీ సుల కస్టడీలో ఉంటే బాధిత యువకుడు మాత్రం ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. అంతకుముందే ఆతడితో పరిచయం ఉందని అదికాస్తా వివాదాలమయం కావడంతో ఆమె దూరం పెట్టింది. దీనితో గత పరిచయాలను సాకుగా తీసుకుని బ్లాక్‌మెయిల్ చేస్తుండటంతో ముగింపు చెప్పాలని భావించింది. రెస్టారెంట్‌కురావాలని మాజీ ప్రియుడు చెప్పడంతో ఒక సీసాలో యాసిడ్‌ను తీసుకని వెళ్లింది. వాగ్వాదం పెరిగిన తరుణంలోనే ఆ మహిళ ఆతడి ముఖంపై యాసిడ్‌పోసింది. దీనితో తీవ్రస్థాయిలో కాలిన గాయాలయ్యాయి. ప్రత్యేకించి మోచేతిపై ఎక్కువ అయ్యాయి. వెంటనే ఆతడి షర్ట్‌ను తొలగించి రెస్టారెంట్ నుంచి పరారయ్యాడు.

# ప్రతిఘటించిందనే చంపేసా

## బాలిక హత్యకేసులో నిందితుడి అంగీకారం

**కోల్‌కత్తా, అక్టోబరు 6:** పశ్చిమబెంగాల్‌లో 11 ఏళ్ల బాలిక దారుణ హత్య తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైంది. ట్యూషన్‌క్లాస్‌కి వెళ్లి వస్తున్న బాలికను కిడ్నాప్‌చేసి హత్యచేసి పొలాల్లో శవాన్ని పారేసారు. ఈ ఘటన దక్షిణ్ 24 పరగణాల జిల్లాలో జరిగింది. కోల్‌కత్తాడైనీ డాక్టర్ హత్యాచార ఘటన మరవకముందే ఈదారుణంతో స్థానికంగా తీవ్రనిరసనలకు హింసాత్మక సంఘటనలకు కారణమైంది. ఈకేసులో అరెస్టు అయిన ప్రధాన నిందితుడు మోస్తకిన్ సర్దార్ బాలికను తానే హత్యచేసినట్లు అంగీకరించాడు. అత్యాచారంచేసేందుకు ప్రయత్నించానని అయితే బాలిక ప్రతిఘటించడంతో ఆమెను చంపేసినట్లు తెలిపాడు. మృతదేహాన్ని సమీపంలోని కాలువలో పారేసినట్లు పోలీసులకు చెప్పినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. హత్యకేసు నమోదుచేసిన పోలీసులు బాలిక పోస్టుమార్టం నివేదికకోసం ఎదురుచూస్తున్నారు. రెండురోజులక్రితం ట్యూషన్‌ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న బాలికను సర్దార్ కిడ్నాప్‌చేసాడు. నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారంచేసేందుకు యత్నించాడు. ఆతర్వాత




బాలికను చంపేసాడు. హత్య తర్వాత సర్దార్ ఇంటికి తిరిగి వచ్చి రాత్రిభోజనంచేసి నిద్రపోయాడు. నేరంచేసినందుకు నిందితుడు ఎంతమాత్రం పశ్చాత్తాపం లేదని పోలీసులు చెప్పారు. బాలిక స్నేహితుల సమాచారంతో నిందితుడు మోస్తకిన్ సర్దార్‌ని అరెస్టుచేసారు. చాలారోజులుగా నిందితుడు బాలికతో స్నేహంకోసంట్రైచేస్తున్నాడని, ఆమెకు ఐస్‌క్రీమ్ ఆఫర్ చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ హత్యతో స్థానికంగా జిల్లాలో నిరసనలు చెలరేగాయి. పోలీసులు సక్రమంగా విచారించకపోవడంతో తనకూతురు మృతిచెందిందని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. ఆమెపై అత్యాచారం చేసి హత్యచేసినట్లు కుటుంబీకులతోపాటు బిజెపి ఆరోపిస్తోంది. వందలాదిమంది స్థానికులు పోలీస్ ఔట్‌పోస్టును తగలబెట్టారు. పోలీసులపై రాళ్లు రువ్వారు. మరోవైపు సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని బిజెపి డిమాండ్ చేస్తోంది. వమిళా నిరసనకారులు లాఠీలు, చీపుర్లు, ఆయుధాలతోనిరసన తెలిపారు.

# బహిరంగ విసర్జన చేయవద్దన్నందుకు తీవ్రంగా దాడి

### నెట్‌లో వైరల్ అయి బేడీలు వేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** బహిరంగ ప్రాంతంలో మూత్ర విసర్జన చేయవద్దన్న వ్యక్తిని బైక్‌పై వచ్చి పనిగట్టుకుని తీవ్రంగా కొట్టిన ఆగంతకుడి సంగతి నెట్‌లో వైరల్ అయింది. ఫుట్‌పాత్‌పై నిద్రించిన ఆ వ్యక్తిని గుర్తించిన తర్వాత కర్రతో దాడిచేసాడు. ఆ ప్రాంతంలోని సిసిటివిలో రికార్డయిన విడియోక్లిప్ సోషల్‌మీడియాలో వైరల్ అయింది. దేశరాజధాని ఢిల్లీలో ఈసంఘటన జరిగింది. గురువారం మోడల్ టౌన్‌ప్రాంతంలోని పార్క్‌వద్ద ఆర్యన్ అనే వ్యక్తి బహిరంగంగా మూత్ర విసర్జన చేయడంపై రాంఫాల్ అభ్యంతరం తెలిపాడు. ఈ సందర్భంగా వారిమధ్య వాగ్వాదంజరిగింది. ఆ తర్వాత ఆర్యన్ తన స్నేహితులతోకలిసి బైక్‌పై ఆప్రాంతానికి వచ్చాడు. ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న రాంపాల్‌దుప్పటిని తొలగించి ఆతడిని గుర్తించాడు. అనంతరంచేతిలో ఉన్న కర్రతో దారుణంగా కొట్టాడు.అక్కడినుంచి వెళుతూ మళ్లీ వెనక్కివచ్చి రాంపాల్‌ను మళ్లీ చితక బాదాడు. ఆవీధిలోకి ఒక కారురావడంచూసిన ఆర్యన్ తన ఫ్రెండ్స్ బైక్‌పై అక్కడినుంచి వెళ్లిపోయాడు. మరోవైపు ఆప్రాంతంలోని సిసిటివిలో రికార్డయిన ఈ విడియో క్లిప్ సోషల్‌మీడియాలో వైరల్ అయింది.

దీనితో పోలీసులు స్పందిం చారు. రాంఫాల్‌ను కర్రతో కొట్టిన ఆర్యన్‌ను అరెస్టు చేసారు. నిందితుడిని కోర్టులో ప్రవేశ పెడితే బెయిల్‌పై విడుదలయ్యాడు.



## రాహుల్ బొజ్జాను పరామర్శించిన డిప్యూటీ సిఎం

### ఉస్మానియాలో డాక్టరేట్ పొందిన తొలి దళిత మహిళ విజయభారతి : కోమటిరెడ్డి నివాళి

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** సీనియర్ ఐఎఎస్ అధికారి రాహుల్ బొజ్జను ఆదివారం డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క, రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బిసి సంక్షేమం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. రాహుల్ బొజ్జ అమ్మ విజయభారతి ఇటీవలే మృతి చెందారు. మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు విజయభారతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ కార్యక్రమంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగులో డాక్టరేట్ పొందిన మొట్టమొదటి దళిత మహిళ విజయభారతి అని గుర్తుచేశారు. ఆమె తండ్రి బోయి భీమన్న కూడా అద్భుతమైన రచనలు చేశారని వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్నారని ఆయన గుర్తుచేసుకున్నారు. ప్రాచీన సాహిత్యం, ఆధునిక సాహిత్యంపై విశేష కృషి చేశారని ఆయన అన్నారు. విజయభారతి తన భర్త బొజ్జతారకం హక్కుల ఉద్యమానికి కూడా బాసటగా నిలిచారని బొజ్జ తారకం కూడా పౌరహక్కుల నేతగా రాష్ట్రంలోని ప్రజల అభిమానం పొందారని అన్నారు.

## క్రీడలు జీవితంలో అంతర్భాగం కావాలి

### అటవీ శాఖ పిసిసిఎఫ్ డోబ్రియాల్

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అటవీ శాఖ పిసిసిఎఫ్ డోబ్రియాల్ అన్నారు. క్రీడలను జీవితంలో అంతర్భాగంగా చేసుకోవాలనీ, ఇవి ఎనర్జిటిక్‌గా ఉండటానికి దోహదం చేస్తాయన్నారు. తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ దూలపల్లిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7వ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం డోబ్రియాల్ మాట్లాడుతూ క్రీడలు, క్రమశిక్షణతో పాటు టీమ్ స్పిరిట్‌ను సైతం నేర్పిస్తాయన్నారు. ఈ పోటీల్లో జోనల్, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచిన వారు ఈ నెల 16న రాయ్‌పూర్‌లో జరిగే జాతీయ క్రీడలకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. అందరూ కష్టపడి స్నేహపూర్వక వాతావరణంలో క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అంతకుముందు వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ చేసి గౌరవవందన కార్యక్రమం స్వీకరించి పిసిసిఎఫ్ (వైల్డ్ లైఫ్) ఈలు సింగ్, పిసిసిఎఫ్ (కాంప) సువర్ణతో కలిసి జ్యోతి ప్రజ్వలనచేసి గాలిలో బెలూన్లు ఎగురవేశారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్, టెన్నిస్, టేబుల్‌టెన్నిస్, పురుషులు, మహిళలు ఇద్దరికీ 100 మీటర్ల పరుగుపందెం వంటి వివిధట్రాక్ ఈవెంట్‌లను నిర్వహించారు.

## ఇక రోజుకు 2.10 లక్షల టన్నుల బొగ్గు వెలికితీత

### సింగరేణి సిఎండి బలరాం

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాలు సాధించడంపై దృష్టి కేంద్రీకరించాలని ఆ సంస్థ సిఎండి ఎన్ బలరాం ఆదేశించారు. ఇందులో భాగంగా ఇకపై రోజుకు కనీసం 2.10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా, మరో 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సంస్థ ప్రధాన కార్యాలంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీత వర్షాలకు ఇప్పటికీ కొన్ని ఓపెన్ కాస్ట్ గనుల్లో పెద్ద ఎత్తున నీరు నిల్వ ఉందని, దాన్ని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలన్నారు. తద్వారా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం సాధ్యమవుతుందని చెప్పారు. అలాగే బొగ్గు నాణ్యత కూడా ముఖ్యమని, దీన్ని కూడా గమనంలో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రారంభించాల్సిన ఒడిశాలోని నైనీ బ్లాక్, వీకే, రొంపేడు, గోలేటి ఓపెన్ కాస్ట్ గనులకు సంబంధించి అటవీ పర్యావరణ అనుమతులు రావడంతో, ఆ గనుల ప్రారంభానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డైరక్టర్లు డి సత్యన్నారాయణరావు, జిఎంలు జి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్‌డిఎం సుభాని, రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థలకు చైర్మన్ల నియామకం

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మరికొన్ని నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని 13 జిల్లాలకి జిల్లాల గ్రంథాలయ సంస్థలకి ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఉత్తర్వులను జారీ చేశారు. నిర్మల్ జిల్లాకి సయ్యద్ అర్జుమంద్ అలీ, సిరిసిల్ల జిల్లాకి నాగుల సత్యనారాయణ గౌడ్, కరీంనగర్ జిల్లాకి సత్తు మల్లయ్య, రంగారెడ్డి జిల్లాకి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, వనపర్తి జిల్లాకి జి గోవర్ధన్, సంగారెడ్డి జిల్లాకి గొల్ల అంజయ్య, కామారెడ్డి జిల్లాకి మద్ది చంద్రకాంత్ రెడ్డి, మెదక్ జిల్లాకి సుహాసిని రెడ్డి, నారాయణ పేట్ జిల్లాకి వరాల విజయ్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లాకి జి రాజేందర్, వికారాబాద్ జిల్లాకి శేరి రాజేశ్ రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాకి మల్లు నరసింహారెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లాకి నీలి శ్రీనివాసులును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## నేడు జిల్లా కేంద్రాల్లో వామపక్షాల నిరసన కార్యక్రమాలు

### పాలస్తీనాపై దాడికి యేడాదైన సందర్భంగా నిరసన

### హైదరాబాద్‌లో ఆర్‌టిసి క్రాస్‌రోడ్‌లో నిరసన కార్యక్రమం

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** గత ఏడాది అక్టోబర్ 7న గాజాలో ఇజ్రాయెల్ జరిపిన మారణకాండకి నిరసనగా నేడు రాష్ట్రంలోని జిల్లా కేంద్రాల్లో వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నాయి. అందులో భాగంగా నేడు హైదరాబాద్‌లోని ఆర్‌టీసీ క్రాస్‌రోడ్‌లో ఉదయం 11.30 గంటలకి నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు. కేంద్ర వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వామపక్షాలు నిర్ణయించాయి. సామ్రాజ్యవాద అమెరికా అండదండలతో ఇజ్రాయెల్ చేస్తున్న దురాక్రమణపూరిత యుద్ధ దాడులతో పాలస్తీనా అతలాకుతలం అయిందని వామపక్షాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశ్యపూర్వకంగానే పాఠశాలలు, ఆసుపత్రులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ ఈ దాడులకి పాల్పడిందని.. అత్యంతక్రూరమైన యుద్ధం వల్ల దాదాపు 41 వేల మంది పాలస్తీయన్లు మరణించారని గుర్తు చేశారు. వారిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలే సమిధలయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు, భవనాల కింద మరో 10వేల మంది సమాధి అయ్యారని.. ఇజ్రాయెల్ పౌరులు హత్యలు, అత్యాచారాలు, దాడులు, కిడ్నాప్‌లు వంటి అత్యంత హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని.. అంతర్జాతీయ న్యాయస్థానం దాడులు ఆపాలని కోరినప్పటికీ ఇజ్రాయెల్ పెడచెవిన పెట్టిందన్నారు. ఈ క్రూరమైన చర్యకు వ్యతిరేకంగా పాలస్తీనాకి సంఘీభావంగా రాష్ట్ర వ్యాపితంగా జిల్లా కేంద్రాల్లో నేడు నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని వామపక్ష పార్టీల నిర్ణయించాయి.

# తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ

### దుబాయి వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండుగ అనీ, ప్రపంచంలోనే ఆడబిడ్డలు పువ్వులను పూజించే సంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ ఉద్యమ సందర్భంగా బతుకమ్మతో ఊరేగింపులు నిర్వహించి తెలంగాణ ప్రజలు తమ అస్థిత్వాన్ని సగర్వంగా చాటుకున్నారని పేర్కొన్నారు. దుబాయి కైరో స్ట్రీట్‌లోని ఇత్తెహాద్ స్కూల్ గ్రౌండ్‌లో తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గల్ఫ్ దేశంలో నివసిస్తున్న మనవారంతా ఒక కుటుంబంలా కలిసి పండుగ చేసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ, ఇలాంటి కార్యక్రమాలు అందుకు ఎంతగానో తోడ్పతయాన్నారు. విదేశాల్లో స్థిరపడ్డ ప్రవాస భారతీయులు మన దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదులు వేస్తున్నారని, విద్యా, వైద్య రంగాల్లో మెరుగైన సేవలు అందించడానికి పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు చేయూతనివ్వాలని కోరారు. సామాజిక బాధ్యతగా పేద విద్యార్థులకు విద్యనందించేందుకు తమవంతు సాయం అందించాలని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి విజ్ఞప్తి చేశారు.

# హర్యానాలో విజయం కాంగ్రెస్‌దే

### రాహులే కాబోయే ప్రధాని!

### కొండా సురేఖ అంశంలో ఎఐసిసి వివరణ అడగలేదు

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** హర్యానాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతున్నదని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ప్రకటిం చారు. ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ జెండా ఎగుర బోతుందని రాహుల్ ప్రధాని కావడం ఖాయమని స్పష్టం చేశారు. దేవాదాయ,అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై ఏలాంటి వివరణ ఏఐసిసి అడగలేదని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు.

ఆయన మాట్లాడుతూ కొండా సురేఖ అభ్యంతరకర ప్రకటనలపట్ల అఖిలభారత కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా తీసుకున్నారని ఆమెను మంత్రిమండలి నుంచి తొలగిస్తారని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో నిజంలేదని మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడంతో వివాదం ముగిసిందని ఆయన చెప్పారు. పార్టీలోనూ ఏలాంటి చర్చ జరగలేదని అన్నారు. ప్రతిపక్షపార్టీకి అనుకూలంగా ఉండే సోషల్ మీడియా ఉద్దేశ్యపూర్వకంగా బురదజల్లుతున్నదని ఆయన తెలిపారు.

ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారాలు చేసే అనైతిక విధానం మానుకోవాలని హితవు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు తర్వలో జరుగుతాయని కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయిలో గెలిచే అభ్యర్థులను ఎంపిక చేసుకొని గెలిపించుకొనే బాధ్యత కార్యకర్తలపై ఉంటుందని ఆయన తెలిపారు. పార్టీ జెండాను మోసిన వారికి గౌరవం లభిస్తుంని వారిని పార్టీ నేతలు వచ్చి గెలిపించుకుంటామని తెలిపారు.

# జిల్లాల్లోనూ 'గోపా' బలోపేతానికి కృషి

### రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గ సమావేశంలో మంత్రి పొన్నం

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 6, ప్రభాతవార్త:** గోపాను జిల్లాల్లో కూడా బలో పేతం చేసి పేదగౌడ విద్యార్థులు, గీత కార్మికుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. ఆదివారం నెక్లెస్‌రోడ్డులోని నీరా కేఫ్‌లో గోపా రాష్ట్ర కమిటీకి నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ సభలో పొన్నం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ యువ జనులు, పేద, విద్యార్థులు, గీత కార్మికుల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మీ సహకారానికి నా సహాయం కూడా ఉంటుందని మంత్రి తెలిపారు. విద్య, బీసీ సంక్షేమ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంక టేశంగౌడ్ నూతనంగా ఎన్నికైన గోప



గోపా రాష్ట్ర కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

అధ్యక్షుడు బండి సాయన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి జి.వీ.శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారి మెగిలి రఘునాథ్‌గౌడ్, ఉపా ధ్య క్షులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, కార్యవర్గ సభ్యులు 50మందితో ఒకేసారి ప్రమాణం చేయించారు. బుర్రా వెంకటేశంగౌడ్ మా ట్లాడుతూ గోపా 50 సంవత్సరాల క్రితం సంఘంగా ఏర్పడిందన్నారు. ఈ సంఘాన్ని జిల్లా, మండల, గ్రామస్థాయిలలోనూ కమిటీలు ఏర్పడే విధంగా నూతన కమిటీ ప్రయత్నించి, గోపా లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. కార్య క్రమంలో మాజీ మంత్రి దేవేందర్ గౌడ్, జి.రాజేశం గౌడ్, డా.వి.శ్రీని వాస్‌గౌడ్, మాజీశాసన మండలి ఛైర్మన్ కే.స్వామి గౌడ్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కిగౌడ్, బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మె ల్సీలు రాజలింగంగౌడ్, గంగాధర్‌గౌడ్, లక్ష్మి నారాయణగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు కె.సత్య నారాయణగౌడ్, కూన శ్రీశైలంగౌడ్, భిక్షమయ్య గౌడ్, నందీశ్వర్‌గౌడ్ తదితరులతోపాటు వివిధ రకాల గౌడ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఎడ్‌సెట్ స్పెషల్‌రౌండ్ కౌన్సెలింగ్

### 8 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం.. 11 సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగం గా నేటి(సోమవారం) నుంచి స్పెషల్ రౌండ్ కౌన్సెలింగ్‌ను నిర్వహించ నున్నారు. ఈ నెల 7న ఇప్పటి వరకు ఎడ్‌సెట్-2024కి దరఖాస్తు చేసుకోని వారి దరఖాస్తు చేసుకొని.. వారి సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 7, 8 తేదిల్లో తమ వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి అవకాశం కల్పించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారితోపాటు.. ఇప్పటికే దరఖాస్తు చేసుకొని సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసుకొని ఫేజ్-1, ఫేజ్-2లోనూ సీట్లు పొందలేని వారు నేరుగా వెబ్ ఆప్షన్లను ఇవ్వొచ్చని కన్వీనర్ తెలిపారు. ఈ నెల 8న వెబ్ ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. ఈ నెల 11న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. సీట్లు పొందిన వారు ఈ నెల 14 నుంచి 17 వరకు కాలేజీల్లో చేరాలని అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు తెలిపారు. ఇప్పటికే రెండు విడతల్లో ఎడ్‌సెట్-2024కి సీట్ల కేటాయింపును పూర్తి చేశారు.

ఈ నేపథ్యంలో ఇప్పుడు స్పెషల్ రౌండ్ కౌన్సెలింగ్‌కి అవకాశం కల్పించారు. గత నెల 26న తుది విడత సీట్ల కేటాయింపులో భాగంగా.. 9,616 కన్వీనర్ సీట్లకి గానూ .. 6928 సీట్ల కేటాయింపు చేశారు. సీటు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 30 వరకు ఆయా కాలేజీల్లో చేరడానికి అవకాశం కల్పించారు.

తుది విడతలో 11,087 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా.. వారిలో 6928 మందికి సీట్ల కేటాయింపు చేశారు. ఎడ్‌సెట్- 2024 కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జూలై 31న జారీ చేసి కౌన్సెలింగ్‌ను కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. మొదటి విడతలో కన్వీనర్ కోటాలో 14,211 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటి కోసం 16,841 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వారిలో 9817 మందికి సీట్ల కేటాయింపు చేశారు. వారిలో 4,841 మంది కాలేజీల్లో చేరినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు తెలిపారు. తుది విడతలో 9616 కన్వీనర్ కోటా సీట్లు అందుబాటులో ఉంటే.. వాటి కోసం 11,087 మంది వెబ్ ఆ ప్షన్లు ఇవ్వగా.. వారిలో 6928 మందికి సీట్ల కేటాయింపు చేశారు. ఇప్పుడు స్పెషల్ రౌండ్ కౌన్సెలింగ్‌కి అవకాశం కల్పించారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

### జిజెఎల్ఎ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

### మరోసారి సంస్థ అధ్యక్షుడిగా మధుసూదన్‌రెడ్డి ఎన్నిక

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకి మధ్యాహ్న భోజనం అమలు చేయాలని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్రకార్యవర్గం తీర్మానం చేసింది. జీజేఎల్ఏ తెలంగాణ మూడవ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు హైదరాబాద్‌లో జరిగాయి. సమావేశాల్లో తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి పాల్గొన్నారు. జీజేఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కౌన్సిల్ మీటింగ్స్ జరిగాయి. ఆదివారం జరిగిన రాష్ట్ర కౌన్సిల్‌లో రాష్ట్ర అధ్యక్షులుగా తిరిగి పి మధుసూదన్‌రెడ్డి ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బలరామ్ జాదవ్ ఎన్నిక కాగా.. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఈ శ్రీనివాసరెడ్డిని ఎన్నుకున్నారు. కొత్తగా ఏర్పడిన నూతన కార్యవర్గం 2024-2027 వరకు మూడు సంవత్సరాల పాటు కొనసాగనుంది. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యాస్థితిగతులు మరియు సమస్యలపై సమావేశంలో చర్చించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యా వ్యవస్థ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని.. దాంతోపాటు ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థ కుదేలైందనీ.. దేశంలోనే ధనిక రాష్ట్రంగా ఊదరగొట్టిన ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పట్టుమని 10 శాతం నిధులను కూడా కేటాయించలేదని వారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యకు కేటాయించిన 7.5 శాతం నిధులపై కూడా సమావేశం అసంతృప్త వ్యక్తం చేసింది. సమావేశంలో తీసుకున్న తీర్మానాలను మీడియాకి తెలిపారు. రాష్ట్రంలో 10ప్లస్ 2ప్లస్ 3 విద్యా విధానాన్ని యధావిధిగా కొనసాగించి, ఇంటర్మీడియట్ విద్యా అస్థిత్వాన్ని ఆవశ్యకతను గుఇర్తఇంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అమలు పరుస్తున్న ఉచిత విద్యకు ప్రతి సంవత్సరం రూ. 5 కోట్ల నిధులు కేటాయించాలి. నూతనంగా ప్రారంభించిన గవర్న మెంట్ జూనియర్ కాలేజీలకి సిబ్బందిని నియ మించాలనీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

# అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లపై కాంగ్రెస్ వైఖరి స్పష్టం చేయాలి

### ఇబిసిల జోలికి వస్తే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తాం

### వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** అగ్రవర్ణ పేదల ఈడబ్ల్యుఎస్, రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ తన వైఖరిని స్పష్టం చేయాలని ఇబిసి జాతీయ అధ్యక్షులు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి స్పష్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. కొంత మంది మేధావులు తమ రాజకీయ పార్టీలో ఉన్న విభేదాలను దృష్టిలో ఉంచుకుని రాజకీయంగా వారి ప్రత్యర్థులను దెబ్బతీసే కుట్రలో భాగంగా అగ్రవర్ణ పేదల కడుపుకొట్టే కుట్రలు పన్నుతున్నారన్నారు. పేదరికం అనేది ఒక కులం, ఒక మతం, ఒకనప్రాంతానికి పరిమితం కాదన్నారు.

అన్ని కులాలలో, అన్ని మతాలలో పేదలు, ధనికులు ఉన్నారన్నారు. అగ్రవర్ణ పేదల దుస్థితిని గమనించిన ప్రధాని మోడి విద్య, ఉద్యోగాలలో 10శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారన్నారు. దీనికి ప్రధానంగా 103 రాజ్యాంగ సవరణ చేశారన్నారు. బిజెపి ఈడబ్లుఎస్‌పై స్పష్టంగా ఉందని, కానీ కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో తన వైఖరిని వెల్లడించలేదన్నారు. కాంగ్రెస్ తన వైఖరి స్పష్టంగా ప్రకటించాలన్నారు. లేనిపక్షంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో అగ్ర వర్ణ పేదలను సంఘటితం చేసి కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని బహిర్గం చేస్తామని వెల్లడించారు. రాజకీయంగా ముఖ్యమంత్రలను, మంత్రులను మార్చుకోవడం కోసం మీరు వేసే ఎత్తుగడలో అగ్రవర్ణ పేదలను బలిచేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా ఈబిసిల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా భారతదేశంలో ప్రత్యేకంగా ఈబిసి కార్పోరేషన్, ఈబిసి స్టడీ సర్కిల్స్, ఈబిసిలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించే వరకు మా పోరాటం కొనసాగుతుందన్నారు.

## మంత్రులతో ముఖాముఖికి నేడు తుమ్మల నాగేశ్వరరావు హాజరు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గాంధీభవన్‌లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమానికి సోమవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు హాజరుకానున్నారు. షెడ్యూల్ ప్రకారం శుక్రవారం జరుగాల్సిన మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ తన స్వంత జిల్లా నిజామాబాద్ కు వెళ్ళడంతో వాయిదా పడింది. టిపిసిసి అధ్యక్షుడిగా పదవిబాధ్యతుల చేపట్టాక స్వంతజిల్లాకు తొలిపర్యటన చేశారు. సోమవారం ఈ కార్యక్రమం జరుగుతుంది. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పాల్గొన్నారు. సోమవారం ముఖాముఖి మూడవ కార్యక్రమానికి తుమ్మల హాజరుకానున్నారు. ప్రజలు భారీ ఎత్తున వచ్చి వారి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

## జలమండలిలో మళ్లీ ఒటిఎస్

### 31వ తేదీ వరకు అమలు.. ఆలస్య రుసుం, వడ్డీ మాఫీ

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** జలమండలి వినియోగదారులు వన్‌టైం సెటిల్‌మెంట్ పథకాన్ని వినియోగించుకోవాలని జలమండలి ఎండి కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించేందుకు ఈ పథకం ఉపయోగ పడనుంది. జలమండలి పరిధిలో నీటి బకాయిలు పెరిగిపోతుండడంతో వాటిని తగ్గించేందుకు ఓటిఎస్‌ను అమలు చేయాలని జలమండలి ప్రభుత్వానికి గతనెల 19న లేఖ రాసింది. ఈక్రమంలో ఓటిఎస్‌కు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం ఇచ్చింది. ఈ ఓటిఎస్ కింద వినియోగదారులు తమ బకాయిలను ఎలాంటి ఆలస్య రుసుం, వడ్డీ లేకుండా చెల్లించవచ్చునన్నారు. ఈ పథకం అక్టోబరు నెలాఖరు వరకు అమలలో ఉంటుంది. జలమండలిలో గతంలో రెండు సార్లు వన్‌టైనం సెటిల్‌మెంట్ స్కీం అమలు చేశారు. 2016, 2020లో అమలు చేశారు. ఓటిఎస్ ఈనెల 31వ తేది వరకు మాత్రమే అమలులో ఉండదనుంది. నల్లా కనెక్షన్ యాక్టీవ్‌లో ఉన్న వారికి మాత్రమే ఈ పథకం వర్తించనుంది. ఒకేసారి బిల్లు చెల్లిస్తే, ఆలస్య రుసుం, వడ్డీకూడా మాఫీ చేశారు. ఈ పథకం కింద ప్రయోజనం పొందాలనుకునే వినియోగదారులు భవిష్యత్తులో 24 నెలల పాటు తప్పనిసరిగా క్రమంగా బిల్లులు చెల్లిస్తామని అఫిడవిట్ ఇవ్వాల్సి ఉంటుంది. నల్లా బిల్లుల బకాయిలపై వడ్డీ మాఫీ కోసం అధికారులకు స్థాయిని నిర్ణయించారు. మేనేజర్ స్థాయిలో రూ.2000, డిప్యూటీ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.10వేల వరకు, జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.లక్ష,చీఫ్ జనరల్‌మేనేజ్ స్థాయిలో లక్షకంటే ఎక్కువ మాఫీ చేసే అధికారం ఉంది. దీర్ఘకాలికంగా బిల్లులు చెల్లించని వినియోగదారుల కోసం ఈ ఓటిఎస్ పథకాన్ని తీసుకుని వచ్చామని ఎండి అశోక్‌రెడ్డి తెలిపారు.


## బోనస్ సన్నాల గుర్తింపునకు కాలిపర్స్

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** ఈ వానాకాలం మార్కెటింగ్ సీజన్ నుండి సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చేందుకు సర్కార్ సన్నాహాలు చేస్తోంది. అయితే ఈ సన్నాలను గుర్తించేందుకు ప్రత్యేక పరికరాలను కొనుగోలు చేస్తోంది. సన్న రకాల ధాన్యం పొడవు, వెడల్పు కొలతలను లెక్కించేందుకు గాను కాలిపర్స్ పరికరాలను వినియోగించనుంది. అందుకు అవసరమైన కాలిపర్స్ పరికరాలను అధికారులు కొనుగోలు చేసి అందుబాటులోకి తెస్తున్నారు. ఈ వానాకాలం మార్కెటింగ్ సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 7,100 వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ లెక్కన రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10 వేల వరకూ కాలిపర్స్ పరికాలు అవసరం అవుతాయని అంచనా. ఈ పరికరాలతో సన్న రకం ధాన్యం కొలతను లెక్కించి తద్వారా కొనుగోలు కేంద్రాల్లో వాటిని గుర్తించనున్నారు. ఈ కొలతల అనంతరం నిబంధనల మేరకు ఉన్న ధాన్యానికి మాత్రమే సన్న రకంగా గుర్తించి వాటికే బోనస్ ఇవ్వనున్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి.

## రాష్ట్రంలో 48.90 లక్షలకు చేరిన ఉచిత విద్యుత్ కనెక్షన్లు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణలో గృహ జ్యోతి థకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కనెక్షన్ల సంఖ్య 49 లక్షలకు చేరింది. జూలై నాటికి ఈ పథకం కింద 46.19 లక్షల మందికి వర్తింప చేయగా, అగస్టు నాటికి ఈ సంఖ్య 48.90 లక్షలకు చేరాయి. రాష్ట్రంలో గృహ వినియోగ కనెక్షన్లు దాదాపు 1 కోటి 31 లక్షల 48 వేల కనెక్షన్లు ఉండగా, ఇందులో నెలకు 200 యూనిట్ల వరకూ వాడేవి 1 కోటి 5 లక్షల సర్వీసులు ఉన్నాయి. ప్రజాపాలన కార్యక్రమంలో ఉచిత విద్యుత్ నిమిత్తం తెలంగాణ వ్యాప్తంగా 81,54,158 మంది నుంది దరఖాస్తులు వచ్చాయి. వీటిలో చాలా మంది రేషన్ కార్డు, ఆధార్, సెల్‌ఫోన్ నంబర్లను సక్రమంగా నమోదు చేసుకోలేదు. మొత్తంగా దరఖాస్తుదారుల్లో 10 లక్షల మందికి అసలు రేషన్ కార్డు లేదని తేల్చారు. హైదరాబాద్ పరిధిలో 49.50 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వీటిలో నెలకు 200 యూనిట్లు లోపు కరెంటు వినియోగించే కనెక్షన్లు 30 లక్షల వరకూ ఉన్నాయని అంచనా. కానీ 19.85 లక్షల మంది మాత్రమే ఉచిత కరెంటుకు దరఖాస్తు చేసుకోగా, వీటిలో 5 లక్షల దరఖాస్తుల్లో రేషన్ కార్డు లేవని తేలింది.

దాదాపు 10 లక్షల మంది అసలు దరఖాస్తు చేసుకోలేని అధికారులు చెబుతున్నారు. దీంతో చాలా మంది అర్హులైన వినియోగదారులకు ఈ పథకం లబ్ది పొంద లేకపోయారు. ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తుల్లోని వివరాలను కొందరు ఆపరేటర్లు సక్రమంగా ఆన్‌లైన్‌లో వాటిని పొందుపరచ లేదు. మరి కొందరు అవగాహన లేక కొన్ని పథకాలకు టిక్ చేయలేదు. ఇలా అర్హులైన వారు ఉచిత విద్యుత్‌కు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజా పాలన వివరాలను మరల అప్‌డేట్ చేయించుకుందుకు అవకాశం ఏర్పడింది. దీంతో మరి కొందరికి ఈ పథకం విస్తరించి ఉచిత విద్యుత్ కనెక్షన్ల సంఖ్య పెరుగుదల చోటు చేసుకుంది.



## బంజారా జాతిని ప్రధాని మోడీ గుర్తించారు

### మాజీ ఎంపి సీతారాం నాయక్

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** గాలిలో దీపంలా కొట్లాడుతున్న బంజరాజాతిని ప్రధానమంత్రి మోడీ గుర్తించారని మాజీ ఎంపి సీతారాం నాయక్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి, బిజెపి ఎస్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు బాబినాయక్, ఎస్టీ మోర్జా రాష్ట్ర అధ్యక్షులు డా.కళ్యాణ్‌నాయక్‌లతో కలిసి మాట్లాడారు. 75 సంవత్సరాల భారతదేశంలో ఏ ప్రధాన మంత్రి బంజరాలను గుర్తించి మాట్లాడలేదన్నారు. బంజారాల సంస్కృతి సంప్రదాయాలను వెలుగులోని తీసుకురావాలని బంజారా మ్యూజియంను ప్రారంభించిన మోడికి దేశ విదేశాలలో ఒకే వేష, భాష కలిగిన బంజారాల పక్షాన దన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో 10 శాతం గిరిజనులలో ఆరు శాతం నుంచి ఏడు శాతం వరకు బంజారాలు ఒకే భాష మాట్లాడేవారు ఉన్నారన్నారు. దేశాభివృద్ధి కోసం బంజారాలు ఎంతో కష్టపడ్డారో తెలుసునని మోడి కొనియాడారన్నారు. బందారాల చరిత్రను బయటికి తీసుకురావడానికి ప్రయత్నం మోడికి కృతజ్ఞతలు తెలిపారు. యుపిఏ ప్రభుత్వం బంజారాలను రాజ్యాంగంలో చేర్చకుండా రాజ్యాంగాన్ని ఉల్లంఘించిందిదన్నారు.

## తిరుమల బ్రహ్మోత్సవాలు



### 'సింహ'వాహనంపై శ్రీమన్నారాయణుడు

**తిరుమల,అక్టోబరు 6 ప్రభాతవార్తప్రతినిధి:** ఆనం దనిలయంలో కొలువైన అనంతకోటిబ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్స వమూర్తి మలయప్పస్వామి ఆదివారం ఉదయం "సింహవాహనం"పై భక్తులను కటాక్షించాడు. ఏడుకొండల్లో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్స వాల్లో మూడవరోజు ఆదివారం ఉదయం దేవదేవుడు యోగనరసింహుడు అలంకారంలో సింహవాహనాన్ని అధిరోహించి మలయప్ప స్వామి భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8గంటలకు వాహనమండపం వద్ద కర్పూర హారతుఅందుకున్న మలయప్ప స్వామివారు ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనం కల్పించారు. వాహనంముందు గజరాజులు నడుస్తుండగా భక్తజనబృందాలు కోలాటలు, భజనలు, జీయ్యం గార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తించారు. మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహార తులు సమర్పించి గోవింద నామంతో పులకిం చారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సిం హవా హనంపై కూర్చుని ఊరేగారు. అజ్ఞానంతో ప్రవ ర్తించే దుష్టులను హరించడంలో నేను,నా వాహనమైన సింహం సమానప్రయత్నంలో వుంటామని ఈ సింహనోత్స వం ద్వారా దేవదే వుడు నిరూపించారు. ఈ వాహనసేవలో పెద్ద జీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంప తులు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చక్రవర్తి, తెలం గాణ డిజిపి జితేంద్రవర్మ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.



### ముత్యపుపందిరిపై మూడునామాలదేవుడు

**తిరుమల,అక్టోబరు 6 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో శ్రీనివాసుడికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రాత్రి మలయప్ప స్వామి విశేషఅలంకారంలో ముత్యపుపందిరిపై ఊరేగారు. స్వామివారి వాహనం బయలుదేరి ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరిస్తూ భక్తుల ను కటాక్షించారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, డిఐజి షిమోషిబాజ్‌పేయి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అధికారులు పాల్గొన్నారు.

### రెండోరోజూ ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం



**తిరుమల,అక్టోబరు6 ప్రభాత వార్తప్రతినిధి:**కలియుగ వైకుం ఠంలో తొమ్మిది రోజులపాటు జరిగే సాలకట్ల బ్రహోత్స వాలలోమూడవరోజు ఆది వారం శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామికి మధ్యా హ్నం శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటలవరకు కల్యా ణోత్సవ మండపం ప్రాకారంలో వేడుకగా పాలు, తేనె, చందనం, పుసుపు, కొబ్బరిజలం సుగంధ ద్రవ్యాలతో ఆలయ అర్చకులు, జీయ్యర్‌స్వాములు వేదోక్తంగా విశేష అభిషేకం చేశారు. కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంప తులు, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం పాల్గొన్నారు.

# దసరా శరన్నవరాత్రి వేడుకలతో ఆధ్యాత్మిక శోభ

### ఆదివారం అన్ని దేవాలయాల్లో భక్తులు కిటికిట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 6:** రాష్ట్ర వ్యాప్తంగా దేవీ శరన్నవ రాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. ప్రముఖ ఆలయాల్లో అమ్మవారు వివిధ ఆలంకరణలో దర్శనమిస్తున్నాయి. ఆదివారం కావడంతో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఊరూరా ఏర్పాటు చేసిన మండపాల్లో నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. నిర్మల్ జిల్లా బాసర శ్రీజ్ఞాన సరస్వతి ఆలయంలో శారదీయ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా కుష్మాండా దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఓరుగల్లు శ్రీభద్రకాళి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. మహాలక్ష్మీ అలంకరణలోని జగన్మాతను భక్తులు దర్శించుకున్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శ్రీదేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

శ్రీలక్ష్మీ తాయారు అమ్మవారు గజలక్ష్మీ అలంకరణలో భక్తులకు దర్శనమిమచ్చారు. యాదాద్రి అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీలలితాదేవి అలంకారంలోని అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. రెండో బాసరగా ప్రసిద్ధి పొందిన సిద్దిపేట జిల్లా వర్గల్ విద్యా సరస్వతి ఆలయంలో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గౌరీదేవి అలంకరణలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

**రూ.6.66 కోట్లలో అమ్మవారి ముస్తాబు**

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అక్షరాల 6 కోట్ల 66లక్షల 66వేల 666 రూపాయాల 66 పైసలతో అమ్మవారిని అలంకరించారు. తమిళనాడు రాష్ట్రం నుంచి ప్రత్యేక వ్యక్తులను రప్పించి రూ.50 నుంచి మొదలు కొని రూ.500ల నూతన కరెన్సీ నోట్లతో వివిధ రూపాల్లో మలిచి గర్భాలయంతో పాటు దేవాలయంలో అలంకరించారు. హైదరాబాద్ వనస్థలిపురంలోని శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి బ్రహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.కరీంనగర్‌లో మెహర్‌నగర్‌లో దుర్గామాత మండపం వద్ద అమ్మవారికి ప్రత్యేక హోమం నిర్వహించారు.

# రుణమాఫీపై మా వాగ్దానాన్ని నెరవేర్చాం

### 27 రోజుల్లో 22.22 లక్షల రైతులను రుణవిముక్తులను చేశాం

### రైతులకు చెందిన రూ.17,869 వేల కోట్ల రుణాలు మాఫీ చేశాం

### ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లేఖ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 6:** రుణమాఫీ వాగ్దానంతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ దానిని నెరవేర్చ లేని... రైతులు రుణమాఫీకి ఎదురుచూస్తు న్నారంటూ మహారాష్ట్ర ఎన్నికల సభలో ప్రధాని నరేంద్రమోడీ చేసిన విమర్శలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుపట్టారు. రుణమాఫీని తమ ప్రభుత్వం ఏ విధంగా చేసిందో ఆదివారం సాయంత్రం లేఖ ద్వారా ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి తెలియజేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ వాగ్దానాన్ని నెరవేర్చిందని, క్షేత్ర స్థాయి పరిస్థితులను భిన్నంగా వచ్చిన మీ ప్రకటన వేదనకు గురి చేసిందని, ఆశ్చర్యానికి గురి చేసిందని లేఖలో తెలిపారు. తెలంగాణలో రూ.2లక్షల వరకు రైతులకు ఉన్న రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేసిందని వివరించారు. తొలుత 2024 జూలై 18న రూ.లక్ష వరకు రుణాలున్న 11,34,412 మంది రైతుల ఖాతాలకు రూ.6,034.97 కోట్లను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసిందని తెలిపారు. తర్వాత జూలై 30వ తేదీన 6,40,823 మంది రైతుల రుణ ఖాతాలకు రూ.6,190.01 కోట్లను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసిందని పేర్కొన్నారు. ఆగస్టు 15వ తేదీన 4,46,832 మంది రైతుల రుణ ఖాతాలకు రూ.5,644,24 కోట్లను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసిందని తెలిపారు. మొత్తం 22 లక్షల 22వేల 67 మంది రైతులకు రూ.17వేల 869.22 కోట్లు రుణమాఫీ చేశామని పేర్కొన్నారు.

27 రోజుల్లో వ్యవధిలోనే 22,22,067 మంది రైతులను రుణవిముక్తులను చేశామని తెలిపారు. 2లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు కూడా రుణమాఫీ వర్తింప చేస్తామని, రూ.2లక్షలకు పైగా (పైన) ఉన్న మొత్తాన్ని రైతులు చెల్లిస్తే రూ.2లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తామని తెలిపారు. రుణమాఫీ కోసమే మా ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు కేటాయించిమని తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరగాలనే ఉద్దేశంతో రూ.31వేల కోట్ల వరకు వెచ్చించేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. కాంగ్రెస్ రైతు రుణమాఫీకి సంబంధించిన హామీని వచ్చిన ఏడాదిలోపే అమలు చేశామని గుర్తు చేశారు. రుణమాఫీ ద్వారా రైతుల పట్ల మా అంకితభావాన్ని చాటుకున్నామన్నారు.వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చేలా ఇతర రాష్ట్రాలకు ఉదాహరణగా రుణమాఫీ నిలుస్తుందని తెలిపారు.. తెలంగాణ రైతుల సంక్షేమాన్ని ప్రోత్సహించే ఈ ప్రయత్నంలో మీ పూర్తి సహకారం కోరుతున్నామని ప్రధాని నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేశారు. రైతుల రుణమాఫీకి చెందిన పూర్తి వివరాలను తెలంగాణ అధికారిక వెబ్‌సైట్‌లో పూర్తి పారదర్శకతతో ఉంచామని వెల్లడించారు. రాష్ట్రంలో సాగు రంగంపై ఆధారపడిన వారు మోస్తున్న ఆర్థిక భారం నుంచి ఉపశమనం కలిగించేందుకు సహకరించాలని ప్రధాని కోరారు. తెలంగాణ రైతులకు మద్దతు నిలవాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# హమాస్ చీఫ్ జాడపై ఖతార్ ఆందోళన!

**దోహా, అక్టోబరు 6:** ఇజ్రాయెల్‌లో అక్టోబరు ఏడు దాడులకు రూపకర్త హమాస్ చీఫ్ యాహ్యాసిన్వర్ జాడ మిస్టరీగా మారింది. సిన్వర్ బతికే ఉన్నాడా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలోనే సిన్వర్‌కు సంబంధించి ఖతార్ కీలక సమాచారం ప్రకటించింది. గతవారం రోజులుగా సిన్వర్ తమకు టచ్‌లో లేరని వెల్లడించింది. బందీలకుటుంబాల విడుదల ఒప్పందంలో ఇజ్రాయెల్ హమాస్‌కు ఆ దేశం మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. అయితే హెజ్‌బొల్లాలోనికీలక నేతలను ఐడిఎఫ్ వరుసగా మట్టుపెడుతోంది. దీనితో సిన్వర్ ఫోన్ కాల్స్‌లోకాకుండా ఉత్తరాల ద్వారా తమతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ఖతార్ వెల్లడించింది. అయితే వారం రోజులుగా ఒప్పందంపై చరనచలగురించి సిన్వార్‌నుంచి స్పందన లేదని నాటినుంచి ఇప్పటివరకూ ఆతడినుంచి ఎలాంటి సమాచంరతమకు అందలేదని అధికారులు ఎన్12 అనే మీడియాకు తెలిపారు. కానీ సిన్వర్ సజీవంగానే ఉన్నట్లు భావిస్తున్నామన్నారు. ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతుండటంతో బందీల విడుదల ఒప్పందం ఖతార్‌కు సవాల్‌గా మారింది. అంతకుముందు యాహ్యాసిన్వర్ జాడ తెలిసినప్పటికీ ఇజ్రాయెల్‌మాత్రం ఆతడిని మట్టుబెట్టకుండా వదిలేసింది. ఆతడు బందీలను రక్షణ కవచంలా వాడుకోవడమే అందుకు కారణంగా తెలుస్తోంది. ఒకవేళ సిన్వర్‌పై దాడికియత్నిస్తే బందీలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుందన్న అనుమానంతో ఐడిఎఫ్ ఆగిపోయిందని తెలుస్తోంది. సుదీర్ఘకాలంగా ఆతడి కదలికలు లేకపోవడంతోసిన్వర్‌మృతిచెంది ఉంటాడనే ఇజ్రాయెల్‌భావిస్తోంది. కానీ ఈ వాదనను బలపరిచే ఆధారాలేవీ వారివద్దలేవు. ఈ క్రమంలోనే హెజ్‌బొల్లా అధినేత నస్రల్లాపై దాడిజరిగిన విషయం తెలుసుకున్న సిన్వర్ సురక్షితప్రాంతానికి తరలివెళ్లినట్లు మీడియా కథనాలు వెలువడుతున్నాయి. వారంరోజులుగా ఆతడినుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని ఖతార్ వెల్లడించింది.



### తిరుమలలో భారీగా కొత్త సంస్కరణలు

### తగ్గనున్న విఐపిల సంస్కృతి

### టిటిడిలో రివర్స్ టెండరింగ్ రద్దు

# పుణ్యక్షేత్రానికి పూర్వ వైభవం

**తిరుమల, అక్టోబరు 6, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవ స్థానంలో గత ఐదేళ్ల ప్రభుత్వ పాలన నుండి ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం పెద్దలు ప్రక్షాళన మొదలు పెట్టారు. ఇప్పటికే టిటిడిలో కీలకమైన సమర్థులైన ఉన్నతాధికారులను నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం రాత్రి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి శనివారం ఉదయం తిరుమలలో టిటిడి అధికారులతో సమావేశం నిర్వ హించారు. ఇదివరకటిలాగా కాకుండా ఇప్పుడు తిరు మలలో పవిత్రతను కాపాడాలని, భక్తుల అభిప్రా యాలు సేకరించి తదనుగుణంగా సౌకర్యాలు కల్పన, పాలనఉండాలని నిర్ధేశించారు. లడ్డూప్రసా దంతో బాటు అన్నప్రసాదం నాణ్యత మెరుగు పరచడమేగాక ఈ ప్రసాదాల తయారీకి 75లక్షల రూపాయలు వ్యయంతో అధునాతన పరిశోధనశాల (ల్యాబటరేటరీ)ఏర్పాటు దిశగా అడుగులుపడుతు న్నాయి. ఈ ల్యాబ్ రావడం వల్ల లడ్డూల తయారీకి వినియోగించే నెయ్యి గాక ఇతరత్రా ఆహార పదా ర్థాలు, అన్నప్రసాదాలు నాణ్యత పరీక్షించే అవకాశం కలుగుతుంది.

తిరుమలక్షేత్రం పవిత్రతకు పూర్వవైభవం తీసుకు వచ్చే దిశగా సిఎం చంద్రబాబు ఆదేశాలివ్వడం ఇప్పుడు అధికారుల్లో సంచలనంగా మారింది. అన్నదానం, ప్రాణదానం కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి వీటిని దాతల సహకారంతో మరింతగా కొనసాగించేలా చూడాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. క్యూలైన్‌ల వ్యవస్థను చక్కదిద్ది భక్తులకు వీలైనంత వరకు త్వరగా సంతృప్తికర స్వామివారి దర్శనం కల్పించాలని, విఐపిల రాకసమయంలో హడావుడి ఉండకూడదని, విఐపిల సంస్కృతి తగ్గాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. సామాన్యభక్తులకు మెరుగైన సేవలందించాలని, వారి అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని పనులు చేయాలనేది సిఎం అన్నారు. అంతేగాక గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో ధార్మికసంస్థ టిటిడిలోనూ రివర్స్‌టెండరింగ్ విధానంతో వెంకన్న ఖజానాను లూటీచేశారనే ఆరోపణల నేపధ్యంలో సిఎం పర్యటన అనంతరం టిటిడి ఇఒ శ్యామలరావు 1/10/24 ఆర్‌ఓసి నంబర్ టిటిడి-222021 (31)27/2020-సిఇ (డిబి)-టిటిడి ఉత్తర్వులు విడుదల చేస్తూ రివర్స్‌టెండరింగ్ విధానాన్ని టిటిడిలో రద్దుచేయడం ప్రక్షాళనలో ఒకభాగంగా మారిందని టిటిడి ఉద్యోగులు చర్చించుకుంటు న్నారు.

ఇప్పుడు రివర్స్‌టెండరింగ్ రద్దుతో శ్రీవారి సొమ్మును సంరక్షించగలిగారని శ్రీవారి భక్తులు కూడా సానుకూలవ్యాఖ్యలు చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో కూడా భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం అమలుచేయా లని రాష్ట్రమంత్రి ఆనంకు సిఎం చంద్రబాబు సూచించడం మరింతగా ప్రక్షాళనలో ఒకభాగమేనని ఆసక్తికర చర్చగా మారింది. తిరుమల పర్యావరణ పరిరక్షణ,ప్రశాంతత నెలకొల్పేందుకు టిటిడి అధికారులు అడుగులేస్తున్నారు.ఇక దేశవిదేశాల నుండి ప్రముఖులు ఎవరైనా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తే దేవుని సేవకంటే విఐపిల సేవలో వారితో కలసి ఫోటోలు దిగడం, వారిని గెస్ట్‌హౌస్‌ల నుండి ఆలయానికి తీసుకురావడం, తిరిగి సాగనంపడం వంటి ఆర్భాటాలకు, హడావుడికి కాకుండా కేవలం స్వామి వారి ఆశీస్సులందుకునే వరకే పరిమితం కావాలని ఆదేశించారు. వారితో కలసి అధికారులు ఫోటోలు దిగడం, వారికి మరింతగా ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా తమ ఉనికి చాటుకునేలా చూడటం వంటి ఆర్భాటాలకు దూరం కావాల్సిందే. భక్తులపట్ల గౌరవం చూపాలని, దురుసుగా ప్రవర్తించకూడదని సిఎం బాబు స్పష్టమైన సంకేతాలిచ్చారు.

ఇప్పుడు తిరుమలతిరుపతిదేవస్థానంలో ప్రక్షాళన మరింతగా చేపట్టడంలో భాగంగా మరీ రానున్న రోజుల్లో ప్రముఖుల పర్యటనలో టిటిడి అధికారులు ఎలా వ్యవహరిస్తారనేది చూడాల్సిందే. ఇదిలా ఉండగా తిరుమలలో భక్తులను పలకరించి గ్యాలరీల్లో, క్యూలైన్లలో అందుతున్న సౌకర్యాలపై స్వయంగా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పలకరించి అభి ప్రాయం తీసుకోవడం మరో విశేషం. బ్రహ్మోత్స వాల వేళ గ్యాలరీల్లో భక్తులకు ఇంకామెరుగైన సదుపాయాలు కల్పించాలా, తాగునీరు. అన్నప్రసా దాలు, కాఫీ,పాలు,మజ్జిగ అందుతున్న వివరాలను తెలుసుకున్నారు.



### బంగ్లాపై విక్టరీతో భారత్ బోణీ

### తొలి 20 మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో బంగ్లా ఓటమి

**గ్వాలియర్, అక్టోబరు 6:** బంగ్లాదేశ్‌తో టి20 సిరీస్‌ను భారత్ విక్టరీతో బోణీచేసింది. భారత బౌలర్లను బంగ్లాదేశ్ బ్యాటర్లు ఏదశలోను అడ్డుకోలేకపోయారు. 19.5 ఓవర్లలోనే 127 పరుగులకు కుప్పకూలింది. మ్యాచ్‌లో ముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన బంగ్లాదేశ్ కనీసం 20 ఓవర్లుకూడా బ్యాటింగ్‌చేయలేకపోయింది. భారత బౌలర్ల దెబ్బకు 19.5 ఓవర్లలోనే 127 పరుగులకు కుప్పకూలింది. ఆ తర్వాత భారత్ మూడు వికెట్లుకోల్పోయి 11.5 ఓవర్లలోనే లక్ష్యం ఛేదించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా ఆటగాళ్లకు భారత్ పేసర్ అర్షదీప్‌సింగ్ షాక్ ఇచ్చాడు. తాను విసిరిన ఏడు బంతుల్లోనే ఓపెనర్లు ఇద్దరినీ ఔట్‌చేసాడు. ఆ తర్వాత వరుణ్‌చక్రవర్తి కూడా వికెట్ల వేటను ప్రారంభించాడు. దీనితో బంగ్లాదేశ్ బ్యాటర్లు పరుగులుచేసేందుకు చాలా ఇబ్బందిపడ్డారు. ఈ ఒత్తిడిలో వరుసగా వికెట్లు కోల్పోయారు. అయితే చివరిలో మెహిదీ హసన్ మిరాజ్ 32 బంతుల్లో 35 పరుగులుచేసి నాటౌట్‌గా రాణించడంతో బంగ్లాదేశ్ స్కోరు 120 పరుగుల మార్కును దాటింది. చివరకు 19.5 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో అర్షదీప్‌సింగ్ 3, వరుణ్‌చక్రవర్తి మూడు వికెట్లు తీయంగా మయాంక్ యాదవ్, హార్ధిక్‌పాండ్యా, వాషింగ్టన్‌సుందర్ తలొక వికెట్‌తీసారు. ఆ తర్వాత స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత బ్యాటర్లు ధాటిగాబ్యాటింగ్‌చేసారు. ఎప్పుడెప్పుడు మ్యాచ్ ముగిద్దామా అన్నట్లు చెలరేగిపోయారు. స్కోరు బోర్డు పరుగులు తీసింది. అభిషేక్‌శర్మ ఏడు బంతుల్లో 16 పరుగులు, సంజూశాంసన్ 19 బంతుల్లో 29 పరుగులు, సూర్యకుమార్ యాదవ్ 14 బంతుల్లో 29పరుగులతో వేగంగా స్కోరు రాబట్టారు. చివరిలో హార్ధిక్ పాండ్యా 16 బంతుల్లో 39 రన్స్, అరంగేట్రప్లేయర్ నితీశ్‌రెడ్డి 15 బంతుల్లో 16 పరుగులు లాంఛనాన్ని పూర్తిచేసారు. దీనితోభారత్‌మరో 49 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. సిరీస్‌లోభాగంగా రెండోటి 20 మ్యాచ్ ఈనెల 9వ తేదీ ఢిల్లీవేదికగా జరుగుతుంది. మూడోటి20 మ్యాచ్ ఈనెల 12వ తేదీ హైదరాబాద్‌లోజరుగుతుంది.

# గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా?

>> ఈ ఏడాది జూన్‌లో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే. ప్రిలిమ్స్ అనంతరం మెయిన్స్ పరీక్షల కోసం 1:50 నిష్పత్తిలో మెయిన్స్‌కి అభ్యర్థులను ఎంపిక చేసింది తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని 563 గ్రూప్-1 పోస్టుల కోసం ప్రభుత్వం గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. నోటిఫికేషన్ అనంతరం ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించి ఫలితాలను ప్రకటించిన అనంతరం.. మెయిన్స్ పరీక్షల కోసం 1:50 మెరిట్ ప్రకారం అభ్యర్థులను టీజీపీఎస్సీ ప్రకటించింది. ప్రిలిమ్స్ ఫలితాల అనంతరం ప్రిలిమ్స్ కీతోపాటు గ్రూప్-1 నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో గత గురువారం, శుక్రవారం రెండు రోజులపాటు హైకోర్టులో సింగిల్ జడ్జి వాదనలు విన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును ఈ నెల 14కి రిజర్వు చేశారు. 14న .. గ్రూప్-1 నోటిఫికేషన్‌తోపాటు, ప్రిలిమ్స్ కీని సవాల్ చేస్తూ హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు కాగా.. పిటిషన్లపై జస్టిస్ పుల్లా కార్తీక్ విచారణ చేపట్టారు. గురువారం హైకోర్టులో జరిగిన వాదనల సందర్భంగా.. గ్రూప్-1 పరీక్షల కీపై అభ్యంతరాలను స్వీకరించామని, వాటిని ఆయా సబ్జెక్టుల వారీగా నిపుణుల కమిటీకి పంపి.. వారు ఆమోదించిన తరువాతనే ఫలితాలను విడుదల చేసినట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హైకోర్టుకి నివేదించింది. త్వరలో మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయని, ఈ దశలో కోర్టులు జోక్యం చేసుకోరాదని, దీనివల్ల అభ్యర్థులకు తీవ్ర నష్టం కలుగుతుందని పేర్కొంది. గ్రూప్-1 పోస్టుల భర్తీ నిమిత్తం 2022లో జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయకుండా మరో నోటిఫికేషన్‌ను జారీ చేయడం చెల్లదని, ప్రాథమిక కీలో తప్పులున్నాయని, వాటిని సవరించాలన్న అభ్యంతరాలను పట్టించుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు రెండు వేర్వేరు పిటిషన్‌లు దాఖలు చేశారు.

ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్ రెడ్డి, టీజీపీఎస్సీ తరపున ఎం రాంగోపాల్‌రావులు వాదనలు వినిపిస్తూ.. పరీక్షలు రాసిన 3 లక్షల మంది నుంచి ప్రిలిమ్స్ కీపై భౌతికంగా 721, ఆన్‌లైన్ ద్వారా 6470 అభ్యంతరాలు వచ్చాయని తెలిపారు. వాటిని నిపుణుల కమిటీ పరిశీలించిందన్నారు. ప్రధానంగా ఉన్న వాటిని పరిగణనలోకి తీసుకుని కమిటీ సిఫారసుల మేరకు రెండు ప్రశ్నలను తొలగించి కీని విడుదల చేశామని వివరించారు. పిటిషనర్ల తరపున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. 2022లో జారీ చేసి నోటిఫికేషన్‌ను రద్దు చేయకుండా మరో నోటిఫికేషన్‌ను జారీ చేయడం చెల్లదని, ప్రాథమిక కీలో తప్పులున్నాయని వాటిని సవరించాలన్న అభ్యంతరాలను కూడా పట్టించుకోలేదని కోర్టుకు తెలిపారు. టీజీపీఎస్సీ వెలువరించిన తుది కీలో కూడా 7 ప్రశ్నలకు సమాధానాలు తప్పుగా ఉన్నాయని పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదించారు. ఈ ప్రశ్నలను తొలగించి తాజా కీని రూపొందించి అభ్యర్థుల తుది జాబితాను సిద్ధం చేయాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం తీర్పు రిజర్వు చేసింది.

టీజీపీఎస్సీ ప్రకటించిన ప్రిలిమ్స్ ఫలితాల్లో తెలుగు అకాడమీ జవాబులను ప్రామాణికంగా తీసుకోకుండా ఇతర ప్రైవేటు వ్యక్తులు రాసిన పుస్తకాల నుంచి, వీకీపీడియా నుంచి జవాబులను స్వీకరించడంపై అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. జేఎల్ పరీక్షలతోపాటు ఇతర కొన్ని పోటీ పరీక్షలకి తెలుగు అకాడమీ పుస్తకాలను ప్రామాణికంగా తీసుకుంటే.. టీజీపీఎస్సీ మాత్రం ప్రైవేటు పుస్తకాలను ప్రామాణికంగా చూపడం ఎంటని అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు. మొదటి నోటిఫికేషన్ 503 పోస్టులకి జారీ చేయగా.. నోటిఫికేషన్‌ను రద్దు చేయకుండానే మరో 60 పోస్టులను యాడ్ చేస్తూ మరో నోటిఫికేషన్‌ను జారీ చేశారు. దీంతో రెండోసారి 1.73 లక్షల మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు. తెలుగు అకాడమీ ప్రామాణికంగా జవాబులను ఫైనల్ చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. దీనిని అమలు చేయాలని కోర్టు ఆదేశిస్తే.. తిరిగి ప్రిలిమ్స్ ఫలితాలను సవరించాల్సి వస్తుంది. దాంతోపాటు మెయిన్స్‌కి అర్హత సాధించే అభ్యర్థులు కూడా మారుతారు. ఇప్పుడు అర్హత లేని వారు కొత్తగా అర్హత సాధించే అవకాశం ఉంటుంది.. అలాగే ఇప్పటికే అర్హత సాధించిన వారు కొందరు అర్హత కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అయితే ఇది చేయడానికి టీజీపీఎస్సీకి సమయం పడుతుంది. కనీసం 10 నుంచి 15 రోజుల సమయం పట్టే అవకాశం ఉంటుంది. మొదటి నోటిఫికేషన్‌కి దరఖాస్తు చేసుకున్న వారిని 563 పోస్టులకి అర్హులను చేయాలని.. అలాగే రెండో విడతలో దరఖాస్తు చేసుకున్న 1.73 లక్షల మందిని కేవలం 60 పోస్టులకే అర్హులుగా ప్రకటించాలని కోరుతున్నారు. దీనిపై తీర్పు ఇచ్చిన తిరిగి ఫలితాలను మార్చాల్సి వస్తోంది. ఎటొచ్చి ఉన్న సమస్యల నేపథ్యంలో ఈ నెల 14న సింగిల్ జడ్జి ఇచ్చే తీర్పు ఆధారంగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతాయా? లేదా? అనేది ఆధారపడి ఉంది. ఒకవేళ మెయిన్స్ పరీక్షలు వాయిదా పడితే వచ్చే ఏడాది(2025) ఫిబ్రవరిలో నిర్వహించే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అందుకు కారణం డిసెంబర్‌లో గ్రూప్-2 పరీక్షలు ఉండటంతోపాటు ఇతర పరీక్షలు ఉన్నందున ఫిబ్రవరిలో నిర్వహించే అవకాశం ఉంటుందనే వాదనలు వినపడుతున్నాయి.

### స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

### తిరుమలేశుని దర్శించిన తెలంగాణ డిజిపి

**తిరుమల,అక్టోబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేం కటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు పలువురు





ప్రముఖులు తెలిపారు. బ్రహ్మోత్స వాల సమయంలో ఏడుకొండలస్వామిని దర్శించుకోవడం మనసు ఆనందంగా ఉంద న్నారు. ఆదివారం ఉదయం హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ చక్రవర్తి, కేంద్రమంత్రి శ్రీనివా సవర్మ, తెలంగాణ డిజిపి జితేంద్రవర్మ కుటుం బంతో కలసి ఆదివారం ఉదయం ఆలయం లోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# వరుణ్ తేజ్ 'మట్కా' టీజర్ విడుదల



మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ తన తదుపరి చిత్రం మట్కా కోసం ఇంతకు ముందు చేయని ప్రయత్నం చేశాడు. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌లపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మించిన కరుణకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా మట్కా కింగ్‌గా ఎదిగిన ఒక సాధారణ వ్యక్తి యొక్క ప్రయాణాన్ని వివరిస్తుంది. విజయవాడ రాజ్ యువరాజ్ థియేటర్‌లో అభిమానుల సమక్షంలో మట్కా టీజర్ విడుదలైంది. ఈ సందర్భంగా వరుణ్‌తేజ్ మాట్లాడుతూ, అమ్మవారి దీవెనలు కావాలని విజయవాడలో మా సినిమా టీజర్‌ను విడుదల చేయాలనకున్నాం అందులో మీ అందరి చేతుల ద్వారా విడుదల చేయడం ఆనందంగా ఉంది. అభిమానులు మా కుటుంబ సభ్యులు బాబాయ్, పెద్దనాన్న అందరికీ థాంక్స్.1960లో వైజాగ్‌లో జరిగే కథ, టీజర్‌లో కొంత చూశారు. ట్రైలర్‌తర్వాత కథ గురించి ఇంకా విషయాలు తెలుస్తాయి.గర్వంగా చెప్పుకోదగ్గ సినిమా మట్కా అవుతుందని చెప్పగలనని అన్నారు.

దర్శకుడు కరుణకుమార్ మాట్లాడుతూ, దేవి నవరాత్రుల సందర్భంగా మీ ముందు రిలీజ్ చేయాలని టీజర్ రిలీజ్ చేశాం. వరుణ్‌ని ఇప్పటి వరకు చూడని విధంగా చూస్తారు నవంబర్ 14న థియేటర్‌లో సినిమా చూడండని అన్నారు.

నిర్మాత రజనీ తాళ్లూరి మాట్లాడుతూ.ఈ సినిమా కథ దర్శకుడు వరుణ్‌తేజ్‌ను దృష్టిలోపెట్టుకుని రాశారు. వరుణ్ చాలా బాగా చేశారు. ఇందులో 6సాంగ్స్, 9ఫైట్లు వున్నాయి.నవంబర్14 సినిమా చూసి ఎంజాయ్ చేయండని అన్నారు.

నిర్మాత విజయేంద్ర రెడ్డి మాట్లాడుతూ.ఈ కథ వరుణ్‌కోసం అన్నట్లనిపించిది మంచి కమర్షియల్ ఎంటర్‌టైనర్. ఇంతముందు ఓ లెక్క ఈ సినిమా నుంచి వరుణ్ కటౌట్ మరో లెక్క. జీవి.ప్రకాష్ సంగీతం అద్భుతంగా ఇచ్చారని అన్నారు.

ఈ టీజర్ ఒక ఉత్తేజ కరమైన ప్రమోషనల్ జర్నీకి నాంది పలికి సినిమా చుట్టూ గణనీయమైన సంచాలాన్ని సృష్టిస్తుంది. భవిష్యత్ ప్రమోషన్‌లలో కథానాయకుడి ఆర్క్‌ను అన్వేషించడానికి ఎదురుచూస్తున్నం దున అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఇంత భారీ అంచనాలతో మట్కా నవంబర్ 14న విడుదల కానుంది.

# 'అభిమాని' మూవీ గ్లింప్స్



సినీ జర్నలిస్ట్, నిర్మాత సురేష్ కొండేటి సోషల్ మీడియాలో చాలా పాపులర్ అయ్యారు. సురేష్‌కొండేటి హీరోగా అభిమాని అనే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. నూతన సంవత్సరం సందర్భంగా ఆ సినిమా అనౌన్స్ చేశారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా మూవీ టీం ఒక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. అభిమాని ది డైజైర్ ఆఫ్ ఏ ఫ్యాన్ (ఓ అభిమాని కోరిక) అనే ట్యాగ్‌లైన్‌తోనే సినిమా తెరక్కెంది. భూలోకం, యమలోకం చుట్టూ తిరిగే కథతో ఈ చిత్రం రానుందని అర్థమవుతోంది. ఈ చిత్రానికి రాంబాబు దోమకొండ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్‌కే రహ్మాన్, కంద సాంబశివరావు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అయితే, అభిమాని చిత్రం త్వరలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలో సురేష్ కొండేటి పుట్టిన రోజు (అక్టోబర్ 6) సందర్భంగా దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు చేతుల మీదుగా గ్లింప్స్ రిలీజైంది.

దర్శకుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ, ఇప్పుడు సురేష్ కొండేటి ప్రధాన పాత్రలో నటించిన 'అభిమాని' మూవీ గ్లింప్స్ చూడడం జరిగింది. చాలా బాగుంది. 'అభిమాని' అనే టైటిల్ చాలా ఆరోగ్యకరంగా, చాలా బాగుంది. అభిమాని అంటే కేవలం ఫస్ట్‌డే ఫస్ట్ షోకి వెళ్లి సినిమా చూసి కాగితాలు ఎగరేయడం కాదు. తన అభిమాన హీరో చేసే మంచి కార్యక్రమాలు, వారిలో ఉన్న మంచి లక్షణాలు, వారు ఎంతకష్టపడి పైకి తెచ్చారో తెలుసుకుని, తాను పాటిస్తూ పదిమందికి చెప్పాలి. అదే ఈ సినిమా యొక్క ముఖ్యఉద్దేశం అని చెప్పారు. నటుడిగా సురేష్ కొండేటీ బిజీ అవ్వాలని కోరుకుంటూ ఆల్‌ది బెస్ట్ సురేష్ అన్నారు.

డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ, నేను డైరెక్టర్ చేసిన 'అభిమాని' మూవీ గ్లింప్స్ దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు చేతులుమీదుగా విడుదల కావడం నాకు చాలా హ్యాపీగా వుంది. నామీద నమ్మకంతో సినిమాను ప్రొడ్యూస్ చేసిన ఎస్‌కె. రెహమాన్‌గారికి, కందా సాంబశివరావుకి, చాలా చాలా థాంక్స్. అలాగే మా అభిమాని మూవీ గ్లింప్స్ విడుదల చేసిన దర్శకేంద్రని మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.అక్సా ఖాన్ మాట్లాడుతూ, నేను నటించిన అభిమాని మూవీ గింప్స్ దర్శకుడు రాఘవేంద్రరావు చేతుల మీదుగా విడుదల కావడం మా టీం అందరికీ హ్యాపీగా వుంది నన్ను ఈ పాత్రకు ఎంపిక చేసి టీంకి, ప్రేక్షకుల సపోర్టు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.సురేష్ కొండేటి మాట్లాడుతూ, దర్శకుడు రాఘవేంద్రరావు నా పరిచయం కొన్ని దశాబ్దాలనాటిది. పంపిణీదారుడుగా నా కెరీర్‌మొదలైంది. రాఘవేంద్ర పర్యవేక్షణలో వచ్చిన స్టూడెంట్ నం.1తో రాజమౌళి దర్శకుడిగా పరిచయమయ్యారు.ఈ సినిమా వెస్ట్ గోదావరి డిస్ట్రిక్‌లో నేను పంపిణీచేశాను. నిర్మాతగా మారాను,ఫిల్మ్ జర్నలిస్టుగా ఉన్న నన్ను సినిమా ఇండస్ట్రీలో నిలబడేలా చేసింది రాఘవేంద్ర గారే.అలాంటి రాఘవేంద్రరావు చేతుల మీదుగా అభిమాని సినిమా గ్లింప్స్ విడుదల కావడం ఎంతో ఆనందంగా ఉంది. ఇందులో నాది ప్రధాన పాత్ర రాఘవేంద్ర ఆశీస్సులతో ఈ సినిమా మంచి విజయం పొందుతున్నందని, నటుడిగా నేను మరోస్థాయికి చేరుకోవడానికి ఆ విజయం దోహదం చేస్తుందని భావిస్తున్నానని అన్నారు.

బాబు

# 'త్రికాల' టైటిల్ పోస్టర్ రిలీజ్



శ్రద్ధాదాస్, అజయ్, మాస్టర్ మహేంద్రన్ ప్రధానపాత్రధారులుగా రిత్విక్ సిద్ధార్థ్ సమర్పణలో మినర్వా పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న భారీ చిత్రం 'త్రికాల'. 'స్కిప్ట్ ఆఫ్ గాడ్' ట్యాగ్‌లైన్ మణి తెల్లగూటి దర్శకత్వంలో రాధికా శ్రీనివాస్ నిర్మాతగా, శ్రీ సాయి దీప్ చాట్ల, వెంకట్ రమేష్ దాది, ఓంకార్ పవన్‌లు సాహ్ నిర్మాతలుగా ఈ చిత్రాన్ని నిర్మించారు. చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్‌కార్యక్రమాలను పూర్తి చేసుకుంటోంది. విజువల్ గ్రాఫిక్స్‌కు ఎంతో ప్రాధాన్యమున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

భారీ బడ్జెట్‌తో ఫాంటసీ, హారర్ జోనర్ మూవీగా కుమారి ఖండం నేపథ్యాన్ని ఆధారం చేసుకుని, నేటి కాలానికి తగ్గట్టుగా మార్పులు చేర్పులు చేసి సినిమాను తెరకెక్కించారు. కుమారి ఖండాన్ని పరిచయం చేస్తూనే మూలకథకు పురాణ నేపథ్యంతో పాటు నూతన హంగులను అద్దుతూ టీమ్ సినిమాను ఆవిష్కరించింది. దేవి చిత్రంలో బాల నటుడిగా మెప్పించిన మహేంద్రన్ ఈ చిత్రంతో ప్రధానపాత్రదారుడుగా మీ ముందుకు వస్తున్నారు. సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ అందించేలా ఈ సినిమాను దర్శకుడు మణి తెల్లగూటి అండ్ టీమ్ రూపొందిస్తున్నారు. త్వరలోనే మరికొన్ని విశేషాలను తెలియజేస్తామని యూనిట్ తెలియజేసింది.

# 'మా నాన్న సూపర్ హీరో' ట్రైలర్ విడుదల



నవ దళపతి సుధీర్ బాబు నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మా నాన్న సూపర్ హీరో' టీజర్‌ను ఆవిష్కరించినప్పటి నుండి భారీ స్థాయిలో అభిమానుల్లో సందడి చేసింది. టీజర్ నిజంగానే సినిమా పూర్వాపరాలను పరిచయం చేసింది. మొదటి రెండు పాటకు కూడా మంచి ఆదరణ లభించింది. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహించగా, సిఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో వి సెల్యూలాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను ఈ రోజు ఆవిష్కరించింది. సూపర్‌స్టార్ మహేష్‌బాబు ట్రైలర్ లాంచ్ చేశారు. ట్రైలర్ ఎలా వుందంటే.. పేదరికంతో కొట్టుమిట్టాడుక్కు సాయిచంద్ డబ్బు కోసం తన కొడుకును అమ్మేయాలనే హృదయాన్ని కదిలించే నిర్ణయం తీసుకున్నాడు. సుధీర్ తనను తండ్రిలా పెంచిన సాయాజీ షిండేకి అంకిత భావంతో ఉన్నాడు.అసలు తండ్రి సుధీర్ జీవితంలోకి మళ్లీ ప్రవేశించినప్పుడు కథ రక్తికడుతుంది. డ్రామాను తీవ్రతరం చేస్తుంది. తన తండ్రికి సహాయం చేయడానికి సుధీర్ సాహసోపేతమైన అడుగు వేస్తాడు. ఇది ఊహిం చని ఇబ్బందులకు దారి తీస్తుంది. ఇందులో సుధీర్ తన పేరును మహేష్‌బాబు అని సరదాగా చెప్పుకునే చమత్కారమైన సందర్భం కూడా వుంది కూడా.దానికి సాయిచంద్ హాస్యభరితంగా సమాధానం చెప్పాడు. దర్శకుడు అభిలాష్ రెడ్డి కంకర హృదయానికి హత్తుకునేలా కథను అందించాడు. తండ్రీ కొడుకుల మధ్య బంధాన్ని చక్కగా రాసుకున్న పాత్రలు అద్భుతంగా చిత్రీకరించాయి. సుధీర్ బాబు తన పాత్రలో పూర్తిగా లీనమై, తన పాత్రకు తాజా భావోద్వేగాలను జోడించే అసాధారణ నటనను అందించాడు. సాయిచంద్, షియాజీ షిండే తమ పాత్రల్లో మెరిశారు. సుధీర్‌బాబు ప్రేమికురాలిగా ఆర్నా నటిస్తుండగా, ట్రైలర్‌లో రాజు సుందరం కూడా కనిపించాడు.



# 'హరుడు' చిత్రం గ్లింప్స్ విడుదల


శివరామరాజు ఫేమ్ వెంకట్ తొలిసారి మాస్ హీరోగా నటిస్తున్న చిత్రం హరుడు. డాక్టర్ ప్రవీణ్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాజ్ తాళ్ళూరి దర్శకుడు. షూటింగ్ పూర్తిచసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు చురుగ్గా సాగుతున్న హరుడు చిత్రం గ్లింప్స్ ప్రసాద్ ల్యాబ్‌లో విడుదల చేశారు. అనంతరం నిర్మాత డాక్టర్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, సినిమా ఈ స్థాయికి రావడానికి కారణం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేశారు. ఈ సినిమా దర్శకుడు రాజ్ తాళ్ళూరి రాత్రింబవళ్ళు పని చేశారు. హీరో వెంకట్,శ్రీహరి, సలోని, హెబ్బా పటేల్ నటించారు. ఇందులోని పాటలు ఆదరణ పొందేలావున్నాయి. జెన్నా పాటలకు సంగీతం బాగా సమకూర్చారు. ఈ రోజు విడుదలైన గ్లింప్స్ చాలా బాగున్నాయి. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.దర్శకుడు రాజ్ తాళ్ళూరి మాట్లాడుతూ,ముందుగా నిర్మాత డాక్టర్ ప్రవీణ్ రెడ్డికి థాంక్స్.ఐదు నిముషాల్లోనే కథవిని ఒకేచేశారు. నాకు దర్శకుడు టీమ్‌సపోర్ట్‌గా వుండడంతో అవుట్‌ఫుట్ బాగావచ్చింది అన్నారు. హీరో వెంకట్ మాట్లాడుతూ,హరుడు చిత్రం కమర్షియల్ ఎలిమెంట్‌తో మాస్ ఎంటర్‌టైనర్‌గా వుంటుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా 60 శాతం పూర్తయింది. నిర్మాత డాక్టర్ అయినా.. సినిమాపై తపనతో వచ్చారు. ఆయనకు మంచి హిట్ పడాలని ఆశిస్తున్నాను. నాకు పవర్ ఫుల్ రోల్ దర్శకులు ఇచ్చారు. మాస్ పాత్ర నేను మొదటిసారి చేశాను. నా పాత్రకు ధీటుగా హెబ్బా పటేల్ పాత్ర వుంటుంది. అలాగే నటశాసింగ్ మరో పాత్ర చేసింది. స్పెషల్ సాంగ్‌లో సలోని చేశారు. ఇందులో ఐదు పాటలు న్నాయి. సంగీత దర్శకుడు మణి జెన్నా మంచి బాణీలు ఇచ్చారు. మాస్ సిని మాకు ఫైట్స్ కీలకం. శివ రాజ్ మాస్టర్ బాగా కంపోజ్ చేశార న్నారు.

# 'మిస్టర్ ఇడియట్' సినిమా ట్రైలర్, సాంగ్ సక్సెస్ సెలబ్రేషన్స్



మాస్ మహా రాజ్ రవితేజ్ తమ్ముడు రఘుకొడుకు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా 'మిస్టర్ ఇడియట్'. ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జెజె ఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పీ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జెజే ఆర్ రవిచంద్ 'మిస్టర్ ఇడియట్' సినిమాను నిర్మిస్తున్నారు. గౌరీ రోణంకి దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్‌లో ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్‌కు రెడీ అవుతోంది. రీసెంట్‌గా రిలీజ్ చేసిన 'మిస్టర్ ఇడియట్' ట్రైలర్, 'కాంతార కాంతార..' లిరికల్ సాంగ్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ధృవ ఫ్యాషన్ టెక్నాలజీ కాలేజ్‌లో విద్యార్థుల కేరింతల మధ్య 'మిస్టర్ ఇడియట్' ట్రైలర్, 'కాంతా కాంతా..' సాంగ్ సక్సెస్ సెలబ్రేషన్స్ జరిపారు. ఈ కార్యక్రమంలో మూవీ టీఎం పాల్గొని తమ హ్యాపీనెస్ స్టూడెంట్స్‌తో షేర్ చేసుకున్నారు. ఈ సందర్భంగా 'రంగస్థలం' మహేష్ మాట్లాడుతూ ఎంతో మందిని స్టైలిష్‌గా మార్చే ఫ్యాషన్ డిజైనర్స్ మీరంతా మీలో ఒకరి గురించే మిస్టర్ ఇడియట్ సినిమా ఉంటుంది. నా ఫ్రెండ్స్ కూడా ఫ్యాషన్ డిజైనర్స్ ఉన్నారు. మిస్టర్ ఇడియట్ సినిమా సక్సెస్ కావలి. ఎందుకంటే ఈ సినిమా నిర్మాతకు సినిమా అంటే ఇష్టం అన్నారు. సింగర్ రాహుల్ మాట్లా డుతూ, మిస్టర్ ఇడియట్ సినిమాలో కాంతార కాంతార పాట పాడే అవకాశం రావడం రావడం హ్యాపీగా ఉంది. ఈ పాటు మీకు నచ్చిందనుకుంటున్నా. పాట ఎంత హిట్టయ్యిందో ఈ సినిమా కూడా అంతే పెద్ద సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ, మీ కాలేజ్‌కు వచ్చి మీ అందరి సమక్షంలో కాంతార కాంతార సాంగ్ సక్సెస్ సెలబ్రేషన్స్ చేసుకోవడం ఆనందంగా వుంది. ఈ సినిమా సక్సెస్ ఫుల్ సినిమాగా మారాలని కోరుకుంటున్నానని అన్నారు.

నిర్మాత జెజే ఆర్ రవిచంద్ మాట్లాడుతూ, ఈ రోజు మా మూవీ వెంట్ బాగా జరగడానికి కారణం. నా ఫ్రెండ్ వెంకట్ రెడ్డి ఆయన మా మూవీ తరపున థాంక్స్ చెబుతున్నాను. ఈ రోజు దర్శకురాలి గౌరీ పుట్టిన రోజు. ఆమెకు బర్తడే విశేస్ చెతున్నాం. ఇండస్ట్రీలో చాలా మంది వారసులుగా వచ్చి స్టార్స్‌గా ఎదిగారు.టాలెంట్ హార్డ్‌వర్క్ మాత్రం స్టార్స్‌గా నిలబెడుతుంది. మాధవ్‌లో ఆ కష్టపడే తత్వం ఉంది. అతనికి మంచి భవిష్యత్ ఉందన్నారు. డైరెక్టర్ గౌరీ రోణంకి మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ సినిమా షూటింగ్ టైమ్‌లో స్టూడెంట్స్ మాకు సపోర్టు చేశారు. మీ అందరి సపోర్టుతో మామూవీ పెద్ద సక్సెస్ అవుతుందని అన్నారు. హీరోయిన్ సిమ్రాన్ మాట్లాడుతూ. మా మిస్టర్ ఇడియట్ సినిమాలో నేను ఫ్యాషన్ డిజైనర్‌కా కనిపిస్తా. మా సినిమా నవంబర్‌లో రిలీజైంతుంది అన్నారు. హీరో మాధవ్ మాట్లాడుతూ, ధృవ ఫ్యాషన్ టెక్నాలజీ స్టూడెంట్స్ హాయ్. మీరంతా పార్టిసిపేట్ చేసినందుకు థాంక్స్. మీరు చూపి స్తున్న ఎంకరేజ్ మాటీమ్‌కు ఎంతో ఎనర్జీ ఇస్తుంది. మా మూవీ ట్రైలర్, సాంగ్ నచ్చాయని నమ్ముతున్నాం. మా సినిమాను మీరు ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు.




# 'విశ్వం' హిలేరియస్ ఎంటర్ టైనర్

## -దర్శకుడు శ్రీను వైట్ల



మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'విశ్వం'. రీసెంట్‌గా రిలీజైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై అంచనాలు మరింత పెంచింది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనెపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనెపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. గోపీచంద్, కావ్యథాపర్‌పై విడుదల రొమాటిక్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. దసరా కానుకగా విశ్వం సినిమా అక్టోబర్ 11న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీనువైట్ల మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఆ విశేషాలు

**గోపీచంద్‌తో విశ్వం ఎలా మొదలైంది?**

గోపీచంద్, నేను ఎప్పటి నుంచో సినిమా చేయాలనుకున్నాం.అందుకకే ఆయన్ను దృష్టిలో పెట్టుకుని కథ రెడీ చేసి వినిపించాను. తను సాటిస్‌పై అయి షూట్‌కు వెళదాం అన్నారు. నా శైలిలోకి రావాలంటే 8 నెలలు పడుతుందని టైం తీసుకున్నా. అంతా బాగా వచ్చాక అభిరుచిగల నిర్మాత దోనెపూడి చక్రపాణితో పాటు విశ్వప్రసాద్ జాయిన్ అయ్యాక సినిమాకు మరింత బలం చేకూరింది అందుకే యాక్షన్ హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ చేయాలని డెప్త్ లోకి వెళ్లి ఈ సినిమా చేశాను.

**గోపీచంద్ యాక్షన్ మార్క్ వుంటుందా, మీ తరహా ఎంటర్‌టైన్ వుంటుందా?**

యాక్షన్‌తోపాటు హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్ మూవీగా వుంటుంది.

**పాప చుట్టూ కథ తిరుగుతుందా?**

ఇందులో పాప పాత్ర కీలకంగా వుంటుంది.

**విశ్వం టైటిల్ గురించి చెప్పండి?**

ఏదో టైటిల్ పెట్టాలని కాకుండా కథ ప్రకారమే పెట్టాం. విశ్వంలో చాలా సీక్రెట్ వుంటాయి. అలాగే ఈ విశ్వంలో కూడా చాలా విషయాలుంటాయి.

**కోవిడ్ తర్వాత దర్శకుల ఆడియెన్స్ టేస్ట్‌రిత్యా చాలా మార్చుకోవాల్సి వచ్చింది. మీరెలా అప్‌డేట్ అయ్యారు?**

గ్యాప్ వచ్చినా నేను ఎక్కడున్నా సినిమాలు చూస్తూ వస్తున్న మార్పులు గమనిస్తూనే వుంటాను. వీటితోపాటు నా శైలిలో ఎంటర్‌టైన్‌మెంట్ ఎలా చెప్పాలో ఎక్కువ స్టగుల్ అయ్యాను.

**గ్యాప్ తీసుకోవడం, సెట్ చేసుకోవడానికి కారణం?**

నేను గ్యాప్ తీసుకున్నా నా శైలిగురించి సోషల్‌మీడియాలో చర్చ జరుగుతుంది. ఫ్రెష్ థీమ్‌తో రావాలని కొంత టైం తీసుకున్నా.

**విశ్వంలో మెయిన్‌థీమ్స్ ఏమిటి? ప్రేక్షకుల సహజత్వం కోరుకుంటున్నాగదా?**

పదేళ్లనాడు హీరో తెలివితేటలు ఏదైనా సాధించగలగడం అనే కథలు వచ్చాయి. ఈ సినిమా అలా ఉండదు. బర్నింగ్ ఇష్యూ. మేకింగ్ వినూత్నంగా వుంటుది నాకు, గోపీకు చాలా ఫ్రెష్ సినిమా అవుతుంది.

**సంగీత దర్శకుడు భరద్వాజ్‌ను తీసుకోవడానికి కారణం?**

తను గతంలో ఓ పాట చేయమంటే బాగా చేశాడు. ఇప్పుడు ఇతను కరెక్టైనా అని అన్నారు. ఆయన ప్రతిభ నాకుతెలుసు.అందుకే రెండు సన్నివేశాలు చేప్పి ట్యూన్‌చేయమన్నా బాగా నచ్చాయి.

**విశ్వం గురించి ఒక్కలైన్‌లో చెప్పాలంటే ఎమి చెపుతారు?**

ఎమోషన్ యాక్షన్ సినిమా అని చెప్పవచ్చు. విశ్వ అనే పాత్ర జర్నీ. ఆయన జర్నీలో ఎలాంటి వ్యక్తుల్ని కలిశారు. చాలా విషయాలు ఉంటాయి.తెరపై చూస్తే అర్థమవుతుంది.

## వారానికోసారి ..



రోజూ అందం, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం ఉండకపోవచ్చు. కానీ వారానికి ఒక్కసారైనా ఈ విషయాలపై కొంత సమయం కేటాయించా లంటున్నారు నిపుణులు.

- వారానికి ఒక్కసారైనా హెర్బల్ నూనెలతో శరీరానికి మర్దన చేసుకుంటే ఒత్తిడి తగ్గుతుంది. చర్మం కాంతిమంతంగా మారుతుంది.
- తీరిక దొరికినప్పుడల్లా ముఖంలో పేరుకున్న మృతకణాలను తొలగించు కునేందుకు స్క్రబ్ చేసుకుకంటాం. అలానే వారానికోసారైనా శరీరం మొత్తానికి అంటే.. వీపు, మెడ, కాళ్లకు కూడా స్క్రబ్ అవసరం. డీప్ క్లెన్సింగ్ మిల్క్‌ని అందుకోసం ఉపయోగించచ్చు. పాలు, పంచదార వంటి.. సహజసిద్ధమైన పదార్థాలనూ వాడచ్చు.
- . చర్మంపై మృతకణాలు పోయి నిగారింపు రావాలంటే కనీసం అప్పుడప్పుడు ముఖానికి ఫేసియల్ అవసరం. అలాగని పార్లర్‌కే వెళ్లాలని లేదు. ఇంట్లో పండ్ల గుజ్జులో కూడా ప్యాక్‌లు వేసుకోవచ్చు. తద్వారా ట్యాన్ పోయి ముఖం తాజాగా కనిపిస్తుంది.

# సివంగిలై కాపాడారు..

ఎవరైనా ప్రాణాపాయంలో ఉండటం చూస్తే వెంటనే స్పందిస్తాం. చేతనైతే రక్షించడానికి ప్రయత్నిస్తాం లేదా ఎవరినైనా సహాయం చేయాలని కోరతాం. అయితే ఈ ఇద్దరు మహిళలు మాత్రం క్షణం కూడా తమ గురించి ఆలోచించ లేదు. సివంగుల్లా ముందుకు దూకి మరీ ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడారు.

### నదిలో దూకి..నలుగుర్ని కాపాడా..

యమునానది వేగంగా ప్రవహిస్తోంది. గణేశ నిమజ్జనం



మోహినీ

సందడితో అంతా కోలాహలంగా ఉంది. వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తోన్న సమయంలో నలుగురు యువకులు ఒక్కసారిగా నీళ్లలో మునిగిపోయారు. బయటకు రాలేక సహాయం కోసం కేకలేయడం మొదలుపెట్టారు. ఒడ్డున ఉన్న వాళ్లంతా వాళ్లను రక్షించమని అరుస్తున్నారు తప్ప, నదిలోకి దూకడానికి ఎవరూ ధైర్యం చేయలేదు. 18 ఏళ్ల మోహినీ గోస్వామికి ఆ కేకలు వినిపించాయి. అంతే రెప్పపాటులో ఆ ప్రవాహంలోకి దూకేసింది. నతీసి ఒడ్డుకు చేర్చింది. ఆమె ధైర్యానికి అక్కడున్న వారంతా ఆశ్చర్యపోతూనే ప్రశంసల వర్షం కురిపించారు. అసలింతకీ ఆమెకంత ధైర్యం ఎలా వచ్చిందీ అంటే.. మోహినిది ఆగ్రా. ఓ నిరుపేద కుటుంబంలో పుట్టింది. ఎనిమిదో ఏటనే తండ్రిని కల్పోయింది. స్థానిక బాలికల పాఠశాలలో ఇంటర్ చదువుతోంది. చిన్నప్పుడే నాన్న చనిపోవడంతో అమ్మకు అన్నింటి లోనూ సాయం చేస్తుంటా. ఆర్థిక ఇబ్బందులెన్ని ఉన్నా కూడా అమ్మ నన్ను బాగా చదివించాలను కుంటోంది. ఎప్పటికైనా పోలీసు కావాలనే నా కల కోసమే అమ్మ ఎంతో కష్టపడుతోంది. అందుకే స్కూల్ తర్వాత అమ్మతో కలిసి నేను కూకడా యమునానది ఘాట్‌లతో పూలు, పూజాసామగ్రి విక్రయిస్తుంటా. అప్పుడే నలుగురు యువకులు నీటి ప్రవాహంలో కొట్టుకుపోవడం చూశా. నా కళ్లెదుటే వాళ్ల ప్రాణాలు కోల్పోవడం భరించలేకపోయా. అందుకే మరో ఆలోచన లేకుండా నదిలో దూకి వాళ్లను రక్షించా. చదువుతోపాటు ఈత కూడా నేర్చుకున్ననాకు అది ఈ రోజు నలుగురిని బతికించడానికి ఉపయోగపడింది. ఇది నాకెంతో సంతోసాన్నీ ఇచ్చింది అంటోంది మోహిని. అక్కడే ఉండి ఆ సాహసం చేసినకూతుర్ని చూసి ఆమె తల్లి అనిత కూడా మెచ్చుకుంది.



రష్మి

### అద్దం పగులగొట్టి..రైలు ఆపి :

బెంగళూరులోని జ్ఞానభారతి మెట్రో స్టేషన్‌లో సెక్యూరిటీ ఆఫీసర్ విధులు నిర్వహిస్తున్నారు రష్మి. ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం సమయం. రద్దీ ఎక్కువగా లేదు. ప్లాట్‌పామ్‌పైకి రైలు వస్తున్నట్లు అనౌన్స్‌మెంట్ వినిపించింది. ప్రయాణికులంతా రైలు ఎక్కడానికి సిద్ధంగా ఉన్నారు. అంతలో ఓ వ్యక్తి ప్లాట్‌పామ్‌పై నుంచి పట్టాలపైకి దూకాడు. అక్కడే ఉన్న రష్మి క్షణాల్లో స్పందించింది. ఇలా జరుగుతుందని కలలో కూడా ఊహించ లేదు. నా పక్కనే నిలబడి ఉన్నాడు. అతన్ని చూసినప్పుడు ఎటువంటి అనుమానం రాలేదు. సరిగ్గా రైలు వచ్చే సమయంలో దూకడం చూశా. క్షణంలో ప్లాట్‌ఫామ్‌పై ఉండే ఎమర్జెన్సీ నట్రిప్ సిస్టమ్ (ఈటిఎస్) గుర్తొచ్చింది. ఈ విధుల్లోకి వచ్చేముందు ప్రమాదాల లసమయంలో ఎలా స్పందించాలో ముందుగా శిక్షణ ఇస్తారు. అందుకే వెంటనే ఆ బాక్సు వైపు పరుగు పెట్టా. దాని గ్లాస్‌డోర్ తెరిచే సమయం కూడా లేకపోయే సరికి చేతితో పగలగొట్టి బటన్‌ను యాక్టివేట్ చేశా. దాంతో ట్రాక్‌కు ఎలక్ట్రిక్ కరెంట్ సరఫరా నిలిచిపోయింది. ట్రైన్ డ్రైవరూకూ ఈ సమాచారం అందింది. రైలూ.. ఆగి పోయింది. బాక్సు పగలకొట్టడంతో నా చేతికి గాయాల య్యాయి. చికిత్సతో ఇవి తగ్గుతాయి. అయితే ప్రాణాలు పోతేతిరిగి రావు కదా. అలా పట్టాలపైకి దూకిన వ్యక్తి ప్రాణాలు పోకుండా కాపాడగలిగినందుకు సంతోషంగా ఉంది. ఓ ప్రైవేటు సంస్థలో సేల్స్ మేనేజర్‌గా ఉన్న ఆ వ్యక్తి అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురయ్యా డని, దాంతో ఆత్మహత్యకు ప్రయత్నించాడని తెలిసింది. సమస్యలు అందరికీ ఉంటాయి. అయితే అన్నింటికీ పరిష్కారాలూ ఉంటాయి. ప్రతి సమస్యకూ జీవితాన్ని ముగించుకోవడం మాత్రమే పరిష్కారం కాదు అని చెబుతున్న రష్మి ధైర్యాన్ని మెచ్చుకోనివారంటూ లేరు.

## శ్రీ మహాచండీ దేవి అలంకారం



“రక్ష రక్ష జగన్మాతర్దేవి ! మంగళ చండికే
హారికే విపదాం రాశేః ! హర్ష మంగళకారికే
హర్ష మంగళ దక్షేచ శుభే మంగళ చండికే
మంగళ మంగళార్హేచ ! సర్వ మంగళ మంగళే
సదా మంగళ దే దేవి ! సర్వేషాం మంగళాలయే”
దేవానాం కార్యసిద్ధర్థ్యం మావిర్భవతిసా యదా !
ఉత్పన్నేతి తదా లోకే సా నిత్యా పృభిధీయతే !!

శరన్నవరాత్రి ఉత ్సవాలలో అయిదవ రోజు దుర్గమ్మ ‘శ్రీ మహా చండీదేవి’గా భక్తులకు దర్శనమిస్తుంది. దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కొరకు మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతీ త్రిశక్తి స్వరూపిణిగా మహాచండిగా అమ్మవారు ఉద్భవించింది. అమ్మవారిలో సర్వదేవతలు కొలువై ఉన్నారు.

**చండీదేవి అవతార విశ్లేషణ :** చండీదేవి కాళీదేవిని పోలి ఉంటుంది. దయగల రూపంలోను ఒక్కొక్కసారి ఉగ్రరూపంలోను దర్శనమిస్తుంది. దయగల రూపంలో ఉన్నపుడు ఉమా, గౌరి, పార్వతి లేదా హైమవతి, శతాక్షి, శాకాంభరి దేవి, అన్నపూర్ణ, జగన్మాత మరియు భవానీ అని పిలుస్తారు. అలాగే భయంకరమైన రూపంలో ఉన్నప్పుడు దుర్గ, కాళి మరియు శ్యామ, చండీ లేదా చండిక, భైరవి, చినమస్త మొదలైన పేర్లతో పిలువబడుతుంది. నవరాత్రుల మహోత్సవాల్లో దుర్గాదేవి తొమ్మిది రూపాల్లో ఒకటైన చండీదేవి అవతార ఎలా జరిగిందంటే రాక్షసులు ఇంద్రుడి సింహాసనాన్ని ఆక్రమించడానికి వచ్చినపుడు దేవతలందరూ ఒకేచోట సమావేశమై పరమశివుడి దగ్గరకు వెళ్లి రాక్షసుల ఆగడాలను వివరించగా పరమశివుడు మాతృదేవతను ఆరాధించమని తెలుపగా మాతృదేవత అనుగ్రహంతో తల్లి మహాకాళి ఛండి రూపాన్ని ధరించి మధుకైటబ, మహిషాసుర, శుంభనిశుంబ ఇత్యాధి రాక్షసులను సంహారించింది.

**అమ్మవారి పూజ ఫలితం :** అమ్మవారిని ప్రార్థిస్తే సర్వదేవతలను ప్రార్థించినట్లే. అమ్మవారి అనుగ్రహంతో విద్య, కీర్తి, సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారుతారు. ప్రార్థిస్తే కోరిన కోరికలు సత్వరమే లభిస్తాయి. బ్రహ్మాది దేవతలు అమ్మవారి వైభవాన్ని కీర్తించే శక్తివంతమైన మంత్రాల కదంబమే చండీ లేదా దుర్గా సప్తశతి.

**నైవేద్యం :-** సర్వ దేవీ స్వరూపాలకు ఇష్టమైన బెల్లపు పాయసాన్నం

- భట్టిప్రోలు నటరాజ కుమార్

## నేడు అలిగిన బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో ఆరవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను ఆరు వరుసెత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు. ఆలిగిన బతుకమ్మగా ఆడరు.

## శుభ్రతతో మనసుకు హాయి..

**అలా ఆఫీసులోకి అడుగుపెట్టామో లేదో.. బోలెడు పని ఎదురు చూస్తుంటుంది. ఇక తుడవడం లాంటివన్నీ పెట్టుకోవాలా? అయినా మా పని కాదు. అనిపిస్తోందా!**

కానీ ఒత్తిడి పెంచే వాటిల్లో ఇదీ ఒకటి ఆట, కాబట్టి.. అదనపు శ్రమ అనుకోకుండా దీనిపైనా దృష్టిపెట్టండి. అందుబాటులో ఉండాలి. అని ఫైల్స్, పేపర్లు వగైరా అన్నీ పక్కన పెట్టుకుంటూ ఉంటాం. తీరా చూస్తేనేమో డెస్క్ అంతా నిండిపోయి కనిపిస్తుంది. గజిబిజి ప్రదేశం మనసునీ చిరాకు పెడుతుంది. కాబట్టి, వీటిని మార్చడం కష్టం అన్నవి మినహా మిగిలినవన్నీ తీసేయండి.

సిస్టమ్ శుభ్రత క్లీనింగ్ డిపార్ట్‌మెంట్‌ది అనేసుకుంటాం. బాగానే ఉంది కానీ.. పని మధ్యలో ఎప్పుడో వేళ్లను చూసుకున్నప్పుడు మురికిగా కనిపించడం, డెస్క్ మీద చిన్నమరక లాంటివి కనిపించినప్పుడు ఏమనిపిస్తుంది? పొరపాటున ముఖం మీద పెట్టుకున్నానా అనుకోవడం, దానిమీదకే దృష్టిమళ్లడం లాంటివి జరుగుతుంటాయి కదూ! టిష్యూ, లేదా చిన్న వస్త్రాన్ని పెట్టుకోండి. రాగానే ఒకసారి తుడిచేసుకుంటే దృష్టిమళ్లదు.



చాలా గుర్తుగా పెట్టాం అనుకుంటామా? తీరా అవసరానికి నద్రాలోని వస్తువులన్నీ ఎన్నిసార్లు తిరగేసినా కావాల్సిన ఫైల్ దొరకదు. ఆందోళన కమ్మేస్తుంది. ఇలా జరగొద్దంటే ఫలానా రోజు ఫలానాది అవసరం అనుకుంటూ ఒక వరస క్రమంలో పెట్టుకోండి. స్టాప్లర్, పెన్, పెన్సిల్, పిన్నులు వంటివాటిని ఒకచోట, రిఫరెన్స్ మెటీరియల్లను మరోచోట ఇలా సర్దుకోండి. ఎంత తొందరలో ఉన్నా, వాటిని అక్కడే పెట్టేలా అలవాటు చేసుకుంటే సరి. చేయమన్నారు కదా అని గంటలకొద్దీ కేటాయించొద్దు. పని పెండింగ్‌లో పడుతుంది. రోజూ రాగానే ఓసారి చూసుకుని పనిలో పడిపోవాలి. వారాంతాల్లో పూర్తయిన ఫైళ్లను తొలగించడం, అనవసరమైన వాటిని కింది డ్రాలో పెట్టడం లేదా తీసేయడం వంటివి చేస్తే చాలు. పని ప్రదేశం శుభ్రం ఉంటుంది, మనసుకీ హాయి.

## బతుకమ్మను పేర్చేద్దామిలా..






పసుపు ముద్దతో గౌరీదేవిని చేసి.. అందమైన పూల అలంకరణ మధ్య ఉంచి.. ఆటపాటలతో అమ్మని పూజించడం దగ్గర్నుంచి తిరిగి సాగనంపడం వరకు ప్రతి ఘట్టాన్నీ ఓ వేడుకలా జరుపుకొనే పండగే బతుకమ్మ.న అందమైన ప్రకృతికి అద్దం పట్టే ఈ పండుగలో గౌదీదేవిని చూడచక్కని బతుకమ్మలుగా అలంకరించడం తెలిసిందే. బతుకమ్మలేకాదు.. వాటిని తయారుచేసే పద్ధతి కూడా అందంగానే ఉంటుంది. అందమైన బతుకమ్మని తయారుచేసుకోవడానికి కావాల్సిన తంగేడు, గునుగు, గోరింట, పోకబంతి.. మొదలైన విభిన్న రకాల పూలు, గుమ్మడి లేదా సొరకాయ వంటి పెద్ద ఆకులు తెచ్చుకోవాలి. ఒక పళ్లెంలో ముందుగా గుమ్మడి ఆకుని పరిచి దాని మీద గునుగు పూలను ఒక క్రమపద్ధతిలో గుండ్రంగా అమర్చుకోవాలి. తర్వాత గునుగు పూల మీద తంగేడు పూలు అమర్చుకుని వాటి మీద గులాబీ రంగులో అద్ది ఆరబెట్టుకున్న ముత్యాల పువ్వుల్ని పేర్చాలి. రెండు విభిన్నమైన రంగుల్లో లభ్యమయ్యే బంతిపూలల్లో ఒక రంగు పూలను ముత్యాల పూల వరుస మీద అందంగా అమర్చుకోవాలి. బంతిపూల మీద నీలం రంగులో ముంచిన ముత్యాల పూలను మళ్లీ పేర్చాలి. ఇప్పుడు ఇంతకుముందు పేర్చుకున్న రంగు బంతులు కాకుండా వేరే రంగు బంతిపూలను పెట్టుకోవాలి. వాటి మీద అందమైన గులాబీలను పొందికగా సర్దుకోవాలి. ఇలా తయారుచేసుకున్న బతుకమ్మ మధ్యలో ఉన్న ప్రదేశంలో గౌరీదేవిని పెట్టి పైన పూలు లేదా బంగారు లేస్‌తో అందంగా అలంకరించుకోవచ్చు. తల్లి బతుకమ్మకు తోడు పిల్ల బతుకమ్మని కూడా చూడచక్కగా సిద్ధం చేసుకుని బతుకమ్మ సంబరాలనిన ఆనందంగా మొదలు పెట్టడమే తరువాయి. ఆటకు తీసుకెళ్లే ముందు బతుకమ్మ మీద పత్తివత్తి వేసి, అంగరబత్తీలు గుచ్చి తీసుకెళ్లాలని చాలా మందికి తెలిసిన విషయమే. పూలతో బతుకమ్మని అలంకరించుకునే క్రమంలో తంగేడు, గునుగు, ముత్యాల పువ్వులతో పాటు మనకు అందుబాటులో ఉన్న పూలను కూడా ఉపయాఎగించుకోవచ్చు. బతుకమ్మని పేర్చే క్రమంలో కింది భాగంలో వెడల్పుగా ఉంటూ పై భాగానికి వచ్చేసరికి గోపురంలా కనిపించేలా చేసుకోవాలి. వాటి మధ్యభాగంలో మిగతా పూలరెక్కలు, ఆకులు ఉపయోగిస్తూ నింపడం వల్ల చుట్టూ అమర్చిన పూలు అటూఇటూ కదలకుండా ఉంటాయి.









## చెలి చిట్కా

- కొత్తచీపురు ఎక్కువకాలం రావాలంటే కొంచెం నీటిలో ఉప్పువేసి వేడిచేయండి. వేడిచేసిన నీటిలో చీపురు మొదళ్లను నానబెట్టండి.
- కోసిన ఉల్లిపాయముక్కలపై చిటికెడు సాల్ట్‌వేసి, వాటిని శనగపిండితో కలిపి పకోడీలు చేస్తే కరకర లాడుతాయి.

## అపరాధ భావం లేకుండా..

**పసిపాపను వదిలేసి విధులకు వెళ్లాలంటే ఏ తల్లికి** మనసొప్పుతుంది? ఇంట్లో వాళ్లని చూసుకునేదుకు ఎవరూ లేకపోతే ఆ ఇబ్బంది వర్ణనాతీతం. అలాగని కేర్‌టేకర్‌ని నియమించుకన్నా ఎన్నో భయాలు. మరేం చేయాలి? మీకోసం ఈ చిట్కాలు. పాప అన్నం సరిగా తిందో లేదో నిద్రపోతుందో, ఆడుకుంటుందో.. అంటూ బోలెడు సందేమాలు, అనుమానాలు వస్తుంటాయి. దీనికి బెంగ ఎందుకు? ఇంట్లో రెండు హిడెన్ కెమెరాలు, రెండు సిసి కెమెరాలను బిగించుకోండి. ఒకవేళ డేకేర్ సెంటర్‌లో వదిలి వెళ్లినా.. అక్కడా ఆ సౌకర్యం ఉందో లేదో చూసి చేర్చండి. వాటిని మీ ఫోన్‌కి అనుసంధానించుకుంటే సరి. భరోసాగా ఉంటుంది. పిల్లలు లేవకముందే గడపదాటి, వాళ్లు నిద్రపోయాక ఇంటికి చేరుకుంటున్నారా? దాంతో పిల్లల్లో అభద్రత చేరుతుంది. వాళ్లతో గడిపే సమయం లేక మీకూ బెంగగా ఉంటుంది. సెలవురోజులే కాబట్టి.. వారిని ముందే నిద్రలేపండి. మీతోపాటు ఉదయపునడకకు తీసుకెళ్లండి. రోజంతా ఎలా గడిచిందో? తన అవసరాలు, అభిప్రయాలూ.. అడిగి తెలుసుకోండి.

వేసవి సెలవుల్లోనూ పిల్లల్ని ఇంట్లోనే వదిలి ఆఫీసుకెళ్లాల్సి వస్తోందా? ఇలాంటప్పుడు స్నేహితులు, సరదాలు లేకపోతే వారు మరిత ఇబ్బందిగా ఫీలవుతారు. వీలైతే ఏ హాబీ, క్లాసుల్లోనో చేర్చండి. ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్ శిక్షణ తీసుకునేలా చేయండి. అప్పుడు మీకు కాస్త బెంగ తగ్గుతుంది. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడూ, ఇతరత్రా అవసరాలు ఏర్పడి నప్పుడు.. ఆఫీసు నుంచి తక్కువ సమయంలోనే వారిని చేరుకునేంత దగ్గరలో ఇల్లు తీసుకోండి. ఇరుగు పొరుగుతో, స్నేహితులతో సాన్నిహిత్యం ఉన్నప్పుడు కాస్త భనరదంగానూ ఉండచ్చు.

## తినే తీరులో తెలుస్తుంది..

**ఇంటర్వ్యూలో కూర్చునే విధానం, హావభావాలు గమనించుకోండి అని చెప్పడం విన్నారా? మాటలే కాదు. ముఖ కవళికలు మన గురించి బోలెడు విషయాలు చెప్పేస్తాయి. అయితే తినే తీరూ మన వ్యక్తిత్వాన్ని బయటపెడుతుందని తెలుసా?**

- ఒక్కో ముద్దనీ ఆస్వాదిస్తూ నెమ్మదిగా తింటారా? పనినీ మీరలాగే నెమ్మదిగా చేస్తారన్న భావన పక్కవారిలో ఉంటుందట. ఇక వేగంగా తినేవారు. మల్టీటాస్కర్లే. చకచకా పని చేయడమే కాదు. .గడువుకన్నా ముందు పని ముగిస్తారట. కాకపోతే పనిలో పడి వ్యక్తిగత జీవితాన్ని కోల్పోతారు అంటారు నిపుణులు.
- అన్నం మధ్యలోనే ఉండాలి. కర్రీ రంగు మారకూడదు. ఇలా ప్రతిదీ పట్టించుకునేవారు అన్నీ ప్రణాళిక ప్రకారం సాగాలి అనుకుంటారట.



ఇలాంటివారు చుట్టుపక్కల ప్రదేశాన్నీ శుభ్రంగా ఉంచుకుంటారట. ఇక ఇది తినను, అది వద్దని వంకలు పెడుతోంటే మిమ్మల్ని రిస్క్ తీసుకోనివారిగానే పరిగణిస్తారు. వీళ్లెప్పుడూ ఓటమి భయంతో కొత్తవే ప్రయత్నించరట. కంఫర్ట్‌జోన్ నుంచి బయటికి రాకపోతే విజయాలెలా సాధిస్తారు మరి?

- కొందరు ఇంకా చిన్నపిల్లల్లానే ఎంత పెద్ద ప్లేట్ అయినా ఇవ్వనీ..చుట్టూ మెతుకులు పడాల్సిందే! కానీ వాళ్లు పక్కనుంటే సమయమే తెలియదట. పనినీ, చుట్టుపక్కల వాళ్లనీ ప్రేమిస్తారట. అయితే వీటన్నింటిలో పడి తుది గడువులు మర్చిపోవడమే వీరిలో లోపం. శబ్దం చేస్తూ తినేవాళ్లదీ వీరి తరహానే. కాకపోతే పక్కవాళ్లే కాస్త వీరిని ఇష్టపడరు. ఇక కొత్తవి ప్రయత్నించేవారు జీవితంలో సవాళ్లకు ఎదురెళతారు. రిస్క్ తీసుకుంటారు. మీదే తరహా?

## పనిపై శ్రద్ధ అవసరం..

మనలో చాలామందికి ఒక్కరే ఉండాలంటే బోరింగ్. చేతిలో ఫోన్.. లేకుంటే ఎవరో ఒకరు తమతో మాట్లాడుతూ ఉండాలనీ, కబుర్లు చెబుతూ ఉండాలనీ అనుకుంటుంటారు. మీరూ అలానే ఆలోచిస్తున్నారా! ఇంటిపని, ఉద్యోగం.. ఏ పనులైనా సరే పరిపూర్ణంగా చేయాలంటే ఏకాంతం, పనిపై శ్రద్ధ ఉండాలి. ఇక ఈ డిజటల్ యుగంలో మన దృష్టిని మరల్చే సాధనలే ఎక్కువ. మరి



వీటన్నింటినీ జయించా లంటే మనసు స్థిరంగా ఉంచుకోవా ల్సిందే. యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా పరిశోధన ప్రకారం సృజనాత్మకంగా ఆలోచించేవాళ్లు ఒంటరిగా ఉన్నా బోర్‌గా ఫీలవకుండా, తమ ఆలోచనలపైనే దృష్టి పెడతారట. కొత్తగా ఏం చేద్దాం అని ఆలోచిస్తుంటారు. అందుకే కొవిడ్ సమయంలో పరిస్థితులు ఎక్కువమందికి ఒత్తిడి కలిగిస్తే.. వీళ్లు మాత్రం ఏ ఇబ్బందీ లేకుండా ఉండగలిగారట. ఈ టెక్ ప్రపంచంలో మనతో మనం సమయం గడపగలిగీ, ఆలోచనలపై దృష్టి పెట్టగలిగితే అనుకున్న లక్ష్యాలను తేలిగ్గా సాధించగలం.

## టెన్నిస్ ఛాంపియన్స్ విజేతగా వైదేహి, రిథిన్




**ఢిల్లీ:** ఫెనెస్టా ఓపెన్ జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో వైదేహిచౌదరి, రెథిన్ ప్రణవ్ విజేతగా నిలిచారు. ఈ జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల విభాగంలో టాప్ సీడ్, గుజరాత్ క్రీడాకారిణి వైదేహిచౌదరి విజేతగా నిలిచింది. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్‌గా బరిలోకి దిగిన వైదేహి 6-3, 6-3తో తమిళనాడుకు చెందిన మాయా రేవతిఐ విజయం సాధించింది. గంటన్నర పాటు సాగిన తుది పోరులో తొలి గేమ్ కోల్పోయిన వైదేహి ఆ తర్వాత వరుసగా మూడు గేములు నెగ్గి ముందంజలోకి వచ్చింది. అదే జోరులో తొలి సెట్ కైవసం చేసుకున్న ఆమె రెండో సెట్ కూడా నెగ్గి రెండోసారి జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. కాగా పురుషుల సింగిల్స్ ఫైనల్లో అన్‌సీడ్, తమిళనాడుకు చెందిన ప్లేయర్ రెథిన్ ప్రణవ్ 6-4, 2-6, 6-2తో రైల్వేకు చెందిన నితిన్ కుమార్ సిన్హాపై గెలిచి ఛాంపియన్‌గా అవతరించాడు. క్వాలిఫయర్‌గా బరిలోకి దిగిన 17 ఏళ్ల రెథిన్ వరుస విజయాలతో సత్తా చాటి విజేతగా నిలిచాడు.



### మహిళల టి20 ప్రపంచ కప్:

# పాక్‌పై భారత్ విజయం

### 6 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిన దాయాది జట్టు

### బౌలర్ల దెబ్బకు చేతులెత్తేసిన పాక్ బ్యాటర్లు

**ఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 వరల్డ్ కప్ టోర్నీలో భారత్ చేతిలో పాకిస్థాన్ చిత్తుగా ఓడిపోయింది. పాక్‌పై 6 వికెట్ల తేడాతో భారత్ మహిళల జట్టు ఘన విజయం సాధించింది. భారత్ బ్యాటర్లలో షెఫాలీ వర్మ 32 పరుగులు, జెమీమా రోడ్రిగ్స్ 23 పరుగులు, హర్మన్ ప్రీత్ కౌర్ 29 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును గట్టెక్కించారు. స్మృతి మంధాన 7 పరుగులు, దీప్తి శర్మ 7 పరుగుల స్కోర్ చేసి సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. దీంతో 18.5 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసింది.

ఇక పాక్ బౌలర్లలో ఫాతిమా 2 వికెట్లు తన ఖాతాలో వేసుకోగా, సాదియా, ఒమైనా చెరో వికెట్ పడగొట్టారు. దుబాయ్‌లో ఆదివారం భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిసి తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ నామమాత్రపు స్కోరుకే పరిమితమైంది. భారత్ బౌలర్లు నిప్పులు చెరుగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి పాక్ స్వల్పంగా 105 పరుగులు మాత్రమే చేసింది. పాక్ బ్యాటర్లలో నిధా దార్ 28 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. భారత్ బౌలర్ల ధాటికి పాకిస్థాన్ 3వ వికెట్ కోల్పోయింది. 3 పరుగులు చేసిన సోహైల్ అరుంధతిరెడ్డి బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరింది. క్రీజులో నిధా దార్ వచ్చింది. అప్పటికి 8 ఓవర్లకు 3 వికెట్ల నష్టానికి 35 పరుగులు చేసింది. క్రీజులో మునీబా అలీ 16 పరుగులు, దార్ 2 పరుగులతో ఉన్నారు. శ్రేయాంకా పటిల్ చేతిలో మునీబా ఔట్ కావడంతో 44 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పాక్ కష్టాల్లో పడింది. 11 ఓవర్లకు స్కోరు 4 వికెట్లు నష్టానికి 47 పరుగులే చేసింది. ఈ సమయంలో క్రీజులో రియాజ్ 1 పరుగు, నిధా దార్ 11 పరుగులో ఉన్నారు. తదుపరి క్రీజులో నిధా దార్ 19 పరుగులు, సైదా అరోబ్ 3 పరుగులతో ఉండగా, పాకిస్థాన్ 5వ వికెట్ కోల్పోయింది. తదుపరి 4 పరుగులు చేసిన రియాజ్ అరుంధతిరెడ్డి బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగింది. దీంతో 12.1 ఓవర్లకు పాక్‌స్కోరు కేవలం 5 వికెట్లు నష్టానికి 52 పరుగులే చేసింది. 16 ఓవర్లు ముగిసే సరికి పాక్ 7 వికెట్లు నష్టానికి 76 పరుగులు చేసింది. ఇలా 20 ఓవర్లు పూర్తయ్యే సరికి 105 పరుగులకే పాకిస్థాన్ పరిమితమైంది. భారత్ బౌలర్లలో అరుంధతిరెడ్డి 3 వికెట్లు పడగొట్టగా, శ్రేయాంక పాటిల్ 2 వికెట్లు, రేణుకా, దీప్తి శర్మ, ఆశా తలా వికెట్ సాధించారు.

# ముగ్గురు ప్లేయర్లకు లక్కీ ఛాన్స్

### రూ.4 కోట్ల నుండి రూ.11 కోట్లకు పెరిగిన వాల్యూ

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు లీగ్‌కు ముందు నిర్వహించే ఆటగాళ్ల మెగా వేలానికి సంబంధించి మారిన నిబంధలను భారత్ ప్లేయర్లకు కలిసొచ్చాయి. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు తాజా నిబంధనలు పలువురు ఆటగాళ్ల తలరాతను మార్చేస్తున్నాయి. గతంలో రూ.4 కోట్లు పలికిన ఆటగాళ్లు త్వరలో జరగబోయే మెగా వేలంలో రూ.11 కోట్లకు వారి విలువ చేరింది. ఐపీఎల్ నిబంధనల మేరకు అన్‌క్యాప్ట్ జాబితా నుండి రిటైన్ చేసిన ఆటగాళ్లకు రూ.4 కోట్లు ఇస్తే సరిపోతుంది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ముగ్గురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లు టీమిండియాలో కనిపించారు. ఈ ఆటగాళ్లు బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌లో పాల్గొంటే అన్‌క్యాప్డ్ జాబితా నుండి బయటపడతారు. అయితే బంగ్లాదేశ్‌తో ఆదివారం ప్రారంభమైన టీ20లో టీమిండియాలో ఇద్దరు కొత్త ఆటగాళ్లు కనిపించారు. వారిలో మయాంక్ యాదవ్, నితీష్ కుమార్‌రెడ్డి ఉండగా, హర్షిత్ రాణా ఎక్కడా కనిపించ లేదు. ఈ ముగ్గురిలో బాంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌లో టిమిండియా తరపున మయాంక్, నితీస్ అరంగేట్రం చేయడంతో వీరిద్దరు ఐపీఎల్ అన్‌క్యాప్డ్ లిస్ట్‌కు దూరంగా ఉంటారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌తో సిరీస్ ప్రారంభం కావడంతో ఏ ఆటగాడు అన్‌క్యాప్డ్ అయ్యాడనేది తేలిపోయింది. మయాంక్, నితీస్ బంగ్లాదేశ్‌తోజరిగే మ్యాచ్‌లో టీమిండియాలో ఉండడంతో వీరిద్దరూ అన్‌క్యాప్డ్ లిస్ట్‌కు దూరమయ్యారు. ఇక మిగిలింది హర్షిత్ రాణా ఒక్కడే అన్‌క్యాప్డ్‌గా మిగిలాడు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం భారత్ తరపున



ఆడని, అలాగే ఐదేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొన్న ఆటగాళ్లను మాత్రమే అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా పరిగణిస్తారు. అలాగే ఈ ఆటగాళ్లను మెగా వేలానికి ముందు 5+1 లేదా 4+2 ఫార్ములా కిందా ఉంచుకోవచ్చు. అంటే మెగా వేలానికి ముందు ఒక ఫ్రాంచైజీ ఆరుగురు ఆటగాళ్లను ఉంచుకోవాలనుకుంటే, వారిలో ఒకరు తప్పనిసరిగా అన్‌క్యాప్డ్ ప్లేయర్ అయి ఉండాలి. ఈ వేలానికి ముందుకు గరిష్టగా 2 అన్‌క్యాప్డ్ ప్లేయర్లను రిటైన్ చేసుకోచ్చు. తద్వారా అన్‌క్యాప్డ్ జాబతాలో ఉంచిన ప్లేయర్లకు కేవలం 4 కోట్ల రూపాయలు మాత్రమే ఇస్తే సరిపోతుంది. ఇప్పుడు లక్నో సూపర్ జెయింట్స్‌లో అగ్రగామి స్పీడ్‌స్టర్‌గా ఉన్న మయాంక్ టీమ్ ఇండియాకు ఆడటంతో లక్నో ఫ్రాంచైజీ అతనిని నిలబెట్టుకోవడానికి కనీసం 11 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా అన్‌క్యాప్డ్ జాబితాలో సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైఐజీ నితీష్ కుమార్‌రెడ్డి ఎంపికైతే 4 కోట్లు రూపాయలు ఇస్తే సరిపోయేది కాని ఇప్పుడు బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌లో టీమిండియా తరపున ఆడటంతో అతనికి కనీసం రిటైన్ మొత్తం 11 కోట్ల రూపాయలుగా ఉంటుది. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ హర్షిత్ రాణాకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. గత సీజన్‌లో కోల్‌కతా తరపున మంచి ప్రదర్శన చేసిన హర్షిత్ ఇప్పుడు బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌లో అడటం లేదు. దీంతో ఇతను అన్డ్‌క్యాప్డ్ జాబితాలో ఉండటం వల్ల 4 కోట్ల రూపాయలకే పరిమితం కావాల్సి వచ్చింది.

# మహిళల టి20లో ఇంగ్లండ్ జయభేరి

**ఢిల్లీ:** ఇంగ్లండ్ స్థాయికి సరితూగని బంగ్లాదేశ్ బౌలింగ్‌లో మెరిసింది. కలిసొచ్చిన పిచ్‌పై మాజీ ఛాంపియన్‌ను ముప్పుతిప్పలు పెట్టింది. ఇంగ్లండ్ బౌలర్లు బౌలింగ్ అనుకూలించే వికెట్‌పై నిప్పులు చెలరేగడంతో మహిళ్ళల టీ20 ప్రపంచ కప్‌ను ఇంగ్లండ్ జట్టు విజయంతో ఆరంభించింది. గ్రూప్ బిలో షార్జాలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 21 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై విజయం సాధించిది. మొదట బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 97 పరుగులే చేయగలిగింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ డానీ వ్యాట్ 40 బంతుల్లో 41 పరుగులు, 5 ఫోర్లు, మయా బౌచర్ 18 బంతుల్లో 23 పరుగులు, 3 ఫోర్లు చేసి మంచి ఆరంభమే ఇచ్చారు. 48 పరుగుల వద్ద బౌచర్ ఔట్ కావడంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ గతి తప్పింది. మరో ఓపెనర్ డానీ వ్యాట్ మినహా న్ సివర్ బ్రంట్ 2 పరుగులు, కెప్టెన్ మీథెర్ నైట్ 6 పరుగులు, అలైజ్ క్యాప్సీ 9 పరుగులను స్వల్ప వ్యవధిలో బోల్తా కొట్టించిన బాంగ్లాదేశ్ బౌలర్లు ఇంగ్లండ్‌ను కష్టాల్లోకి నెట్టారు. ఓపెనర్లు తర్వాత ఏమీ జోన్స్ 12 పరుగులతో నాటౌట్‌గా ఒక్కరిదే రెండంకెల స్కోరు కావడం విశేషం. బాంగ్లా బ్యాటర్ల ఆటలేమి సాగ లేదు. వన్‌డౌన్ బ్యాటర్ శోభన మోస్తరి 48 బంతుల్లో 44 పరుగులు, 1 ఫోరు, 1 సిక్స్‌తో ఒంటరి పోరాటం చేసింది. కెప్టెన్ నిగార్ సుల్తానా 15 పరుగులు చేసినా కూడా ప్రభావం చూపకపోగా, ఇతర బ్యాటర్లంతా పూర్తిగా విఫలమయ్యారు. లిన్సే సిమ్మత్ 2/11, చార్లీ డీన్ 2/22తో ప్రత్యర్థిని దెబ్బ తీశారు.

## ఇండియన్ లీగ్‌లో.. జంషెడ్‌పూర్‌కు మూడో గెలుపు

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్‌లో జంషెడ్‌పూర్ ఫుట్‌బాల్ క్లబ్ మూడో విజయం నమోదు చేసుకుంది. జంషెడ్‌పూర్‌లో జరిగిన పోరులో జంషెడ్‌పూర్ జట్టు 2-0తో పశ్చిమ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్‌పై విజయం సాధించింది. జంషెడ్‌పూర్ జట్టు తరపున రెయి తెచికవా 21వ నిముషంలోను, లాల్ చుంగ్‌నుంగా 70వ నిముషలంలో చెరో గోల్ చేశారు. నిర్ణీత సమయంలో జంషెడ్‌పూర్ జట్టు కన్నా ఎక్కువ సేపు బంతిని తమ ఆధీనంలో ఉంచుకున్న పశ్చిమ బెంగాల్ జట్టు వరుస దాడులతో ఒత్తిడి పెంచినా, జంషెడ్‌పూర్ రక్షణ శ్రేణిని ఛేదించ లేకపోయింది. జంషెడ్‌పూర్‌కు ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో ఇది మూడో విజయం కాగా, 9 పాయింట్లతో ఆ జట్టు పట్టికలో మూడో స్థానానికి చేరింది. ఇక నాలుగో పరాజయం మూటగడ్డుకున్న పశ్చిమ బెంగాల్ జట్టు పట్టిక అట్టడుగున ఉంది. కాగా మరో మ్యాచ్‌లో మోహన్ బగాన్ సూపర్ జెయింగ్ 3-0తో మొహమ్మదాన్ స్పోర్టింగ్ క్లబ్‌పై గెలిచింది. మోహన్ బగాన్ తరపున జేమీ మెక్‌లారెన్ 8వ నిముషంలో, సుభాశీష్ బోస్ 31వ నిముషంలో, గ్రెగ్ స్టెవార్ట్ 36వ నిముషంలో తలా ఒక గోల్ కొట్టారు. తాజాగా సీజన్‌లో మోహన్ బగాన్ జట్టుకు ఇది రెండో విజయం కాగా, 7 పాయింట్లు ఖాతాలో వేసుకున్న ఆ జట్టు పట్టికలో నాలుగో స్థానానికి చేరింది. మొహమ్మదేన్ జట్టు రెండో ఓటమి మూటగట్టుకుంది. గత నెల 13న మొదలైన ఐఎస్ఎల్లఓ ఇప్పటి వరకూ 15 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఎనిమిది మ్యాచ్‌ల్లో ఫలితాలు రాగా, ఏడు



మ్యాచ్‌లు డ్రా ముగిశాయి. 11 రోజుల విరామం అనంతరం ఈ నెల 17న నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్‌తో చెన్నైయిన్ ఫుట్‌బాల్ క్లబ్ ఆడనుంది.

# వాణిజ్యం

# రూ.27,142 కోట్లు ఉపసంహరించుకొన్న విదేశీ ఇన్వెస్టర్లు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ వాతావరణం, ముడి చమురు ధరల పెరుగుదల వంటి ఒత్తిళ్ల మధ్య



ఎఫ్‌పిఐలు పెద్ద ఎత్తున నిధులను దేశీయ మార్కెట్ నుంచి వెనక్కి తీసుకున్నాయి. అక్టోబర్ ప్రారంభం నుంచి ఈ కౌంటర్లలో విక్రయాలే భారీగా జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గత మూడు ట్రేడింగ్ సెషన్‌లలో ఏకంగా రూ.27,142 కోట్లు ఉపసంహరించుకున్నాయి. ఒక్క సెప్టెంబర్ నెలలో ఎఫ్‌పిఐలు నికరంగా రూ.57,724 కోట్లను ఇన్వెస్ట్ చేశాయి. దీంతో వీటి పెట్టుబడులు ఏకంగా తొమ్మిది నెలల గరిష్టానికి చేరాయి. అయితే అంతర్జాతీయ ఒత్తిళ్ల మధ్య ఇటీవల చైనా ప్రభుత్వం ప్రకటించిన ఉద్దీపన చర్యలతో ఆ దేశానికి చెందిన స్టాక్స్ రాణిస్తున్నాయి. దీంతో భారత్ నుంచి పెట్టుబడులు తరలిపోతున్నాయి. మూడు రోజుల్లోనే నికరంగా రూ.27,142 కోట్లను వెనక్కి తీసుకున్నాయి. భారత ఈక్విటీ మార్కెట్లోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహాన్ని నిర్ణయించడంలో భౌగోళిక రాజకీయ పరిణామాలు, వడ్డీరేట్లు వంటి అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ యేడాది జనవరిలో రూ.25,744 కోట్ల విలువైన పొజిషన్లను విక్రయించిన ఎఫ్‌పిఐలు, ఫిబ్రవరిలో రూ.1539 కోట్లు, మార్చిలో రూ.35,098 కోట్లు నికరంగా పెట్టుబడి పెట్టాయి. మళ్లీ ఏప్రిల్ నెలలో రూ.8,671 కోట్లు, మే నెలలో రూ.25,586 కోట్లు చొప్పున నిధులను వెనక్కి తీసుకున్నాయి. ఎన్నికల ఫలితాల అనంతరం జూన్ నెలలో రూ.25,565 కోట్లు, జులైలో రూ.32,359 కోట్లు నిధులను వెచ్చించాయి. ఆగస్టులో రూ.7,322కోట్ల విలువైన షేర్లను విదేశీ ఇన్వెస్టర్లు కొనుగోలు చేయగా, సెప్టెంబర్‌లో భారీ మొత్తంలో నిధులను మార్కెట్లోకి తెచ్చాయి.

# మార్కెట్లోకి రెండు కొత్త ఐపిఒలు..

**ముంబై, అక్టోబర్ 6:** ఈ యేడాది ఐపిఒల ద్వారా కంపెనీలు దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి తమ మూలధన అవసరాల కోసం ఏకంగా రూ.1.5 లక్షల కోట్లను సమీకరించనున్నాయి. వృద్ధి దశలో ఉన్న కంపెనీలు తమ అవసరాల కోసం మార్కెట్లో ఐపిఒలను ఫ్లోట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో విదేశీ ఇన్వెస్టర్లు కూడా ఇండియన్ మార్కెట్లపై దృష్టిని కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఈ వారం సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉండే ఐపిఒల జాబితా పరిశీ లిస్తే, గరుడ కన్‌స్ట్రక్షన్ అండ్ ఇంజినీరింగ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ కోసం అక్టోబర్ 8-10 వరకు అందు బాటులో ఉండనుంది. ఐపిఒ మార్కెట్ల నుంచి రూ.264.10 కోట్లను సమీ కరించాలని చూస్తోంది. ఇందులో దాదాపు రూ.90 కోట్లకు ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంది. కంపెనీ ఇన్వెస్టర్ల కోసం ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.92-95గా నిర్ణయించింది. శివ్ టెక్స్‌కామ్ ఐపిఒ అక్టోబర్ 8నుంచి 10 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడుతోంది. కంపెనీ మార్కెట్ల నుంచి రూ.101.35 కోట్లను సమీకరించే లక్ష్యంతో దీనిని ప్రారంభించింది. ఈక్రమంలో పూర్తిగా 61.06 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయానికి ఉంచుతోంది. శివ్ టెక్స్‌కామ్ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.158-166గా సెట్ చేసింది. ప్రస్తుత ఐపిఒకు విప్రో ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ బుక్-రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది.




# భయపెడుతున్న ఆర్‌బిఐ నివేదిక

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలతో ఆర్థిక భారాన్ని మోస్తున్న సామాన్యులకు ఆర్‌బిఐ నివేదిక మరింత భయపెట్టేదిగా ఉంది. కూరగాయల ధరలపై ఆర్‌బిఐ నిర్వహించిన అధ్యయనంలో టమాటా, ఉల్లి, ఆలూ ధరలు సెప్టెంబర్ నుంచి డిసెంబర్ మధ్యకాలంలో అత్యధికంగా పెరుగుతున్నాయని, ఆలూ ధరలు అక్టోబర్-నవంబర్ నెలల్లో గరిష్ట స్థాయికి చేరుకున్నాయని పేర్కొంది. టమాటా, ఉల్లి, ఆలూ ధరలు తక్కువగా ఉన్న సమయంలో కూరగాయల ద్రవ్యోల్బణం కూడా తక్కువగానే ఉందని పేర్కొంది. రిజర్వ్ బ్యాంకుకు చెందిన ఎకానమిక్ అండ్ పాలసీ రీసెర్చ్ విభాగం ఈ అధ్యయన నివేదికను వెల్లడించింది. నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలలో టమాటా, ఉల్లి, ఆలూ ధరలే కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొంది. ఆంగ్ల భాషలో ఈ మూడింటి మొదటి అక్షరాలను కలిసి టిఒపి-టాప్‌గా ఆర్‌బిఐ పేర్కొంది. కొన్నిసంవత్సరాలుగు టాప్ అంటే టమాటా, ఉల్లి, ఆలూ ధరలు చుక్కలు దాటి ఎలా పరుగులు తీస్తున్నాయో ఈ నివేదికలో వివరంగా వెల్లడించింది. సాధారణంగా కూరగాయల ధరలు పెరిగితే ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతుందని, కూరగాయల ధరల్లోనూ ఆ మూడింటి ధరల ప్రభావమే ఎక్కువగా ఉంటోందని పేర్కొన్నారు. గత యేడాది ఆగస్టు నుంచి ఈ యేడాది ఆగస్టు వరకు వీటి ధరల్లో



సగటున 30 శాతం పెరుగుదల నమోదైనట్లు ఈ నివేదికలో పేర్కొన్నారు. ఆర్‌బిఐ అధ్యయన నివేదిక మేరకు 10 రోజుల క్రితం వరకు కిలో రూ.20 నుంచి రూ.30గా ఉన్న టమాటా ధర తాజాగా రూ.100కి చేరువైంది. అటు ఉల్లిపాయల ధర కూడా ప్రస్తుతం రూ.80కి చేరుకుంది. వర్షాలు, వరదల కారణంగా ఇతర రాష్ట్రాల్లో కూరగాయల దిగుబడి తగ్గింది. దాంతో ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లో కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మునుముందు టమాటా, ఉల్లి, ఆలుగడ్డల ధరలు భారీగా పెరగడం ఖాయంగా కనిపిస్తుండడం సామాన్య ప్రజలను కలవరపెట్టేదిగానే ఉందంటున్నారు విశ్లేషకులు.


# కొత్త బిఎండబ్ల్యూ కారు ఇదే..

**ముంబై, అక్టోబర్ 6:** బిఎండబ్ల్యూ కంపెనీ భారత దేశంలో 'ఎం4 సిఎస్' పేరుతో ఓ కొత్త కారును లాంచ్ చేసింది. దీని ధర రూ.1.89 కోట్లు. ఇది ఇండియన్ మార్కెట్లో లాంచ్ అయిన మొట్టమొదటి బిఎండబ్ల్యూ సీఎస్ మోడల్. ఎం4 కాంపిటీషన్ మోడల్ కంటే కూడా దీని ధర రూ.36 లక్షలు ఎక్కువ. కొత్త బిఎండబ్ల్యూ ఎం4 సిఎస్ స్టాండర్డ్ మోడల్ మాదిరిగానే 3.0 లీటర్ ట్విన్ టర్బో స్ట్రెయిట్-సిక్స్ ఇంజిన్ పొందుతుంది. ఇది 550హార్స్ పవర్, 650 న్యూటన్ మీటర్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. టర్బో బూస్ట్ ప్రెజర్ 1.7 బార్ నుంచి 2.1బార్‌కి పెంచడం వల్ల పవర్ కొంత ఎక్కువ ప్రొడ్యూస్ అవుతుంది. బిఎస్‌డబ్ల్యూ ఎం4సిఎస్, టైటానియం ఎగ్జాస్ట్‌సైలెన్సర్, సెంటర్ కన్సోల్, గేర్‌బాక్స్ ప్యాడిల్స్ వంటివి ఫైబర్‌నిర్మితం. ఈ కారు ముందు భాగంలో 19 ఇంచెస్ అల్లాయ్స్, వెనుక 20 ఇంచెస్ అల్లాయ్స్ పొందుతుంది. ఎం4సిఎస్ కారులో ఎల్లో కలర్ డే టైమ్ రన్నింగ్ లైట్స్ ఉంటాయి. కిడ్నీ గ్రిల్ బార్డర్ ఎరుపు రంగులో ఉండడం చూడవచ్చు.



# యధాతథంగానే వడ్డీరేట్లు: నిపుణుల అంచనా

**ముంబై, అక్టోబర్ 6:** రెపో రేటును రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) 6.5శాతం వద్ద కొనసాగించే అవకాశం ఉందని ఆర్థిక రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. రిటైల్ ద్రవ్యోల్బణం, ముడి చమురు ధరల విషయాలను పరిగణనలోకి తీసుకొని ద్వైమాసిక ద్రవ్య విధాన సమీక్షలో బెంచ్‌మార్క్ వడ్డీ రేటును తగ్గించే అవకాశం లేదని భావిస్తున్నారు. డిసెంబరులో రేట్ల కోత విధించొచ్చని అభిప్రాయపడుతున్నారు. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో వడ్డీరేట్ల సవరణ విషయంలో ఆర్‌బిఐ అప్రమత్తంగా వ్యవహరించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరల పెంపు, భౌగోళిక రాజకీయ పరిణామాలను చూస్తుంటే, వడ్డీరేట్లలో కోత ఉండదని అభిప్రాయపడుతున్నారు. ఈ నెల ప్రారంభంలోనే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రేట్ సెట్టింగ్ ప్యానల్ మానిటరీ పాలసీ కమిటీని పునరుద్ధరించింది. కొత్తగా ముగ్గురు వ్యక్తులను నియమించింది. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలో ద్రవ్య పరపతి విధాన కమిటీ అక్టోబర్ 7-9 మధ్య సమావేశం నిర్వహించనున్నారు. సమావేశ నిర్ణయాలను అక్టోబర్ 9న దాస్ ప్రకటించనున్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.